PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 67 | విజయవాడ, శనివారం 7 అక్టోబర్ 2023 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 7 October 2023 | Rs

పని ఒత్తిడితో ఆశా కార్యకర్త మృతి

- ఆందోళనకు దిగిన ఆశాలు
- కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు డిమాండ్

2



హాకీలో స్వర్ణంతో ఒలింపిక్ బెర్త్

- పతకాల్లో సెంచరీకి చేరువలో భారత్
- ఆర్చరీ, స్క్వాష్‌లలో మళ్లీ పతకాలు

6

'ఉపాధి'కి నిధుల కొరత

- తొలి ఆరు నెలల్లోనే 94 శాతం బడ్జెట్ కేటాయింపులు ఖర్చు
- పనుల కోసం భారీగా పెరుగుతున్న డిమాండ్
- కేంద్రం షరతులతో లబ్ధిదారులకు భారీ కోత

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గతంలో ఎన్నడూ లేని విధంగా నిధుల కొరతను ఎదుర్కుంటోంది. ఈ ఏడాది బడ్జెట్‌లో చేసిన అరకొర కేటాయింపులే దీనికి కారణం. ఎకనమిక్ టైమ్స్, డౌన్‌టుఎర్త్‌తో పాటు పలు జాతీయ మీడియా సంస్థలు వెలువరించిన కథనాల ప్రకారం.. ఈ ఏడాది చేసిన బడ్జెట్ కేటాయింపుల్లో దాదాపు 94 శాతం నిధులను ఇప్పటికే ఖర్చు చేశారు. ఇంకా పెద్ద మొత్తంలో బకాయిలు చెల్లించాల్సి ఉంది. మరోవైపు ఉపాధి హామీ పనుల కోసం క్షేత్రస్థాయిలో భారీ ఎత్తున దరఖాస్తులు అందుతున్నాయి. కోవిడ్ సంవత్సరాలను మినహాయిస్తే ఈ దశాబ్ద కాలంలో ఇంత పెద్ద సంఖ్యలో ఉపాధి పనులకు డిమాండ్ ఏర్పడటం ఇదే మొదటిసారి. పారిశ్రామిక ఉత్పత్తి రంగం పుంజుకోకపోవడం, నిరుద్యోగం పెరగడం, అదే సమయంలో ద్రవ్యోల్బణం కూడా భారీగా పెరుగుతుండటం ఈ పరిస్థితికి కారణంగా చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం విధించిన షరతుల కారణంగా ఉపాధి హామీ లబ్ధిదారుల సంఖ్యలో ఈ ఏడాది దేశ వ్యాప్తంగా భారీ కోత పడింది. అయినా, ఈ ఏడాది నెలకొన్న పరిస్థితులతో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ గందరగోళంలో పడినట్లు సమాచారం. యుద్ధ ప్రాతిపదిక అదనపు నిధులను కోరాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, అవసరాల మేరకు నిధులు అందడంపై అనుమానాలు నెలకొన్నాయి.



కేటాయింపులు ఎంత? ఖర్చు ఎంత?

గత ఆర్థిక సంవత్సరం (2022–23)లో ఉపాధి హామీ చట్టం కింద దేశ వ్యాప్తంగా రూ.73 వేల కోట్లు ఖర్చు చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.90 వేల కోట్లు అవసరమవుతాయన్నది నిపుణుల అంచనా. ముందస్తు బడ్జెట్ అంచనాల్లో కూడా 2023–24 సంవత్సరానికి రూ.89,400 కోట్లు కావాలని గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదించింది. అయితే, ప్రభుత్వం కేవలం రూ.60 వేల కోట్లు కేటాయింపులతో సరిపెట్టింది. ఇది స్థూల దేశీయ ఉత్పత్తిలో 0.198 శాతం మాత్రమే! వామపక్షాల ఒత్తిడితో 2005వ సంవత్సరంలో అమలులోకి వచ్చిన ఈ చట్టం అమలుకు ఇంత తక్కువ మొత్తంలో నిధులు కేటాయించడం ఇదే మొదటిసారి! బడ్జెట్ ప్రతిపాదన సమయంలోనే విమర్శలు వచ్చినా మోడీ సర్కారు పట్టించుకోలేదు. కేటాయించిన రూ.60 వేల కోట్లలో ఇప్పటికే రూ.56,100 కోట్లు ఖర్చయ్యాయి. ఇక మిగిలింది రూ.3,900 కోట్లు మాత్రమే. మరోవైపు దేశ వాప్తంగా పూర్తయిన పనులకు గానూ రూ.18 వేల కోట్లు బకాయి చెల్లించాల్సి ఉంది. ఇదికాక, కనీసం మరో రూ.2,500 కోట్లు అదనపు బకాయిలు ఉండే అవకాశం ఉందని అంచనా! ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల్లో నెలకొన్న పరిస్థితి. దీంతో మిగిలిన ఆరు నెలలకు నిధులు సర్దుబాటు విషయం ప్రశ్నార్థకంగా మిగతా 5లో

ఆంధ్రప్రదేశ్‌లో ఇలా...

రాష్ట్రంలో ఉపాధి హామీ చట్టం పెద్ద ఎత్తున నిధుల లోటును ఎదుర్కుంటోంది. ఒక అంచనా ప్రకారం కేంద్రం నుండి రావాల్సిన నిధులు రూ.1,067 కోట్లు మేర తగ్గాయి. దీంతో లబ్ధిదారుల సంఖ్యను గణనీయంగా కుదిస్తున్నారు. వివిధ కారణాలతో 80 లక్షల మంది పేర్లను తొలగించారు. మరోవైపు గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది ఉపాధి పనులకు డిమాండ్ ఎక్కువగా ఉంది. గతేడాది జులై నెలలో 11 లక్షల మంది, ఆగస్టులో 62 లక్షల మంది ఈ పనుల కోసం దరఖాస్తు చేసుకోగా.. జూన్ నెలలో 37 లక్షల మంది, జులైలో 23 లక్షల మంది, ఆగస్టులో 81 లక్షల మంది ఈ చట్టం కింద పనుల కోసం దరఖాస్తు చేసుకున్నారు.



హక్కుల కార్యకర్త నర్గీస్‌కి నోబెల్ శాంతి పురస్కారం

- ఇరాన్ జైలులో ఉండగా ప్రకటన

స్టాక్‌హోం : ఈ ఏడాది నోబెల్ శాంతి పురస్కారం ఇరాన్‌లో ఖైదు చేయబడిన మానవ హక్కుల కార్యకర్త నర్గీస్ మొహమ్మదికి దక్కింది. ఇరాన్‌లో మహిళలపై అణచివేతకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటానికి, అలాగే మానవ హక్కుల పరిరక్షణ, అందరికీ స్వేచ్ఛ కోసం సాగించిన ఉద్యమానికి ఈ అవార్డు లభించింది. నార్వేజియన్ రాయల్ స్వీడిష్ అకాడెమీ కమిటీ శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. ఈ ఏడాది నోబెల్ పురస్కారాల్లో చివరిది అయిన ఆర్థిక నోబెల్ బహుమతి సోమవారం ప్రకటిస్తారు.

ఇరాన్ హక్కుల కార్యకర్త నర్గీస్ ప్రస్తుతం జైలులో ఉన్నారు. మహిళల హక్కుల కోసం, మరణ శిక్ష రద్దు కోసం, ఇరాన్ జైళ్లలో స్థితిగతుల మెరుగుదల కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్న ధీర వనిత నర్గీస్. ఆమెను ఇరాన్ ప్రభుత్వం 13సార్లు అరెస్టు చేసింది. ఐదుసార్లు దోషిగా తేల్చింది. మొత్తంగా 31ఏళ్లు ఆమెకు జైలు శిక్ష విధించింది. 154 కొరడా దెబ్బలు కూడా విధించింది.'మహిళలు– జీవితం– స్వేచ్ఛ' అనేది నర్గీస్ మొహమ్మది నినాదం. కుర్దిష్ మహిళ మాషా జినా అమినిని ఇరాన్ పోలీసులు హత్య చేసినప్పుడు దానికి నిరసనగా ఇరాన్‌లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగాయి. అమిని చనిపోయి ఏడాది పూర్తయిన సందర్భంగా ఒక వ్యాసాన్ని రాసి నార్గెన్ జైలు నుంచే పంపించారు. అది న్యూయార్క్ టైమ్స్‌లో ప్రచురితమైంది. మహిళా ఖైదీల వేధింపులు, ఇబ్బందులు, మిగతా 5లో

కేంద్ర కేబినెట్ నిర్ణయం అమలు ఆపండి



- కృష్ణాజలాలపై ప్రధానికి ముఖ్యమంత్రి లేఖ
- ఎపి ప్రజల ఆందోళనను పరిగణనలోకి తీసుకోండి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృష్ణాజలాలపై వాస్తవాలను, న్యాయపరమైన చిక్కులు, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలు నిలిపేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. ఈ మేరకు శుక్రవారం లేఖ రాశారు. కృష్ణాజలాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య పున:పంపిణి చేయాలంటూ కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం ఆశ్చర్యానికి గురిచేసిందని తెలిపారు. అంతర్రాష్ట్ర నదీజల వివాదాల చట్టం 1956 సెక్షన్ 5(1) ప్రకారం కృష్ణా ట్రిబ్యునల్–2కి విధివిధానాలు కోసం నివేదించిన విషయాన్ని ఈ లేఖలో సిఎం ప్రస్తావించారు. 2014 జులై 14న తెలంగాణా రాష్ట్రం చేసిన అభ్యర్థన ఫిర్యాదు ప్రకారం కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం వల్ల కృష్ణానది ప్రవాహాలపై అధారపడిన ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు మాత్రమే నూతన విదివిధానాలను పరిమితం చేయండం, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని ఇతర రెండు రాష్ట్రాలు(మహారాష్ట్ర, కర్నాటక) పూర్తిగా మినహాయించాలని ఏకపక్షంగా సూచించడం అశాస్త్రీయమని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. క్యాబినెట్ నిర్ణయం జాతీయ ఆస్తి అయిన నీటి వనరులను న్యాయంగా వినియోగించుకోవడానికి వ్యతిరేకమైందని తెలిపారు. 1956 నాటి అంతర్రాష్ట్ర నదీజలాల వివాద చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం కృష్ణా జల వివాద ట్రిబ్యునల్–1(బచావత్)ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇది ఇచ్చిన తుది నివేదిక అధారంగా 1976 మే 31న గెజిట్ చేశారని తెలిపారు. కృష్ణానదిలో 2130 టిఎంసిల నీరు అందుబాటులో ఉందని బచావత్ ట్రిబ్యునల్ లెక్కగట్టిందని పేర్కొన్నారు. 75 శాతం ప్రవాహాలు ఉంటాయన్న అంచనాతో ఈ లెక్కవేసిందని, దీని ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811 టిఎంసిల నీటిని కేటాయించారని తెలిపారు. 2130 టిఎంసిల కన్నా అధికంగా ఉన్న నీటిని మిగులు ప్రవాహాలను ఉపయోగించుకునేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్వేచ్ఛను ఇచ్చిందని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాద చట్టం 1956 సెక్షన్ 6(1) ప్రకారం బచావత్ ట్రిబ్యునల్ చేసిన అవార్డును సుప్రీం కోర్టు డిక్రీ ద్వారా అమల్లోకి వచ్చిందని తెలిపారు. అనంతరం 1956 చట్టంలోని సెక్షన్ 4(1) ప్రకారం 2004 ఏప్రిల్ రెండోతేదీన కేంద్రం బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఈ ట్రిబ్యునల్ 2010 డిసెంబర్ 30వ తేదీన తన నివేదికను సమర్పించిందని, సెక్షన్ 5(3) ప్రకారం బచావత్ ట్రిబ్యునల్ ద్వారా 75 శాతం డిపెండబులిటీతో చేసిన 2130 టిఎంసిల కేటాయింపులను నిర్ధారిస్తూ తన తదుపరి నివేదికను సమర్పించిందని లేఖలో ప్రస్తావించారు. దీంతోపాటు బేసిన్ రాష్ట్రాలకు సగటు ప్రవాహాలతో సహా 65 శాతం అధారపడదగిన అదనపు నీటిని కేటాయించిందని వివరించారు. దీని కింద పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 194 టిఎంసిలు కేటాయించారని వివరించారు. పూర్వపు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన మొత్తం 1005 టిఎంసిలకు చేరుతుందని వివరించారు. దీంతోపాటు 2578 టిఎంసిల కంటే ఎక్కువగా ఉండే అదనపు ప్రవాహాలను ఉపయోగించుకోవడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు స్వేచ్ఛను ఇచ్చిందని పేర్కొన్నారు. రెండో ట్రిబ్యునల్ నిర్ణయాలను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో నదీజలాలపై అధారపడ్డ రాష్ట్రాలు 5 ఎస్–ఎల్‌పిలు దాఖలు చేశాయని తెలిపారు. సెక్షన్ 5(1) ప్రకారం రెండో ట్రిబ్యునల్ నివేదికను పక్కన బెట్టాలంటూ పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుప్రీం కోర్టును అభ్యర్థించిందని మోడీకి రాసిన లేఖలో జగన్ పేర్కొన్నారు. సుప్రీం కోర్టు మిగతా 5లో

చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై

తీర్పు రిజర్వు

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బెయిల్ పిటిషన్, సిఐడి వేసిన కస్టడీ పిటిషన్లపై విజయవాడలోని ఎసిబి కోర్టులో శుక్రవారం వాదనలు ముగిశాయి. తీర్పును న్యాయమూర్తి సోమవారానికి వాయిదా వేశారు. ఈ పిటిషన్లపై మూడోరోజు చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. బెయిల్ పిటిషన్‌పై గురువారమే చంద్రబాబు తరపున న్యాయవాదుల వాదనలు పూర్తయ్యాక సిఐడి తరపున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మరికొన్ని వాదనలు వినిపిస్తానని కోర్టును కోరారు. దీంతో శుక్రవారం స్కిల్ కేసులోని మరికొన్ని అంశాలను కోర్టు దృష్టికి తెచ్చారు. చంద్రబాబు కుట్రపూరిత నేరానికి పాల్పడ్డారని పొన్నవోలు తెలిపారు. ముఖ్యమంత్రి హోదాను అడ్డుపెట్టుకుని డొల్ల కంపెనీల ద్వారా టిడిపి ఖాతాకు నిధులు మళ్లించారని అన్నారు. ఈ కేసులో టిడిపికి చెందిన ఆడిటర్ వెంకటేశ్వర్లును విచారించాల్సి ఉందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఆడిటర్‌గా వెంకటేశ్వర్లును నియమించారన్నారు. టిడిపికి, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఒకరే ఆడిటర్ కావడంతో నిధుల దారి మళ్లింపు బయటపడకుండా మేనేజ్ చేశారని అన్నారు. ఈ నెల 10న విచారణకు రావాలని ఆడిటర్ వెంకటేశ్వర్లుకు నోటీసులిచ్చామని, ఆయన్ను విచారించాల్సి వుందన్నారు. చంద్రబాబుకు బెయిల్ ఇస్తే ఆడిటర్ వెంకటేశ్వర్లును మేనేజ్ చేస్తారన్నారు. చంద్రబాబుకు ఈ కేసులో సెక్షన్ 409 కూడా వర్తిస్తుందన్నారు. కోర్టు ఇచ్చిన రెండు రోజుల కస్టడీలో చంద్రబాబు సహకరించలేదని, బ్యాంకు ఖాతాల వివరాలను తెలుసుకునేందుకు మరో మూడు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరారు. చంద్రబాబు తరపున ప్రమోద్ కుమార్ దూబే వాదనలు వినిపిస్తూ.. ఇప్పటికే ఒకసారి చంద్రబాబును పోలీసు కస్టడీకి ఇచ్చారని, రెండోసారి ఇవ్వాల్సిన అవసరం లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ కేసులో అరెస్టయిన 13 మందికి ఇప్పటికే బెయిల్ వచ్చిందని అన్నారు. ఈ కేసులో విడుదలైన నిధులకు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకు సంబంధం లేదన్నారు. అరెస్టయిన ఇన్ని రోజుల తర్వాత కస్టడీ అడగడం సరికాదన్నారు. టిడిపి అకౌంట్లలో జమైన మొత్తం పార్టీకి వచ్చిన విరాళాలు అని, ఆ డబ్బుతో చంద్రబాబుకు సంబంధం లేదని అన్నారు. ఈ డబ్బు స్కిల్ స్కాం నుంచే వచ్చాయన్నదానికి ఆధారాలు లేవని వాదించారు.

సంక్షోభంలో రవాణా రంగం

- ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ ధర్నా

2



పండగ వేళా.. తగ్గని వడ్డీ రేట్లు

- రుణ గ్రహీతలకు నిరాశ
- కీలక రేట్లు యథాతథం
- ఆర్‌బిఐ వెల్లడి

3

దాపరికం ఎందుకు?


- రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం ప్రశ్న
- మూలపేటలో అక్రమ అరెస్టులకు ఖండన : వి శ్రీనివాసరావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి– రాజమహేంద్రవరం ప్రతినిధి

పారదర్శకతలేని పాలనతో వైసిపి ప్రభుత్వం అభాసుపాలవడం ఖాయమని, అసలు ఈ దాపరికం ఎందుకని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టు నిర్వాసితుల పోరాటంపై పోలీసులు ఉక్కుపాదం మోపి అక్రమ అరెస్టులకు పాల్పడడాన్ని ఖండిస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్ రెండ్రోజులుగా ఢిల్లీలోని కేంద్ర మంత్రులను కలుస్తున్నారని, దానికి అజెండా ఏమిటో ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పడం లేదని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిశారా? లేక స్వప్రయోజనాల కోసం కలిశారా? అనేది ప్రజలకు చెప్పాలని అన్నారు. పోలవరం పునరావాసానికి నిధులు ఎంత అడిగారని ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాసమే కీలకమైన దృష్ట్యా ప్రతి రూపాయి పునరావాసానికే ఖర్చు చేయాలని కోరారు. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిని కలిసి రాష్ట్రంలో విద్యుత్ కొరత గురించి చర్చించారా? లేక ఉత్పత్తిదారుల కోసం పైరవీలు చేస్తున్నారో? తెలపాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజుల క్రితం రాష్ట్రానికి అదానీ వచ్చి ముఖ్యమంత్రి జగన్‌కు కలిశారని, ఆ సమావేశం విషయాలను ప్రభుత్వం ఎందుకు వెల్లడించట్లేదని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ కోసమా? లేక ఇసుక కాంట్రాక్టు అప్పగిస్తారా? వంటి ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయన్నారు. ఇసుక, మద్యం, బైజూస్, స్మార్ట్ మీటర్లకు టెండర్లు వంటివాటి వెనుక గత నాలుగేళ్లలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. జిఓలు గతంలో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండేవని, ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి చెప్పిందన్నారు. ఎప్పుడైనా ఒక జిఓ వెలుగులోకొస్తే అధికారులను బాధ్యులను చేసి చర్యలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినా సమాధానాలు ఇవ్వట్లేదన్నారు. వీటన్నింటిపై ప్రజలకు సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలపై స్పష్టమైన ప్రకటన చేయట్లేదన్నారు. ఎప్పుడు భర్తీ చేస్తారనేది చెప్పట్లేదని తెలిపారు. వామపక్ష ఉగ్రవాదం సాకుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యవాదులపై అక్రమ కేసులు బనాయిస్తోందన్నారు. వామపక్ష తీవ్రవాదంపై ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొనడం ద్వారా జగన్ ఏమి చెప్పదల్చుకున్నారని ప్రశ్నించారు. సమీక్షల పేరుతో కృష్ణా జలాలపై హక్కులు వదులుకోకూడదన్నారు. దీనిపై తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపితో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఏ ప్రయోజనం ఆశించి ఎన్‌డిఎలో కొనసాగుతున్నారో ప్రజలకు చెప్పాలని కోరారు. బిజెపి ధృతరాష్ట్ర కౌగిలిలో నలిగిపోవాలను కుంటుందో? బయటకు వచ్చి స్వతంత్రంగా నిలబడాలను కుంటుందో టిడిపి తేల్చుకోవాలని హితవు పలికారు. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను బిజెపి భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బిజెపి అన్యాయాలపై ఒక్కమాట కూడా మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. విలేకర్ల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.హరికిషోర్, జిల్లా కార్యదర్శి టి.అరుణ్, రాజమహేంద్రవరం నగర కార్యదర్శి బి.పవన్ పాల్గొన్నారు.



'ప్రకాశం బ్యారేజి'కి ప్రపంచ ఖ్యాతి

వరల్డ్ హెరిటేజ్ ఇరిగేషన్ స్ట్రక్చర్ పురస్కారానికి ఎంపిక

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

విజయవాడలోని కృష్ణా నదిపై ఉన్న ప్రకాశం బ్యారేజ్ ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజీ(ఐసిఐడి)కు సంబంధించిన వరల్డ్ హెరిటేజ్ ఇరిగేషన్ స్ట్రక్చర్ (డబ్ల్యూహెచ్ఐఎస్) అవార్డుకు ఎంపికైంది. రాష్ట్ర జలవనరుల శాఖముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్‌కు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ, సెంట్రల్ వాటర్ కమిషన్ ఇన్‌సిఐడి డైరెక్టరు అవంతి వర్మ శుక్రవారం లేఖ రాశారు.

వ్యవసాయంలో సమర్ధవంతంగా నీటిని వినియోగించే హెరిటేజ్ స్ట్రక్చర్లను గుర్తించేందుకు ఈ రంగంలో పరిశోధనలు జరిపే పరిశోధకులను ప్రోత్సహించే లక్ష్యంతో ఐసిఐడి ఈ అవార్డులను ఏర్పాటు చేసిందని తెలిపారు. డబ్ల్యూహెచ్ఐఎస్–2023 అవార్డులకు ఐసిఐడి, ఐఎన్‌సిడిల తరపున నామినేషన్లు కోరారు. వచ్చిన వాటిలో దేశం నుంచి ఎంపికైన నాలుగు నిర్మాణాల్లో ప్రకాశం బ్యారేజితోపాటు ఒడిశాలోని బలిదిహా ప్రాజెక్టు, జయమంగళ ఆనకట్టలు, తమిళనాడులోని శ్రీవాయికుంటం ఆనకట్ట ఈ అవార్డుకు ఎంపికైనట్లు వివరించారు. నవంబరు 2 నుంచి 8 వరకూ విశాఖపట్నంలో జరిగే 25వ ఐసిఐడి కాంగ్రెస్, 74వ ఐఇసి సమావేశంలో ఈ అవార్డులను ఆయా రాష్ట్రాలకు ప్రదానం చేస్తామన్నారు.

బదిలీలు, పోస్టింగులపై నిషేధం

- 27 నుంచి అమలులోకి
- జిఓ 1973 విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో


రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యులై ఉన్న అధికారులు, ఉద్యోగుల బదిలీలను ఈ నెల 27 నుంచి 2024 జనవరి 5న ఓటర్ల తుది జాబితా రూపొందించే వరకు నిషేధిస్తూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిఓ నెంబరు 1973ను ప్రభుత్వం విడుదల చేసింది. ఓటర్ల తుది జాబితా రూపకల్పనలో భాగస్వామ్యులైన సిబ్బంది ఖాళీల వివరాలను ఈ నెల 10లోగా అందివ్వాలని ఆదేశించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950లోని సెక్షన్ 13సిసి నిబంధన ప్రకారం ఓటర్ల జాబితా తయారీ, సవరణ, సవరణలకు సంబంధించి ఏ అధికారి లేదా సిబ్బందిని నియమించినా వారు ఆన్‌లోనే ఉన్నట్లుగా పరిగణించబడతారని అందులో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్‌కు డిప్యూటేషన్ చేసిన వారు పనిచేసిన కాలానికి అటువంటి అధికారి, సిబ్బంది ఆ కాలంలో ఇసిఐ నియంత్రణ, పర్యవేక్షణలో ఉంటారని తెలిపారు.

బీహార్‌లో కులగణనపై జోక్యం చేసుకోం

సుప్రీంకోర్టు స్పష్టీకరణ

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

బీహార్ రాష్ట్రంలో కులగణనపై 'స్టే' ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. బీహార్ ప్రభుత్వం కులగణనకు సంబంధించి తదుపరి సమాచారాన్ని వెల్లడించకుండా నిరోధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొనే విధానపరమైన నిర్ణయాన్ని అడ్డుకోలేమని స్పష్టం చేసింది. బీహార్ ప్రభుత్వం చేపట్టిన కుల ఆధారిత సర్వేను సమర్థిస్తూ ఆగస్టు 2న పాట్నా హైకోర్టు తీర్పు ఇచ్చింది. కుల గణన సర్వే రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ నలంద నివాసి అఖిలేష్ కుమార్, యూత్ ఫర్ ఈక్వాలిటీ, ఏక్ శోచ్ ఏక్ ప్రయాస్ స్వచ్ఛంద సంస్థలు సహా పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టీలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ అంశం న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సర్వే వివరాలను వెల్లడించిందని పిటిషనర్ తరపు న్యాయవాది అపరాజితా సింగ్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇది గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధమని, దీనిపై స్టే ఇవ్వాలని వాదించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. 'రాష్ట్ర ప్రభుత్వం లేదా ఏదైనా ప్రభుత్వం తీసుకునే విధాన నిర్ణయాన్ని అడ్డుకోలేం. అది తప్పిదమే అవుతుంది. ఒకవేళ డేటాకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే.. దాన్ని పరిశీలనలోకి తీసుకుంటాం. ఇటువంటి సర్వే చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలు, తదితర అంశాలను పరిశీలిస్తాం' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. సర్వేకు సంబంధించి తదుపరి సమాచారాన్ని ప్రకటించకుండా యథాతథ స్థితిని పిటిషనర్లు కోరినప్పటికీ.. సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో పిటిషనర్ల సవాలుపై రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్ల తదుపరి విచారణను 2024 జనవరికి వాయిదా వేసింది.



ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలి

- ఎపి జెఎసి అమరావతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలు సెప్టెంబరులోగా చెల్లిస్తామని ఉద్యోగ సంఘాలకిచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఎపి జెఎసి అమరావతి డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్, సెక్రటరీ జనరల్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలిశెట్టి దామోదరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. జీతాలు, పెన్షన్లు కూడా ప్రతినెలా సకాలంలో చెల్లించకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత రెండేళ్లుగా చెల్లించాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్/సరెండర్ లీవులకు సంబంధించిన నగదును రెండు విడతలుగా చెల్లిస్తామని చెప్పినప్పటికీ ఇప్పటికీ చెల్లించలేదన్నారు.

బకాయిపడ్డ డిఎ ఎరియర్స్, రిటైర్డు అయిన, మరణించిన ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్, ప్రభుత్వం విలీనమైన తర్వాత మెడికల్ అన్‌ఫిట్ అయిన ఆర్‌టిసి ఉద్యోగులకు 2020 నుంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు.

కృష్ణా జలాల పంపిణీపై అఖిలపక్ష సమావేశం

- ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృష్ణా జలాల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాజకీయ పార్టీలు, నీటి పారుదల రంగ నిపుణులు, కౌలు రైతు సంఘాలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఎపి కౌలు రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, మిరియం వెంకటేశ్వర్లు, ఎం హరిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తుండగా, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీపై కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటనలు ఇవ్వడం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమేనని అర్థమవుతుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కృష్ణా జలాలను పున:పంపిణీ చేయాలని ఏకపక్షంగా ప్రకటిస్తుండగా, సిఎం జగన్ నోరు మెదపడం లేదని విమర్శించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

టిడిపి నేతలను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - పాలకొల్లు

నారా లోకేష్‌ను కలవడానికి విజయవాడ వెళ్తున్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో పోలీసులు శుక్రవారం అడ్డుకున్నారు. కారులో బయలుదేరుతుండగా ఆయన నివాసం వద్దే పోలీసులు అడ్డగించారు. తనను ఎందుకు అడ్డుకుంటున్నారని, తాను పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ వెళ్లడం లేదని, విజయవాడ, రాజమండ్రి వెళ్లే అర్హత నాకు లేదా? అని పోలీసులను ప్రశ్నించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌ను కూడా రాజమండ్రి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు.

లోకేష్ వ్యాఖ్యలు సరికావు : పేర్ని నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ రాకుండా వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని నారా లోకేష్ వ్యాఖ్యలు సరికావని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. అవినీతికి పాల్పడి చంద్రబాబు అరెస్టయితే రాజకీయ కక్షతోనే అరెస్టు చేశామని లోకేష్ మట్లాడటం సరైందికాదన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు న్యాయవాదులంతా విజయవాడలో ఉంటే లోకేష్‌కు ఢిల్లీలో పని ఏముందన్నారు. ఎవరిని మేనేజ్ చేద్దామని ఢిల్లీ వెళ్లారని ప్రశ్నించారు.

25 రోజుల నుంచి ఢిల్లీలో ఎందుకు వున్నావో చెప్పాలన్నారు. ఎవరి కాళ్ళు, చేతులు పట్టుకోవడానికి ఢిల్లీ వెళ్లారని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఐదు రోజుల కృష్ణా జిల్లా పర్యటన ఆటవిడుపు యాత్రగా చేశారని విమర్శించారు. పవన్ మాటలు జనసేన పార్టీ కార్యకర్తలకు కూడా నచ్చడం లేదన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపై పోరాటం ఎప్పుడు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

సంక్షోభంలో రవాణా రంగం

ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ ధర్నాలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు



ధర్నాలో మాట్లాడుతున్న ఈశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతోనే రవాణా రంగం సంక్షోభంలోకి కూరుకుపోయిందని ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై ఈశ్వరరావు విమర్శించారు. ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు శుక్రవారం విజయవాడలోని ధర్నా చౌక్‌లో రవాణా రంగ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వై ఈశ్వరరావు మాట్లాడుతూ.. దేశంలో రవాణా ఖర్చును 16 శాతం నుంచి తొమ్మిది శాతానికి తగ్గిస్తామని జాతీయ రవాణా విధానాన్ని ప్రకటించిన కేంద్రం ఎలా తగ్గిస్తుందో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతియేటా టోల్ ఛార్జీలను, డీజిల్ రేట్లను కేంద్ర ప్రభుత్వం పెంచితే రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు, గ్రీన్ ట్యాక్సులను పెంచుతున్నాయని విమర్శించారు. రవాణా రంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో రవాణా రంగం కీలకమైందన్నారు. 85 శాతం మంది ప్రయాణికులు, 60 శాతం సరుకులు రోడ్డు రవాణాతోనే జరుగుతోందన్నారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉపాధి రవాణా రంగంలోనే వుందని అన్నారు. రవాణా రంగంలోని అసంఘటిత రంగ కార్మికుల పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యూటీ, ఎనిమిది గంటల పని విధానం, వారాంతపు సెలవులతో సామాజిక భద్రత చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అయ్యపురెడ్డి మాట్లాడుతూ.. రవాణా రంగాన్ని మొత్తం కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకే కేంద్ర ప్రభుత్వం మోటార్ వెహికల్ సవరణ చట్టం 2019ను తెచ్చిందని విమర్శించారు. ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ.. రవాణా రంగ కార్మికులకు సామాజిక సంక్షేమ చట్టం, 2019 ఎంవి యాక్ట్ సవరణను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ శివాజి, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ఎన్ రాజా, పి అప్పలరాజు, సిఐటియు నాయకులు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కొత్త జిల్లాలోనూ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం

- లీడ్ బ్యాంకుల ద్వారా అధ్యయనం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేందుగానూ అన్ని జిల్లాల్లో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఇవి కొనసాగుతుండగా, కొత్తగా ఏర్పడిన జిల్లాల్లోనూ వీటిని ఏర్పాటుచేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ మేరకు అధ్యయనం చేసి నివేదికలు తెప్పించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ బాధ్యతలను ఆయా జిల్లాల్లోని లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంకులకు అప్పంగిచాలని నిర్ణయించారు. ప్రస్తుతం పాత 13 జిల్లాల్లో 16 కేంద్రాలు పనిచేస్తున్నాయి. వాటిని ఇతర జిల్లాలకు పునర్విభజన చేయడంతోపాటు ఖాళీగా ఉన్న ఇతర జిల్లాల్లో కూడా కొత్త కేంద్రాలను ఏర్పాటుచేయాలని భావిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు అవసరమైన ఆర్థిక వెసులుబాటు కోసం ఆర్థికశాఖకు సెర్ప్ అధికారులు లేఖలు రాశారు. అలాగే కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖకూ ఈ ప్రతిపాదనలను పంపాలని నిర్ణయించారు.

రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఉమ్మడి విశాఖ జిల్లాలోని పరవాడ ఫార్మాసిటీలో డెవలపర్‌గా ఉన్న విశాఖ ఫార్మాసిటీ ప్రయివేట్ లిమిటెడ్ (రాంకీ) యాజమాన్యం నిబంధనలను ఉల్లంఘించినందున తక్షణం చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. శుక్రవారం విశాఖ నగరంలోని నండూరి ప్రసాదరావు భవనంలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణతో కలిపి ఆయన మీడియాతో మాట్లాడారు. ఫార్మా సిటీలో రాంకీ యాజమాన్యానికి 2100 ఎకరాల భూమిని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో కేటాయించారని తెలిపారు. వాటితో సదరు యాజమాన్యం కోట్లాది రూపాయలు ఆర్జించిందన్నారు. ఫార్మా సిటీలోని పరిశ్రమలు విడుదల చేస్తోన్న వ్యర్థ రసాయనాలను శుద్ధి చేయకుండా సముద్రంలో వదిలిపెడుతున్నట్టు తెలిపారు. దీనివల్ల మత్స్య సంపద నాశనమవుతోందని, సమీప గ్రామాల్లోని చెరువుల్లోకి వ్యర్థ రసాయనాలను విడిచిపెట్టడం వల్ల వ్యవసాయంపై ప్రభావం పడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పరవాడలోని పెద్ద చెరువుల్లో రసాయనాల కారణంగా చేపలు మృతి చెందిన ఘటనలను గుర్తు చేశారు. రాంకీ యాజమాన్యం తానాం గ్రామాన్ని ఆనుకొని చెరువు తవ్వి ఫార్మా వ్యర్థ రసాయనాలను అందులోకి విడిచిపెడుతోందని తెలిపారు. దీనిపై స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు, జిల్లా కలెక్టర్‌కు తాము ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలూ లేవన్నారు. న్యాయవాది శ్రావణ్ కుమార్ సహకారంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు తాము ఫిర్యాదు చేయగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు, రాంకీ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసిందని తెలిపారు.

అయినప్పటికీ రాంకీ చర్యలు ఆగనందున సిపిఎం న్యాయ పోరాటానికి పూనుకుంటోందని తెలిపారు. బఫర్ జోన్, గ్రీన్ బెల్ట్ నిబంధనలను రాంకీ యాజమాన్యం తుంగలో తొక్కిందన్నారు. రాంకీ కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలపాలవుతున్నారని తెలిపారు. తాడి గ్రామానికి జరుగుతున్న నష్టాన్ని వివరించారు. తక్షణం సదరు సంస్థపై చర్యలు తీసుకోకుంటే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



ప్రకాష్‌నగర్ సెంటర్‌లో ఆందోళన నిర్వహిస్తున్న ఆశాలు

పని ఒత్తిడితో ఆశా కార్యకర్త మృతి

- కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు డిమాండ్
- పలువురి నాయకులు, ఆశా కార్యకర్తల అరెస్టు
- నేడు రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపు

ప్రజాశక్తి-తాడేపల్లి (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా తాడేపల్లి ప్రకాష్‌నగర్‌లోని వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఆశా కార్యకర్త రేపూడి కృపమ్మ (38) పని ఒత్తిడి తాళలేక ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తోటి కార్యకర్తలు వెంటనే ఆమెను విజయవాడ హెల్త్ యూనివర్సిటీకి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతిచెందినట్లు ధ్రువీకరించారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని ఆశాలు, సిఐటియు నాయకులు ఆందోళనకు దిగారు. అధికారులతో చర్చలు జరుపుతున్న సమయంలో నాయకులను, ఆశాలను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టులను నిరసిస్తూ శనివారం రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చారు. తొలుత తాడేపల్లి వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ ముందు ఆశాలు ఆందోళనకు దిగారు. అధికారులు స్పందించకపోవడంతో ప్రకాష్‌నగర్ సెంటర్‌లోని మంగళగిరి- తాడేపల్లి పాత జాతీయ రహదారికి సమీపంలో పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఆందోళనకు సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, ఐద్వా రాష్ట్ర నాయకులు డి శ్రీనివాసకుమారి, నాయకులు కె కరుణాకరరావు, ఎమ్మెల నరసింహారావు తదితరులు మద్దతుగా నిలిచారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, రూ.50 లక్షలు నష్టపరిహారమివ్వాలని డిమాండ్ చేశారు. కృపమ్మ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోస్టుమార్టానికి అంగీకరించబోమని సిఐటియు నాయకులు తేల్చి చెప్పారు. దీంతో డిఎంహెచ్ఒతో పాటు డిఎంఎఒ చుక్క రత్నమన్‌మోహన్ ఆందోళనాస్థలికి చేరుకుని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధనలక్ష్మి, సిఐటియు రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరరావు చర్చలు జరిపారు. వారిని, సిఐటియు నాయకులను, ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టులకు నిరసనగా శనివారం రాష్ట్ర వ్యాప్త నిరసనలకు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపునిచ్చింది. కృపమ్మ మృతి పట్ల ధనలక్ష్మి సంతాపం తెలిపారు.



కృపమ్మ

వామపక్ష నాయకుల అరెస్టులకు ఖండన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మూలపేట పోర్టు విషయంలో న్యాయం చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు వెళ్లనీయకుండా వామపక్ష పార్టీల నాయకులను, ప్రజాసంఘాల కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీలు ఖండించాయి.

ఈ మేరకు శుక్రవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు వై సాంబశివరావు, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్, ఎంసిపిఐయు నాయకులు కాటం నాగభూషణం, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు ఎన్ మూర్తి, ఎస్‌యుసిఐసి నాయకులు బిఎస్ అమర్‌నాథ్, ఫార్వార్డ్‌బ్లాక్ నాయకులు పివి సుందరరామరాజు, ఆర్‌ఎస్‌పి నాయకులు జానకిరాములు ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నిర్వాసితుల సమస్యలపై ధర్నా చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యాన నిర్ణయించారని, దీనికి వెళ్లకుండా నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామికమని అన్నారు. అరెస్టయినవారిలో సిపిఎం శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బి కృష్ణమూర్తి, కె మోహనరావు, జి సింహాచలం, సీనియర్ నాయకులు కె శ్రీనివాస్, సిపిఐ సీనియర్ నాయకులు సుందరలాల్, చాపర వెంకటరమణ, సిపిఐ(యంఎల్) న్యూడెమొక్రసీ నాయకులు తాండ్ర ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు పేడాడ పరమేశ్వరరావు తదితరులున్నారని తెలిపారు.

అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని కోరారు. పోర్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆగ్రహించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

'స్కిల్'పై టిడిపి పుస్తకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'స్కిల్‌పై నిందలు వేయడమంటే యువత భవితపై దాడి చేయడమే' అనే పుస్తకాన్ని టిడిపి ఆవిష్కరించింది. టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ నెట్, అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు అంశాల్లో అవినీతి జరిగిందని విషప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారానికి సంబంధించిన అన్ని విషయాలనూ వెల్లడిస్తూ ఈ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. పార్టీ నాయకులు ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం, జగన్ దృష్టిలో యువత భవిత, రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడటమే చంద్రబాబు చేసిన నేరంగా కనిపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు నిమ్మల రామానాయుడు, బోండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, పీతల సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ల నియామకం

కౌన్సిల్‌కు ముగ్గురు, అసెంబ్లీకి ఒకరు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర శాసనసభ, శాసనమండళ్లకు ప్రభుత్వ విప్‌లను నియమించారు. కౌన్సిల్‌కు ముగ్గురు, శాసనసభకు ఒకరిని చొప్పున నియమిస్తూ రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ అయ్యాయి. శాసనసభ కొద్ది నెలల్లోనే ముగిసిపోతున్న చివరి తరుణంలో ఈ నియామకాలు జరగడం గమనార్హం. శాసనసభలో ప్రభుత్వ విప్‌గా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శాసనసభ్యుడు గ్రంధి శ్రీనివాస్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే శాసనమండలికి విప్‌లుగా లేళ్ల అప్పిరెడ్డి, మేరిగ మురళీధర్, పాలవలస విక్రాంత్‌ను నియమించారు.

ముందస్తు ఎన్నికలు ఉంటే డిసెంబరులో, లేదంటే వచ్చే ఏడాది మే నాటికి శాసనసభ రద్దవుతుంది. ఈ తరుణంలో కొత్తవారిని నియమించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇప్పటికే శాసనసభలో పదిమంది విప్‌లు ఉన్నారు. వారి స్థానంలో కొత్త వారిని నియమించారా?, లేక కొత్తగా నియమితులైన వ్యక్తులు అదనంగానా? అన్నది ఉత్తర్వుల్లో ప్రస్తావించలేదు.

ఐస్ ఫ్యాక్టరీలో అమోనియం లీక్

- స్పృహ తప్పిన నలుగురు మహిళలు

ప్రజాశక్తి- భీమవరం

పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం కోపల్లెలోని ఆర్‌విఆర్ రొయ్యల ఫ్యాక్టరీ పక్కనే ఉన్న ఐస్ ఫ్యాక్టరీలో శుక్రవారం అమోనియం గ్యాస్ లీకైంది. దీంతో, ఆర్‌విఆర్ ఫ్యాక్టరీలో పని చేస్తున్న నలుగురు మహిళలు అస్వస్థతకు స్పృహ తప్పి పడిపోయారు. వారిని ఆ ఫ్యాక్టరీ యాజమాన్యం భీమవరం ప్రభుత్వాస్పత్రికి తరలించింది. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నామని, ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, వారి ప్రాణాలకు ఎటువంటి ప్రమాదమూ లేదని డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

అసమానతలు లేని అభివృద్ధి కోసం 'రాష్ట్ర సమగ్రాభివృద్ధి-ప్రత్యామ్నాయ విధానాలు'

- సిపిఎం ఆధ్వర్యంలో నేడు, రేపు సెమినార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అసమానతలు లేని అభివృద్ధి కోసం 'ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి-ప్రత్యామ్నాయ విధానాలపై' శని, ఆదివారాల్లో విజయవాడలో సెమినార్ జరగనుంది. ఈ కార్యక్రమం ప్రారంభ సభకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ముఖ్యఅతిథిగా శనివారం హాజరుకానున్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగే ప్రారంభ సభ అనంతరం రాష్ట్ర, జిల్లా కేంద్రాల నుంచి ఎంపిక చేసిన ప్రతినిధులతో సెమినార్ జరగనుంది. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో 8 అంశాలపై ఆయా రంగాలకు చెందిన మేధావులు పాల్గొననున్నారు. తొలిరోజు 'వ్యవసాయ రంగం సంక్షోభం-రైతు రక్షణ', 'పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి, సేవారంగం', 'నీటి పారుదల రంగం-మౌలిక సదుపాయాలు, భూసేకరణ-పునరావాసం', 'విద్య, ఆరోగ్య రంగాలు' అనే నాలుగు అంశాలపై చర్చ జరగనుంది. రెండో రోజైన ఆదివారం 'సామాజిక తరగతులు-ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మహిళలు', 'ప్రాంతీయ అభివృద్ధి-వెనుకబాటుతనం-రాజధాని', 'స్థానికసంస్థలు - వికేంద్రీకరణ-సచివాలయాలు', 'విభజన చట్టం హామీలు-అమలు' అనే నాలుగు అంశాలపై చర్చ జరగనుంది.

ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవాలి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవాల్సి బాధ్యత ప్రజలపై ఉందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు యు.రామస్వామి, వరసాల శ్రీనివాసరావు అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 967వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో స్టీల్ ఎస్ఎంఎస్ - 2 కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ..ఉక్కు ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచేందుకు అన్ని కార్మిక సంఘాలనూ కలుపుకుని ముందుకెళ్తున్నామన్నారు. సిపిఎం ఉక్కు రక్షణ బహిరంగ సభను జయప్రదం చేసిన కార్మికవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణా బడుల్లో అల్పాహార పథకం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం' తెలంగాణ వ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమైంది. రంగారెడ్డి జిల్లా రావిర్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి టిఫిన్ చేశారు. సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. ఈ పథకం ద్వారా 27,147 పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి చదివే.. దాదాపు 23 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి కలగనుంది.

ఆంధ్రప్రదేశ్‌కు ఐటి సంస్థలు రావాలి : కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఐటి పరిశ్రమ విస్తరించాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. శుక్రవారం హన్మకొండలో మడికొండ ఐటి పార్క్‌లో రూ. 40 కోట్లతో ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం, వరంగల్ వంటి నగరాలకు ఐటి విస్తరించిందనీ, ఎపిలో కూడా టైర్-2 నగరాలైన భీమవరం, నెల్లూరు, ఇతర పట్టణాలకు ఐటి కంపెనీల స్థాపనకు ఎన్‌ఆర్‌ఐలు ముందుకురావాలని కోరారు. కావాలంటే జగనన్నకు చెప్పి కంపెనీల ఏర్పాటుకు జాగా ఇప్పిస్తానని చెప్పారు.

పసుపు పంటకు మద్దతు ధర కావాలి

పసుపు రైతుల సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిందని, కానీ పసుపుకు మద్దతు ధర అందడం లేదని, వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పసుపు రైతుల సంఘం కోరింది. ఈ మేరకు కన్వీనర్ జొన్నా శివశంకర్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఎన్నో పోరాటల అనంతరం జాతీయ పసుపుబోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటిందని, ఇది సరిపోదని అన్నారు. పసుపుకు అంతర్జాతీయ మార్కెట్ సదుపాయం కల్పించడంతోపాటు క్వింటాకు పదివేల రూపాయలు మద్దతు ధర వచ్చేలా చూడాలని కోరారు. నేలల స్వభావాన్ని బట్టి పరిశోధనలు చేసి కుర్కుమెన్ శాతం అధికంగా ఉండే పసుపు విత్తనాలను రైతాంగానికి అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరలు ఉండాలని సూచించారు.

విదేశీ శక్తులకు భారత అంతరిక్ష రంగం..!

- ఎఫ్‌డిఐ నిబంధనల సడలింపు యోచన

న్యూఢిల్లీ : భారత అంతరిక్ష రంగంలో కూడా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు వీలుగా నిబంధనలను మరింత సులభతరం చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇదే విషయాన్ని డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) సెక్రటరీ రాజేష్ కుమార్ వెల్లడించారు. అంతరిక్ష రంగంలో ఎఫ్‌డిఐ నిబంధనలను మరింత సరళీకరించే అవకాశాలున్నాయన్నారు. ప్రస్తుతం అంతరిక్ష రంగంలో ఉపగ్రహాల స్థాపనలో మాత్రమే ఎఫ్‌డిఐలకు 100 శాతం అనుమతి ఉంది. ఎఫ్‌డిఐ నిబంధనలను మరింత సడలిస్తే ఇస్రో లాంటి కీలక సంస్థలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం లేకపోలేదని నిపుణులు భావిస్తున్నారు.

నేటికీ అందని పెన్షన్లు

- గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా 1200 మందికి పెన్షన్లు అందాల్సి ఉండగా, ఇప్పటికీ పెన్షన్లు అందలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థల, పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి మల్లేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సిఎం జగన్‌కు, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రావత్, డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్టుమెంట్‌కు ఇ మెయిల్ ద్వారా వినతిపత్రాలు పంపారు. పెన్షన్లు నెల మొదటి రోజున అందకపోవడంతో అనారోగ్య సమస్యలున్న వారు మందులు కొనుగోలుకు ఇబ్బందులు పడుతున్నామని, కుటుంబ పోషణ కూడా కష్టమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

టిడిపి నాయకులకు బెయిల్

ప్రజాశక్తి-అమరావతి

చంద్రబాబు పర్యటన సందర్భంగా అన్నమయ్య జిల్లా, అంగళ్లు, భీమగానిపల్లె క్రాస్ రోడ్లో చోటుచేసుకున్న ఘటనలో ముదివేడు, పుంగనూరు పట్టణ పోలీసులు నమోదుచేసిన కేసుల్లో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమేష్, షాజాన్ బాషా, రాజంపేట టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గంటా నరహరి, తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, తదితరులకు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. వేర్వేరుగా రూ.10 వేల బాండ్ ఒక్కొక్కరూ రెండు షూరిటీలు సమర్పించాలంది. రెండు వారాల్లో పీలేరు పోలీస్ స్టేషన్లో లొంగిపోవాలని పిటిషనర్లను ఆదేశించింది. ఆ వెంటనే వారిని విడుదల చేయాలని పోలీసులను ఆదేశించింది. కాగా పుంగనూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి (చల్లాబాబు)పై దాఖలైన మూడు వేర్వేరు కేసుల్లో హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

పత్తిపాటి పుల్లారావు సహా 68 మందికి ఊరట

మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావుతోపాటు మరో 67 మంది టిడిపి కార్యకర్తలకు హైకోర్టులో ఊరట లభించింది. వారికి సిఆర్‌పిసి సెక్షన్ 41(ఏ) నోటీసులు జారీ చేయాలని చిలకలూరిపేట పోలీసులను ఆదేశించింది. పిటిషనర్ల విషయంలో అరెస్టు, ఇతర తొందరపాటు చర్యలు తీసుకోవద్దని జస్టిస్ కె శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. స్కిల్ కేసులో చంద్రబాబును అరెస్టు చేసి నంద్యాల నుంచి విజయవాడకు తరలిస్తుండగా కాన్వాయ్‌ను జాతీయ రహదారిపై టిడిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ వారిపై నమోదైన కేసుల్లో హైకోర్టులో ఊరట లభించింది.


ప్రభుత్వ పాఠశాలల్లో 'సెల్ఫీ విత్ టాపర్స్'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో 'సెల్ఫీ విత్ టాపర్స్' కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉపాధ్యాయులను పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఫార్మేటివ్ అసెస్మెంట్ (ఎఫ్ఏ) పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను మరింత చైతన్యపరిచేందుకు ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎఫ్ఏ-2 పరీక్షల ఫలితాల్లో తరగతి వారీ టాపర్లుగా నిలిచిన విద్యార్థులతో 'సెల్ఫీ'లు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో ప్రచురించే కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. సబ్జెక్ట్ టీచర్లు వెంటనే పరీక్షల మూల్యాంకనం పూర్తి చేసి అక్టోబర్ ఏడు నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. జిల్లా కలెక్టర్లు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. 'సెల్ఫీ విత్ టాపర్స్' ద్వారా బాగా చదివి మంచి మార్కులు సాధించాలనే పోటీతత్వం విద్యార్థుల్లో పెరుగుతుందని పేర్కొన్నారు.

పండగ వేళా.. తగ్గని వడ్డీ రేట్లు

- రుణ గ్రహీతలకు నిరాశ
- కీలక రేట్లు యథాతథం
- ఆర్బిఐ నిర్ణయం వృద్ధి 6.5 శాతమే
- ద్రవ్యోల్బణం 5.4 శాతంగా ఉండొచ్చు
- గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రస్తుత పండగ సీజన్ వేళ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గొచ్చని ఆశపడిన వారికి నిరాశే ఎదురయ్యింది. 6.5 శాతం గరిష్ట స్థాయికి చేరిన రెపో రేట్లను ఈ దఫా అయినా తగ్గిస్తారని రుణ గ్రహీతలు ఎదురు చూశారు. అయితే భిన్నంగా ఆర్బిఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షా వడ్డీ రేట్లను యథాతథంగా నిర్ణయించింది. మరోవైపు అర్బన్ కోపరేటివ్ బ్యాంకుల్లో బుల్లెట్ పేమెంట్ స్కీమ్ కింద బంగారం రుణాలను రెండింతలు పెంచి రూ.4 లక్షలకు చేర్చడం సానుకూలాంశం. ఆర్బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన మూడు రోజుల పాటు సాగిన మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి) నిర్ణయాలను శుక్రవారం ఆయన మీడియాకు వెల్లడించారు. రెపో రేటును ఇంతక్రితం స్థాయిలోనే 6.5 శాతంగా నిర్ణయించామన్నారు. ఇందుకు ఎంపిసి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారన్నారు. రెపో రేటులో మార్పులు చేయకుండా ఉంచడం ఇది నాలుగోసారి. ఆర్బిఐ 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి మధ్య వరుసగా వడ్డీ రేట్లను పెంచింది. ఆరు సార్లలో 2.50 బేసిస్ పాయింట్లు లేదా 2.50 శాతం పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో వడ్డీ, వాయిదా చెల్లింపులు ఎక్కువై రుణాలు భారం అయ్యాయి. ఈ క్రమంలోనే అనేక మంది గృహ, వాహన, వ్యక్తిగత రుణ గ్రహీతలు ఇకనైనా వడ్డీ రేట్లలో తగ్గుదల ఉండొచ్చని ఈ దఫా ఆశించారు.

"ఎంఎస్ఎఫ్, బ్యాంక్ రేట్ సైతం 6.75 శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. ఎంఎస్ఎఫ్, బ్యాంక్ రేట్ 6.75 శాతం వద్దే కొనసాగింపు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపి 6.5 శాతం వృద్ధిని నమోదు చేయవచ్చు. సెప్టెంబర్ 29 నాటికి దేశ విదేశీ మారక నిల్వలు 586.9 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుతం రిటైల్ ద్రవ్యోల్బణం 6.8 శాతంగా ఉంది. వచ్చే ఏడాదికి 5.2 శాతానికి తగ్గవచ్చని అంచనా. నిత్యావసర వస్తువులు, ఇంధన ధరలు అకస్మాత్తుగా పెరిగితే పరిస్థితులను చక్కదిద్దేందుకు సన్నద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని" శక్తికాంత దాస్ తెలిపారు.

"వృద్ధి బలంగానే ఉన్నప్పటికీ.. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల నిర్ణయం పరంగా ముందుకు కొనసాగనున్నందంటూ అంతర్జాతీయంగా కొన్ని అంశాలు ప్రతికూలంగా మారాయి. ద్రవ్యోల్బణాన్ని పరిశీలిస్తే దాన్ని లక్షిత పరిధిలోకి తీసుకొచ్చేందుకు కట్టుబడి ఉన్నాము. ద్రవ్యోల్బణ లక్ష్యం నాలుగు శాతమే. కూరగాయలు, వంట గ్యాస్ ధర దిగిరావడంతో సెప్టెంబర్లో ద్రవ్యోల్బణం తగ్గొచ్చు. 2023-24లో రిటైల్ ద్రవ్యోల్బణం 5.4 శాతంగా ఉండొచ్చని అంచనా. మూడో త్రైమాసికంలో ఆహార పదార్థాల ధరల్లో స్థిరమైన తగ్గుదల నమోదయ్యే సూచనలు లేవు. ప్రస్తుతం 6.8 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం వచ్చే ఏడాదికి 5.2 శాతానికి తగ్గొచ్చు." అని దాస్ అన్నారు.

అర్బన్ కోపరేటివ్ బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి బుల్లెట్ రీపేమెంట్ స్కీమ్ కింద ఉన్న రుణ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంచుతూ ఆర్బిఐ నిర్ణయం తీసుకుంది. బుల్లెట్ రీపేమెంట్ స్కీమ్లో బంగారంపై తీసుకున్న రుణాలకు వడ్డీ, అసలు ఒకేసారి చెల్లించే సదుపాయం ఉంటుంది. సాధారణంగా బంగారంపై రుణాలకు ప్రతి నెల వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.

రూ.2వేల నోట్ల మార్పిడికి వెసులుబాటు..!

రూ.2,000 నోట్ల సాధారణ మార్పిడికి వెసులుబాటు కల్పించారు. ఇంకా మార్కెట్లో రూ. 12,000 కోట్ల విలువైన (3.37 శాతం) 2000 నోట్లు చలామణిలో ఉన్నాయని శక్తికాంత దాస్ వెల్లడించారు. పెద్ద నోట్ల ఉపసంహరణ ప్రకటన తర్వాత ఇప్పటి వరకు 96 శాతానికి పైగా నోట్లు బ్యాంకింగ్ లోకి తిరిగి వచ్చాయన్నారు. వీటి విలువ రూ.3.43 లక్షల కోట్లుగా ఉందన్నారు. ఇందులో 87 శాతం బ్యాంక్ డిపాజిట్లుగా వచ్చాయని, మిగిలినవి ఇతర నోట్లతో ఎక్స్ఛేంజ్ చేసుకున్నారని ఆయన వెల్లడించారు. కాగా.. అక్టోబర్ 8వ తేదీ తర్వాత కూడా ఆర్బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో నోట్లను మార్చుకునేందుకు, డిపాజిట్ చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తున్నామని శక్తికాంత దాస్ తెలిపారు. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల రాజధానుల్లో ఆర్బిఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయన్నారు. రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ఈ ఏడాది మే 19న ఆర్బిఐ ప్రకటన చేసిన విషయం తెలిసిందే.

'స్కిల్'లో సూత్రధారి చంద్రబాబే

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్కిల్ డెవలప్మెంట్ స్కామ్లో సూత్రధారి, లబ్ధిదారు చంద్రబాబు నాయుడేనని, అందుకే ఆయన అరెస్టును ప్రజలు పట్టించుకోవడం లేదని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు అవినీతిపరుడు కాబట్టే ఎవరూ మద్దతివ్వడం లేదని అన్నారు. టిడిపి సానుభూతి రాజకీయాలు రాష్ట్రంలో పనిచేయవని అన్నారు. స్కిల్ స్కామ్లో కేసుల నుంచి బయటపడటానికి చంద్రబాబు రూ.కోట్లు వెచ్చించి సీనియర్ న్యాయవాదులను పెట్టుకున్నా ఫలితం రాకపోవడంతో టిడిపి దిక్కుతోచని పరిస్థితిలో పడిందన్నారు. చంద్రబాబు అవినీతిని ఎండకడతానన్న పవన్కల్యాణ్ ఇప్పుడు ఆయన అవినీతితో మిలాఖత్ అయ్యారని విమర్శించారు.

మహిళలపై ఎందుకింత కక్ష

- సాధినేని యామినీ శర్మ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో బాలికలు, మహిళలపై వైసిపి ప్రభుత్వానికి ఎందుకింత కక్ష అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినీ శర్మ ప్రశ్నించారు. విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. బాలికలకు పాఠశాలల్లో మౌలిక వసతులు లేవని, చివరికి మహిళా టీచర్లు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆరోపించారు. కేంద్రం ఇచ్చే నిధుల ఖర్చుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వ్యవస్థలను మేనేజ్ చేసి బాబును జైల్లో పెట్టారు

- త్వరలోనే టిడిపి, జనసేన జెఎసి ఏర్పాటు
- నేడు లైట్లు ఆపి నిరసన తెలియజేయండి
- చంద్రబాబుతో ములాఖత్ అనంతరం మీడియా సమావేశంలో లోకేష్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

వైసిపి సర్కారు తప్పులను బయటపెట్టి, ప్రజల తరుపున పోరాడుతున్నందుకే దొంగ కేసులు పెట్టి, వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును రిమాండ్కు పంపారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబుతో నారా లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి శుక్రవారం ములాఖత్ అయ్యారు. అనంతరం మీడియాతో లోకేష్ మాట్లాడారు. పోలవరం నిర్మాణం, పరిశ్రమలు, ఎపి జలాల కోసం జగన్ సర్కారును నిలదీసినందుకు, ఇసుక, మద్యం దందా గురించి ప్రశ్నించినందుకు చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. స్కిల్ కేసులో ప్రభుత్వం తొలుత రూ.మూడు వేల కోట్ల అవినీతి జరిగిందని, తరువాత రూ.371 కోట్లు అని, ఇప్పుడు రూ.27 కోట్లు అంటుందని అన్నారు. అవినీతి చేయాల్సిన అవసరం తమకు లేదని చెప్పారు. తనపైనా ప్రభుత్వ తప్పుడు ఆరోపణలు చేస్తోందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం సాయంత్రం ఏడు గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిఒక్కరూ లైట్లు ఆపి కొవ్వొత్తులు, కాగడాలు లేదా సెల్ ఫోన్ టార్చ్ లైట్ వేయాలని కోరారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న లోకేష్

త్వరలో టిడిపి జనసేన జెఎసి

టిడిపి, జనసేన జెఎసిని కమిటీని త్వరలో ప్రకటిస్తామని లోకేష్ తెలిపారు. టిడిపి, జనసేన కలిసే పోటీకి వెళ్తాయని, ఎక్కడ నుంచి ఎవరు పోటీ చేయాలన్నది త్వరలో తాము నిర్ణయించుకుంటామని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్రపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రధాని, కేంద్ర హోం మంత్రిని తాను అపాయింట్మెంట్ అడగలేదని, రాష్ట్రపతిని కలసి రాష్ట్రంలో జరిగే రాజ్యాంగ ఉల్లంఘన, దొంగ కేసుల గురించి చెప్పానన్నారు. చంద్రబాబుకు జైల్లో సరైన భద్రత లేదని ఆరోపించారు. ఆయన అరెస్టు అంశంలో కేంద్ర ప్రభుత్వ హస్తం ఉందనడానికి ఆధారాలు లేవని, ఆధారాలు లేకుండా తాను ఆరోపణలు చేయనని తెలిపారు. అనంతరం ఆయన క్యాంపు కార్యాలయంలో ముఖ్యనాయకులతో సమావేశం అయ్యారు. ఢిల్లీలో చేసిన న్యాయపోరాటంపై నాయకులకు వివరించారు. రానున్న కాలంలో పోరాటాలను మరింత ఉధృతం చేయాలని కోరారు.

బిజెపి పోతేనే దేశాభివృద్ధి

- సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి

ప్రజాశక్తి - మడకశిర (శ్రీ సత్యసాయి జిల్లా)



బిజెపి పాలన పోతేనే దేశం అభివృద్ధి చెందుతుందని సిడబ్ల్యుసి సభ్యుడు ఎన్ రఘువీరారెడ్డి వెల్లడించారు. శ్రీ సత్యసాయి జిల్లా మండకశిర మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బిజెపి కనుమరుగై కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే 'పోలవరం' పనులు చేపట్టినా.. ఆ తర్వాత మిగిలిన పనులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. తద్వారా పోలవరం ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఎపిలో నీటి కొరత తీరుతుందని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కాంగ్రెస్ కన్వీనర్లు మందలపల్లి నాగరాజు, లోకేష్, మంజునాథ్, గౌడప్ప, నాయకులు కెటి శ్రీధర్, బి నరసింహమూర్తి, ప్రభాకర్రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలలో ధరలను నియంత్రించండి

- 'డయల్ యువర్ ఇఒ'లో యాత్రికుల ఫిర్యాదు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల కొండపై హోటళ్లలో అధిక ధరలను నియంత్రించాలని, అలిపిరి తనిఖీ కేంద్రంలో లోపాలున్నాయని, కొంతమంది తిరుమలలో ధూమపానం చేస్తూ కనబడ్డారని, టిటిడి ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేపడతారని 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమంలో యాత్రికుల నుంచి ప్రశ్నల పరంపర కొనసాగింది. కార్యక్రమం అనంతరం ఇఒ ఎవి ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ..తిరుమల పవిత్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ టిటిడికి సహకరించాలని కోరారు. అన్నమయ్య భవన్, నారాయణగిరి ఎపి టూరిజం హోటళ్లు తక్కువ అద్దెకు కేటాయించామని, వీటిని పరిశీలించి ఇతర ప్రాంతాల్లోనూ ఇటువంటివి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు వీరబ్రహ్మం, సదాభార్గవి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నెం.08/2023-24, తేది: 03.10.2023

కార్యపాలక ఇంజనీరు, పి.ఆర్.ఐ. డివిజన్, ఒంగోలు పరిధిలోని వివిధ నిధుల నుండి 15 పనులకు గాను అంచనా విలువ: రూ.117.33 లక్షలకు ఆన్లైన్ టెండర్లు కోరడమైనది. టెండర్ లభ్యమగు తేది: 09.10.2023, సా.3గం. నుండి. ఇతర వివరాలకు www.apeprocurement.gov.in లో పొందగలరు.

సం/-కార్యపాలక ఇంజనీరు, పి.ఆర్.ఐ.డివిజన్, ఒంగోలు

DIPRNo.11166/CL/ADVT/1/1/2021-22

केंद्रीय पेट्रोरसायन अभियांत्रिकी एवं प्रौद्योगिकी संस्थान (सिपेट)
CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)
CENTER FOR SKILLING AND TECHNICAL SUPPORT (CSTS)
Survey No.: 377, Surampalli Village, Gannavaram Mandal, Vijayawada Krishna Dist. - 521 212
E- Mail:vijayawada@cipet.gov.in

Advt. No.: CIPET/CSTS/VJA/GHB/2023-24/01

Expression of Interest for Hiring of Hostel building

Central Institute of Petrochemicals Engineering & Technology (CIPET), (CSTS), Vijayawada intends to hire 20-30 seated Hostel Building for female students near to the institute premises with facility of Furniture(Bed/Chair/Table/Almirah) Drinking Water, 24x7 Water and Electricity Supply. Facility of CCTV & Security Guard is desirable.
Interested parties/persons may submit their application along with the facilities available in their building with proposed monthly rent for the building and submit competitive quote with all the details in the sealed cover on or before 27.10.2023 by 02:00 PM. to CIPET: CSTS, VIJAYAWADA. Joint Director & Head reserves right to accept or reject any/all applications without assigning any reasons thereof.

Sd/-Joint Director & Head

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality

కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్
(CIN : L85110KA1987PLC008699)
డి.నెం.4-1-1, గాయత్రి ప్లాజా, మొదటి అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064, సెల్ : 7625079146, ఇ-మెయిల్ : guntur@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి
ఋణగ్రహీతలు : శ్రీమతి లంకా దేవి, భర్త : లేటు శ్రీ లంకా విజయ కుమార్, డోర్ నెం.1-21, కూచిపూడి గ్రామం, అమృతలూర్ మండలం-522 313.
చట్టరీత్యా వారసులు 1 : శ్రీమతి లంకా అనూషా రాణి, డి.నెం.2-81, గవర్నమెంట్ స్కూల్ దగ్గర, ముల్పూరు గ్రామం, అమృతలూరు మండలం-522 313
చట్టరీత్యా వారసులు 2 : శ్రీమతి లంకా ఆషా, డోర్ నెం.1-21, కూచిపూడి గ్రామం, అమృతలూరు మండలం-522 313. **మరియు ఇతర చట్టరీత్యా వారసులు.**

శ్రీమతి లంకా దేవి, భర్త : లేటు శ్రీ లంకా విజయ కుమార్ గారు ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా **గుంటూరు బ్రాంచ్** నుండి గృహఋణ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతాలో **తేది.03.10.2023 నాటికి రూ.5,89,166/- (అక్షరాల ఐదు లక్షల ఎనభై తొమ్మిది వేల నూట అరవై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ **కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్** + వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు **కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు బకాయి ఉన్నారు.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

కూచిపూడి గ్రామం, లూథరన్ చర్చ్ దగ్గర, డోర్ నెం.3-18, డి.నెం.395/1 వద్ద 242-50 చ॥గ॥లు లేదా 620-20 చ॥మీ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి.
హద్దులు : తూర్పు : పంచాయితీ బజారు, **దక్షిణం** : డి విమలమ్మ మరియు ఇతరుల ఆస్తి, **పడమర** : కె చార్లెస్ ఆస్తి, **ఉత్తరం** : కె ఆదాం గారి ఆస్తి.

పైన పేర్కొనబడిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంకు మీకు జారీచేసినది. దిగువ సంతకందారుడు సదరు నోటీసులను ఋణగ్రహీత/లు చివరిగా తెలిపిన చిరునామాల ఆవరణల యందు అతికించడమైనది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది. మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి NHB మార్గదర్శకాల ప్రకారం **ది.28.09.2023 నాటి నుండి ఎన్.పి.ఏగా వర్గీకరించబడినది.** ఈ నోటీసు ప్రకటన **తేది.03.10.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ+ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులైతారు. ఇంకా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

ప్రదేశం : గుంటూరు
తేది : 06.10.2023
సం/-అధీకృత అధికారి, కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్

12, 13 తేదీల్లో అంతర కళాశాలల సాంస్కృతికోత్సవాలు

- విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు
- పోస్టర్ ఆవిష్కరణలో నిర్వాహకులు



సాంస్కృతికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణలో జి జ్యోత్స్న, డాక్టర్ ఎ సునీత తదితరులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ)

యువతలో లింగ సమానతపై చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నెల 12, 13 తేదీల్లో అంతర కళాశాలల సాంస్కృతికోత్సవాలు నిర్వహించనున్నట్లు సేఫ్ అధ్యక్షులు జి జ్యోత్స్న, కెవిఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ సునీత తెలిపారు. విజయవాడ పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ఈ ఉత్సవాల పోస్టర్ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోత్స్న మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, ఫార్మసీ తదితర అన్ని కళాశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఇప్పటికే ఆన్లైన్లో కొంత మంది పేర్లను నమోదు చేసుకున్నారని, రిజిస్ట్రేషన్కు ఈ నెల 10వ తేదీ వరకూ సమయం పొడిగించామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో నగర ప్రముఖులు డాక్టర్ ఎన్ విద్యాకన్నా, నిర్వహణా కమిటీ సభ్యులు డాక్టర్ కెవిఎన్ చంచులక్ష్మీ, డాక్టర్ ఎస్కె రెహన, ఎవిఎస్ రవి, సాయినాథ్, టి శారద మృణాళిని, సేఫ్ కార్యదర్శి జి వాణి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాల్గొన్నారు.

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ - 520010.
Cell: 7625079119. Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987PLC008699

డిమాండ్ నోటీసు

Under section 13(2) of the securitization and Reconstruction of Financial Assets and Enforcement of security interest Act, 2002 (SARFAESI Act Read with Rule 3(1) of the Security interest enforcement Rules, 2002 (Rules)

ఏదైతే కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారైన దిగువ సంతకందారుడు, SARFAESI చట్టం మరియు రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద అధికారాలు అధ్యాయనం చేస్తూ, సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (2) క్రింద, నోటీసులో పేర్కొన్న మొత్తం రూపాయలను తిరిగి చెల్లించుటకు ఋణగ్రహీతలు / హామీదారులు పిలువడమైనది దిగువ ఇవ్వడమైనది. (ఆ తరువాత "సదరు ఋణగ్రహీతలు"లుగా పిలువడమైనది). సదరు నోటీసులు పోస్టల్ అధారిటీల ద్వారా డెలివరీ కాలేదు / ఋణగ్రహీతల ద్వారా అక్నాలెడ్జ్ కాలేదు. కావున డిమాండ్ నోటీసు యొక్క ఈ ప్రచురణ హెచ్చరిక చాలా వర్తిస్తుంది (రూల్ 3 (1) యొక్క నిబంధన ప్రకారం), దిగువ సంతకందారుడు, అందువలన, సదరు చట్టం ప్రకారం సదరు ఋణగ్రహీతల యొక్క చివరిగా తెలిసిన చిరునామా ఆవరణ మీద ఈ నోటీసులు అంటించబడినాయి. **లోను తిరిగి చెల్లించుటకు సెక్యూరిటీగా, సంబంధిత కక్షిల ద్వారా కంపెనీకి దిగువ ఆస్తులను తనఖాపెట్టినారు వాటి వివరాలు దిగువ ఇవ్వబడ్డాయి.**

క్ర సం.	చిరునామాతో ఋణగ్రహీతలు / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసుల ప్రకారం క్లెయిమ్ చేసిన మొత్తం.	సెక్యూర్డ్ అస్సెట్స్ వివరణ	ఎన్పిఎ తేది
1	**1) శ్రీ ఆలపాటి దేవేంద్ర కుమార్** (అప్లికెంట్), ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2, దివ్య సాయి శ్రీ త్రినాధ రెసిడెన్సీ, శ్రీనివాస నగర్, తాడిగడప, ఎపి-521137. **2) శ్రీమతి ఆలపాటి నాగ లక్ష్మి,** (సహ అప్లికెంట్), ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2, దివ్య సాయి శ్రీ త్రినాధ రెసిడెన్సీ, శ్రీనివాస నగర్, తాడిగడప, ఎపి-521137.	ది. 04-10-2023 నాటికి బకాయి మొత్తం రూ. 24,45,923/-	**షెడ్యూల్-ఎ :** కృష్ణా జిల్లా, విజయవాడ, పెనమలూరు మండలం, పోరంకి గ్రామం, ఆర్.ఎస్.నెం. 379 వద్ద అవిభక్తవాటా 50.00 చ॥గ॥లు తో కలిపి 506 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన సూర్య రెసిడెన్సీ నందు ప్లింత్ ఏరియా 800 చ॥అ॥, కామన్ ఏరియా 150 చ॥అ॥ మరియు పార్కింగ్ ఏరియా 150 చ॥అ॥తో ఫస్ట్ ఫ్లోర్లోని ఫ్లాట్ నెం. ఎఫ్-2. **ఫ్లాట్కి హద్దులు : తూర్పు :** మెట్లు మరియు కారిడార్, **పడమర :** ఫ్లాట్ నెం. ఎఫ్-1, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : అపార్ట్మెంట్ షెడ్యూల్ 1వ ఐటమ్ : తూర్పు :** 2వ ఐటమ్ ఆస్తి, **పడమర :** పంచాయితీ బజారు, **దక్షిణం :** టి. సాంబశివరావు గారి ఆస్తి, **ఉత్తరం :** వి. నాగేశ్వరరావు గారి ఆస్తి, **స్థలము హద్దులు : అపార్ట్మెంట్ షెడ్యూల్ 2వ ఐటమ్ : తూర్పు :** ఎ.సాంబశివరావు గారి ఆస్తి, **పడమర :** 1వ ఐటమ్, **దక్షిణం :** వి. పాములు గారి ఆస్తి, **ఉత్తరం :** పంచాయితీ రోడ్డు.	28-09-2023
2	**1) శ్రీ ఎన్.వి.వరప్రసాద్ అద్దంకి** (అప్లికెంట్), 2-162, రజక్ వీధి, గొల్లపూడి, విజయవాడ, ఎపి - 521225. **2) శ్రీమతి నాగ దుర్గ అద్దంకి** (సహ అప్లికెంట్), 2-162, రజక్ వీధి, గొల్లపూడి, విజయవాడ, ఎపి - 521225.	ది. 04-10-2023 నాటికి బకాయి మొత్తం రూ. 17,40,877/-	**షెడ్యూల్-ఎ :** కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, గొల్లపూడి గ్రామం, గ్రామకంఠం, & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 539/1 వద్ద 55.16 చ॥గ॥ (46.12 చ॥మీటర్లు) విస్తీర్ణంలోని నివాస భూమి మరియు అందలి గల నివాస భవనం. **స్థలమునకు హద్దులు : తూర్పు :** బాదికోనాటి వెంకటరావు మరియు తిరుపతి రావు మొ॥ వారి ఆస్తి - 42 అ॥, **పడమర :** సి-షెడ్యూల్ కి చెందిన ఐటమ్ నెం. 1, 2, ఇ-షెడ్యూల్కి చెందిన ఐటమ్ నెం. 2 - 40.9 అ॥, **దక్షిణం :** గుల్లపల్లి వెంకయ్య మరియు ఇతరుల ఆస్తి - 12 అ॥, **ఉత్తరం :** మనుపూడి బాలయ్య గారి ఆస్తి - 12 అ॥.	28-09-2023
3	**1) శ్రీ బసవ శంకర్ దేవినేని** (అప్లికెంట్), ఎఫ్.నెం. 302, షిరిడి సాయి టవర్స్, కోరా పబ్లిక్ స్కూల్ ఎదురు, గొల్లపూడి, విజయవాడ, ఎపి - 521225. **2) శ్రీమతి సూర్య లక్ష్మి దేవినేని** (సహ అప్లికెంట్), ఎఫ్.నెం. 302, షిరిడి సాయి టవర్స్, కోరా పబ్లిక్ స్కూల్ ఎదురు, గొల్లపూడి, విజయవాడ, ఎపి - 521225.	ది. 04-10-2023 నాటికి బకాయి మొత్తం రూ. 21,10,640/-	**షెడ్యూల్-ఎ :** కృష్ణా జిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రి, కంచికచర్ల మండలం, గొట్టుముక్కల గ్రామం మరియు పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 78/3 వద్ద 302.5 చ॥గ॥లు (252.92 చ॥మీటర్లు) విస్తీర్ణంలోని స్థలము అందలి ఆర్.సి.సి. బిల్డింగ్. **స్థలమునకు హద్దులు : తూర్పు :** రోడ్డు, **పడమర :** వేముల అంజయ్య గారి ఆస్తి, **దక్షిణం :** షేక్ అబ్బాస్ అలీ గారి ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు.	28-09-2023
4	**1) శ్రీ ఒగ్గు రాజేష్** (అప్లికెంట్), 25-1-19/1, 3వ ఫ్లోర్, సి.ఎస్.ఆర్. రోడ్డు, సీతన్నపేట, గాంధీనగరం, విజయవాడ, ఎపి - 520003. **2) శ్రీమతి ఒగ్గు దీప్తి** (సహ అప్లికెంట్), 25-1-19/1, 3వ ఫ్లోర్, సి.ఎస్.ఆర్. రోడ్డు, సీతన్నపేట, గాంధీనగరం, విజయవాడ, ఎపి - 520003.	ది. 04-10-2023 నాటికి బకాయి మొత్తం రూ. 36,95,090/-	**షెడ్యూల్-ఎ :** కృష్ణా జిల్లా, విజయవాడ, నందమూరి నగర్, మున్సిపల్ వార్డు నెం. 16, ఆర్.ఎస్.నెం. 23/2 వద్ద అవిభక్త వాటా 39.96 చ॥గ॥లతో కలిపి మొత్తం 799.25 చ॥గ॥ల విస్తీర్ణంలో గల చందమామ ఎన్క్లేవ్ నందు రెండవ అంతస్తులో ప్లింత్ ఏరియా 788 చ॥అ॥, కామన్ ఏరియా 212 చ॥అ॥ మరియు స్కూటర్ & కార్ పార్కింగ్ 100 చ॥అ॥ విస్తీర్ణంలో ఫ్లాట్ నెం. 304. **ఫ్లాట్కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ & మెట్లు, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము, **స్థలమునకు హద్దులు : తూర్పు :** గులురు సుబ్రహ్మణ్య రాజు గారి ఆస్తి, **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు, **పడమర :** ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం :** సాగి పరమేశ్వరమ్మ గారి ఆస్తి.	28-09-2023
5	**1) గోబన్ మారుతి** (అప్లికెంట్), 41-14-356, రణధీర నగర్, కృష్ణలంక, విజయవాడ, ఎపి - 520013. **2) శ్రీమతి గోబన్ ధనుంజయ** (సహ అప్లికెంట్), 41-14-356, రణధీర నగర్, కృష్ణలంక, విజయవాడ, ఎపి - 520013.	ది. 04-10-2023 నాటికి బకాయి మొత్తం రూ. 17,29,838/-	**షెడ్యూల్-ఎ :** కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, కృష్ణలంక, మసీదు వీధి, రెవిన్యూ వార్డు నెం. 10, బ్లాక్ నెం. 10, ఎన్.టి.ఎస్. నెం. 333, పాత మున్సిపల్ వార్డు నెం. 30, కొత్త మున్సిపల్ వార్డు నెం. 29/2, కొత్త వార్డు నెం. 34, పాత అసెస్మెంట్ నెం. 27021, కొత్త అసెస్మెంట్ నెం. 234985, డి.నెం. 41-20/10-19 వద్ద 75.49 చ॥గ॥లు (63.119 చ॥మీటర్లు) స్థలము దానికి మూడు ఐటమ్స్ గా మార్చగా అందలి అవిభక్త వాటా 1/2 తో కలిపి 18 చ॥గ॥ల జాయింట్ పాసేజ్తో కలిపి ఉన్న గుడిసెతో సహా. **ఫస్ట్ ఐటమ్ : 57.25 చ॥గ॥ : తూర్పు :** 2వ ఐటమ్ జాయింట్ పాసేజ్, **దక్షిణం :** ఎల్. అనసూయమ్మ గారు విక్రయించిన ఆస్తి, **పడమర :** కొండపల్లి సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం :** ఆది గోపాలరావు గారి ఆస్తి, **రెండవ ఐటమ్ : 5.16 చ॥గ॥లు : తూర్పు :** ఎల్. దశరథ రామయ్య మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం :** ఎల్.అనసూయమ్మ గారు ఇతరులకు విక్రయించిన ఆస్తి, **పడమర :** 1వ ఐటమ్......., **ఉత్తరం :** 3వ జాయింట్ పాసేజ్, **మూడవ ఐటమ్ : 31.33 చ॥గ॥లు : తూర్పు :** 15 అ॥ వెడల్పు మసీద్ రోడ్డు, **దక్షిణం :** దశరథరామయ్య మరియు 2వ ఐటమ్ కి చెందిన ఆస్తి, **పడమర :** 1వ ఐటమ్ ...., **ఉత్తరం :** ఆదిగోపాలరావు గారి ఆస్తి.	28-09-2023

పైన పేర్కొన్న తేది నుండి చెల్లింపు తేది వరకు అంగీకరించిన కాంట్రాక్టు రేట్ల వద్ద మరింత వడ్డీతో చెల్లించాలి.
ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని కాంట్రాక్ట్ చేసిన రేటుతో చెల్లించాలని మీరు పిలుపునిచ్చారు. ఇది విఫలమైతే, పైన పేర్కొన్న భద్రతను అమలు చేయడానికి SARFAESI చట్టం ప్రకారం చర్యను ప్రారంభించడానికి పరిమితం చేయబడుతుంది. అంతేకాకుండా, సురక్షితమైన ఆస్తులను తిరిగి పొందడానికి వారికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి ఋణగ్రహీతలు / హామీదారుల దృష్టిని చట్టంలోని సెక్షన్ 13 (8) లోని నిబంధనలకు ఆహ్వానిస్తారు.

తేది : 06-10-2023, ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

బదిలీలు సరే.. రిలీవింగ్ ఎప్పుడు?

- పలు ప్రాంతాల్లో ఉత్తర్వులివ్వని కలెక్టర్లు
- బదిలీపై వెళ్లినా.. 3 నెలలుగా అందని వేతనాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు సమస్యల చట్రంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం అంతర్ జిల్లాలు, జిల్లాల్లో అంతర్గత బదిలీలు చేసినప్పటికీ అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ ఆయా జిల్లాల కలెక్టర్లు రిలీవింగ్ ఉత్తర్వులు ఇవ్వడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. బదిలీల ప్రక్రియ జూన్ 15తో పూర్తయినా, ఇప్పటికీ రిలీవింగ్ చేయకపోవడం వల్ల బదిలీ అయినప్పటికీ ఉపయోగం ఏమి ఉందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అన్నమయ్య, అల్లూరి సీతారామరాజు మన్యం, పాడేరు, చిత్తూరు జిల్లాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉన్నట్లు అధికారులు సైతం గుర్తించారు. ఈ విషయంపై ఉద్యోగుల తరపున సంఘాల ప్రతినిధులు ప్రభుత్వానికి వినతిపత్రాలిస్తున్నప్పటికీ రిలీవింగ్ చేయడం లేదని ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు వికలాంగులు, భార్యాభర్తలు, ఆరోగ్య సమస్యలు, ప్రత్యేక కారణాలు ఉన్న ఉద్యోగులను రిలీవ్ చేసినట్లు, జనరల్ ట్రాన్స్ఫర్ కోటాలో ఉన్నవారి విషయంలో బదిలీ అయిన ప్లేస్కు మరొక ఉద్యోగి ఎవరూ రాకపోతుండటంతో ఆయా జిల్లాల కలెక్టర్లు, రిలీవింగ్ ప్రక్రియకు సుముఖంగా లేకపోవడం వల్లే ఇలా జరుగుతోందనే వాదన వినబడుతోంది. మారుమూల ప్రాంతాల నుంచి మైదాన ప్రాంతాలకు బదిలీకి దరఖాస్తులు ఎక్కువ రాగా, ఆయా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లేందుకు సరిపడా దరఖాస్తులు రాకపోవడంతో కొన్ని సచివాలయాల్లో ఉద్యోగులు సరిపడా మిగిలే అవకాశాలు లేవని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. బదిలీల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఇకపై రిలీవింగ్ ప్రక్రియ నిలిపి వేసే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది.

జూన్ 15లోగా బదిలీలు అయిన వారికి అందరిలాగా వేతనాలు వస్తుండగా, జూన్ 15 తర్వాత బదిలీలు అయి, బదిలీ చేసిన ప్రదేశంలో జాయిన్ అయిన ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేతనాలు అందడం లేదని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. కటాఫ్ డేట్ అయిన తర్వాత అంటే బదిలీల ప్రక్రియ ముగిసి బ్యాన్ అమల్లోకి రావడంతో అటువంటి ఉద్యోగులకు సంబంధించిన వేతనాలు బిల్లులను ట్రెజరీల్లో ఆమోదించకుండా వాటిని వెనక్కి పంపుతున్నారని ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఆయా ఉద్యోగులకు అందరిలాగా వేతనాలు రావాలంటే జూన్ 15 తర్వాత బదిలీలైన వారికి వేతనాలివ్వాలని ప్రభుత్వం నుంచి ట్రెజరీలకు ఆదేశాలు అందితే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వేతనాలు అందని ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి నుంచి 1500 వరకు ఉన్నారు. అలాగే యాన్యువల్ ఇంక్రిమెంట్ అనేది రొటీన్ ప్రక్రియ అయినప్పటికీ, మండల స్థాయిలో ఎంపిడిఒలు, ఎస్ఆర్ మెయిన్టెన్ చేసే అధికారులు, డిడిఒలు సంతకాలు పెట్టకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు జమకావడం లేదని సచివాలయ ఉద్యోగులు వాపోతున్నారు. ప్రభుత్వం ఇందుకు సంబంధించి స్పష్టమైన ఉత్తర్వులిచ్చినప్పటికీ ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదనే వాదన ఉద్యోగుల్లో వినబడుతోంది.

TMB Tamilnad Mercantile Bank Ltd Be a step ahead in life
U65110TN1921PLC001908

తమిళనాడు మెర్కాంటైల్ బ్యాంక్ లిమిటెడ్
వినుకొండ శాఖ : డో.నం.23-194, 1వ అంతస్తు, పల్నాడు రోడ్డు, పల్నాడు జిల్లా, వినుకొండ, ఆంధ్రప్రదేశ్-522 647. ఫోన్ : 9177285567, 08646-273063, vinukonda@tmbank.in

డిమాండ్ నోటీసు
సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద

టు, రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1. నీలం సతీష్, ప్రొప్రైటర్. మెసెర్స్. సతీష్ ఎంటర్ప్రైజెస్, డో.నం.9-1-1, పల్నాడు రోడ్డు, ఎపిఎస్ఆర్టిసి బస్టాండ్ ఎదురు, వినుకొండ-522647. సంప్రదించాల్సిన నం.: 9866918889. 2. **శ్రీ.నీలం సతీష్, తండ్రి. శ్రీ.సుబ్బారావు,** డో.నం.4-209, ఎమ్పిపి స్కూల్, నూజెండ్ల, కంభంపాడు-522660. 3. **శ్రీమతి. నీలం మల్లేశ్వరి, భర్త. శ్రీ.నీలం సతీష్,** హౌ.నం.4-209, ఎమ్పిపి స్కూల్, నూజెండల్ల, కంభంపాడు-522660.

డియర్ సర్/మేడం,

సబ్జెక్ట్ : వినుకొండ శాఖ వద్ద శ్రీ. నీలం సతీష్, ప్రొప్రైటర్.మెసెర్స్.సతీష్ ఎంటర్ప్రైజెస్ ద్వారా ఎకౌంట్ నం.:308700050900083, 308700480100089 ద్వారా పొందిన రుణానికి సంబంధించి సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ తన **వినుకొండ శాఖ** ద్వారా షెడ్యూల్ ఎ లో పేర్కొన్న వివరాల ప్రకారం రుణగ్రహీత/రుణగ్రహీతలకు ఎప్పటికప్పుడు వివిధ క్రెడిట్ సౌకర్యాలను మంజూరు చేసింది. మీరు, రుణగ్రహీతలు పేర్కొన్న క్రెడిట్ సౌకర్యాలను తిరిగి చెల్లించే బాధ్యతతో క్రెడిట్ సౌకర్యాలను పొందారు మరియు బ్యాంకుకు అనుకూలంగా అవసరమైన రుణ పత్రాలను అమలు చేశారు మరియు ఛార్జీని సృష్టించారు.
ఇంకా రుణగ్రహీత(లు)/ హామీదారులు/తనఖాదారులు సెక్యూరిటీగా షెడ్యూల్ బి లో పూర్తిగా వివరించబడిన ఆస్తికి సంబంధించి టైటిల్ డీడ్లను డిపాజిట్ డిపాజిట్ చేయడం ద్వారా తనఖాని కూడా సృష్టించారు.
బ్యాలెన్స్ నిర్ధారణ లేఖలు మరియు పునరుద్ధరణ లేఖలు మరియు ఇతర భద్రతా పత్రాలను కూడా ఎప్పటికప్పుడు అమలు చేయడం ద్వారా ఎగువ రుణ ఖాతా/(లు)లోని బాధ్యతను మీరు సక్రమంగా అంగీకరించారు. అంతేకాకుండా రుణగ్రహీత/రుణగ్రహీతలు **శ్రీమతి. నీలం మల్లేశ్వరి, భర్త. శ్రీ.నీలం సతీష్** ద్వారా ప్రధాన రుణం మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించడంలో చేసిన డిఫాల్ట్కు పర్యవసానంగా నిల్ ద్వారా రుణ ఖాతా వ్యక్తిగతంగా హామీ ఇవ్వబడింది, ఎప్పటికప్పుడు జారీ చేయబడిన ఆస్తుల వర్గీకరణలకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ దిశలు/మార్గదర్శకాలు ఆదేశాల ప్రకారం 12.09.2023 నాటికి **నాన్-పెర్ఫార్మింగ్ ఆస్తులుగా (ఎన్పిఎ)** వర్గీకరించబడింది. మిమ్మల్ని పదే పదే అభ్యర్థనలు చేసినప్పటికీ, రుణగ్రహీతలు విఫలమయ్యారు మరియు చెప్పబడిన బకాయిలు/బాకీ ఉన్న బాధ్యతలను తిరిగి చెల్లించడంలో విస్మరించారు. మీరు, రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు ఈ నోటీసు ద్వారా సెక్షన్ 13(2) కింద బాధ్యతలను పూర్తిగా బ్యాంకుకు చెల్లించాలని మరియు కొంత మొత్తాన్ని **రూ.5,80,745.51/- (ఐదు లక్షల ఎనభై వేల ఏడు వందల నలభై ఐదు రూపాయల యాభై ఒక పైసలు మాత్రమే) (ఓడి-రూ.5,40,788.51+జిఇసిఎల్- రూ.39,957.00)** ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోపు బ్యాంకుకు తిరిగి చెల్లించాలని కోరుతున్నారు. మీరు యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మొదలైన వాటితో పాటు పైన పేర్కొన్న మొత్తంపై నెలవారీ విశ్రాంతితో సిసి-13.70 శాతం, టిఎల్ 9.25 శాతం భవిష్యత్ వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది.
సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద వివరించిన అన్ని లేదా ఏదైనా హక్కులను మరియు చట్టంలోని ఇతర వర్తించే నిబంధనల ప్రకారం, మీరు పైన పేర్కొన్న మొత్తాన్ని భవిష్యత్ వడ్డీతో పాటు అన్ని ఖర్చులు మరియు ఖర్చులతో చెల్లించడంలో విఫలమైతే, బ్యాంక్ అన్ని లేదా ఏదైనా హక్కులను అమలు చేస్తుంది.
పై చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, ఈ నోటీసు జారీ చేసిన తర్వాత, ఇక్కడ షెడ్యూల్లో ప్రత్యేకంగా పేర్కొన్న పైన సదరు ఆస్తులలో దేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకుండా మీరు, రుణగ్రహీతలు/హామీదారులు/ తనఖాదారులు నిరోధించబడ్డారు. బ్యాంక్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బదిలీ చేయడం బ్యాంక్ హక్కులను ప్రభావితం చేయదు మరియు అలాంటి బదిలీ ఏదైనా చెల్లదు.
రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(8).

భద్రపరచబడిన రుణదాత యొక్క బకాయిల మొత్తం, అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటుగా, పబ్లిక్ వేలం లేదా పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రీటీ నుండి బదిలీకి ఆహ్వానించే కొటేషన్లు లేదా టెండర్ ప్రకటన తేదీకి ముందు ఎప్పుడైనా సురక్షిత రుణదాతకు టెండర్ చేయబడుతుంది. సురక్షితమైన ఆస్తుల లీజు, కేటాయింపు లేదా అమ్మకం- 1) సురక్షిత ఆస్తి ఈ క్యూర్డ్ రుణదాత ద్వారా లీజు కేటాయింపు లేదా విక్రయం ద్వారా బదిలీ చేయబడదు మరియు 2) ఒకవేళ, ఈ సబ్-సెక్షన్ కింద అటువంటి మొత్తాన్ని టెండర్ చేయడానికి ముందు లీజుదారు అసైన్మెంట్ లేదా ఆస్తిని విక్రయించడం ద్వారా బదిలీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా చర్య తీసుకున్నట్లయితే, అటువంటి సెక్యూర్డ్ అసెట్స్ కేటాయింపు లేదా అమ్మకం లీజు పద్ధతిలో బదిలీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ తదుపరి చర్య తీసుకోరు.
చట్టంలోని ఏదైనా ఇతర వర్తించే నిబంధనల ప్రకారం అవసరమని భావించే ఇతర చర్యలను లేదా చట్టపరమైన చర్యలను ప్రారంభించే బ్యాంక్ హక్కుకు పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడింది.

షెడ్యూల్-ఎ

క్ర. సం.	ఎకౌంట్ నం.తో సౌకర్యం యొక్క స్వభావం	మంజూరు చేయబడిన పరిమితి మొత్తం	లోన్ డాక్యుమెంట్ల అమలు తేదీ/చివరి రెన్యువల్	12.09.2023 నాటికి బకాయి మొత్తం (రూ.)
1	ఓవర్ డ్రాఫ్ట్ 308700050900083	Rs. 5,30,000/-	28-03-2022	Rs.5,40,788.51
2	టర్మ్ లోన్ (జిఇసిఎల్) 308700480100089	Rs. 1,06,000/-	16-06-2020	Rs.39,957.00
			మొత్తం	Rs. 5,80,745.51

షెడ్యూల్-బి

పల్నాడు జిల్లా, వినుకొండ మున్సిపాలిటీ, నిమ్మలబావి బజార్, బ్లాక్ నం.11, డో.నం.11-198/2 కు పశ్చిమం, ఎస్వై.నం.390/1బి వద్ద ఉన్న శ్రీమతి. **నీలం మల్లేశ్వరి, భర్త. ఎన్.సతీష్** పేరు మీద ఉన్న తనఖాకు సమానమైన పొడిగింపు పై రెసిడెన్షియల్ స్థలం విస్తీర్ణం 91.3 చ.గ.లు. లేదా 1.88 సెంట్లు. సరిహద్దులు : **తూర్పు:** కొల్లి వెంకటేశ్వర్లు మొదలైనవారి ఇల్లు, **దక్షిణం:** ఓబులాపురం సత్యనారాయణ మొదలైనవారి సైట్, **పడమర:** ఎంగల సుబ్బయ్య సుబ్బయాస్ సైట్, **ఉత్తరం:** నిమ్మలబావి వైపు సిమెంటు రోడ్డు.

తేది : 06.10.2023
ప్రదేశం : వినుకొండ
సం/- అధీకృత అధికారి, తమిళనాడు మెర్కాంటైల్ బ్యాంక్ లిమిటెడ్. హైదరాబాద్ రీజియన్ (వినుకొండ శాఖ కొరకు)

సంపాదకీయం


సంపద కేంద్రీకరణ

భారత్‌లో కనీసం రూ.8 వేల కోట్ల పైబడి సంపద కలిగివున్నవారి సంఖ్య 169కి పెరిగినట్లు అమెరికా మ్యాగజైన్ ఫోర్బ్స్ గురువారం నాడు వెల్లడించింది. గతేడాది 166 మంది బిలియనీర్లు ఉండగా వారి సరసన మరో ముగ్గురు చేరారు. ప్రపంచం ఆర్థిక సంక్షోభాలతో సతమతమవుతున్న సమయంలో ముంచుకొచ్చిన కోవిడ్ విపత్తు ప్రజలను కష్టాల కడలిలోకి నెట్టేసింది. ఆకాశమే హద్దుగా పెరిగిపోతున్న ధరాఘాతాలకు బలైపోయి ప్రజల ఆదాయాలు అంతకంతకూ క్షీణించిపోతుంటే కుబేరుల సంపదతో పాటు సంఖ్య కూడా పెరగడం అసమానతల తీవ్రతకు అద్దం పడుతోంది. చమురు, టెలికాం వంటి పరిశ్రమల్లోనే కాకుండా చిల్లర వ్యాపారాలను సైతం ఛిద్రం చేసి సర్వం తానే విక్రయించి లాభాలను టోకుగా ఆర్జిస్తున్న రిలయన్స్ గ్రూపు అధినేత ఈ ఏడాది ఫోర్బ్స్ జాబితాలో రూ.ఏడున్నర లక్షల కోట్ల సంపదతో దేశంలో అగ్రస్థానంలోనూ, ప్రపంచంలో 11వ స్థానంలోనూ నిలిచారు. ఆ తర్వాత స్థానంలో బిజెపికి ఆప్తుడైన గౌతం అదానీ రూ.నాలుగున్నర లక్షల కోట్ల సంపదతో ప్రపంచ ర్యాంకింగ్‌లో 23వ స్థానాన్ని దక్కించుకున్నారు. అదానీ గ్రూపు సంస్థల అక్రమాలను హిండెన్‌బర్గ్ నివేదిక బహిర్గతం చేసిన నేపథ్యంలో ఆయన సంపద క్షీణించినట్లు కనపడినా..ఇప్పటికీ దేశ సంపన్నుల జాబితాలో ఆయనదే రెండోస్థానం. టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్ 240.7 బిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే అగ్రగామిగా రికార్డుకెక్కారు. ఫోర్బ్స్ సంపన్నుల జాబితాల్లో చోటు దక్కించుకోవడమంటే ఆ మేరకు ప్రజల సంపదను దోపిడి చేయడమేనన్న ప్రగతిశీల ఆర్థిక వేత్తల విశ్లేషణలు అర్థమంతమైనవి. కోవిడ్ లాంటి విపత్తు సమయంలోనూ శతాధిక కోట్లు ఆర్జిస్తున్నవారి సంపద పెరిగిపోతుండటమే దీనికి నిదర్శనం. ఒకే సమయంలో పేదలు ధరా భారాలతో, కష్టాల కడగండ్లతో కకావికలమవుతుంటే సంపన్నుల ఆస్తులు మాత్రం కొండల్లా పేరుకుపోవడానికి కారణం పాలకులు అమల్జేస్తున్న వినాశకర విధానాలే.

మనదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆర్థిక అసమానతలు గతంలో కంటే మరింతగా పెరుగుతూ వస్తున్న సంగతి విదితమే. నింగి, నేలా తేడా లేకుండా సర్వ సంపదలనూ కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతుండటంతో కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో సంపద కేంద్రీకృతమవుతోంది. భారతదేశ మొత్తం సంపదలో 40 శాతం కంటే అధిక సంపద కేవలం 1 శాతం జనాభాకు సమానమైన కుబేరుల ఇళ్లలో మూలుగుతోందని ఈ ఏడాది ప్రారంభంలోనే ఆక్స్‌ఫామ్ సంస్థ నివేదించింది. ఈ శతకోటీశ్వర్లు కంటే వస్తువులు, సేవల కోసం పేద ప్రజలే అధికమొత్తంలో పన్నులు చెల్లిస్తున్నారని ఆ సంస్థ కుండబద్దలు కొట్టింది. పేదరికంలోని 50 శాతం మంది దగ్గర కలిపి..మొత్తం సంపదలో కేవలం 3 శాతమే ఉందంటే అసమానతల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

దేశంలో శతాధిక కోటీశ్వరుల్లో మొదటి 10 మంది సంపదపై 5 శాతం, లేదా తొలి వంద మంది కుబేరుల సంపదపై 2.5 శాతం పన్ను విధించడం ద్వారా ఆ మొత్తంతో దేశంలో విద్యకు దూరమైన పిల్లలందరినీ తిరిగి పాఠశాలలకు పంపవచ్చునని ఆర్థిక వేత్తలు విశ్లేషిస్తున్నా..ఆ ఘోషలేవీ కేంద్ర ప్రభుత్వానికి చెవికెక్కడం లేదు. దేశంలోని కుబేరులపై కనీసం ఒకసారైనా కేవలం 2 శాతం పన్ను విధిస్తే..దాని వల్ల మూడేళ్ల పాటు దేశంలో పోషకాహారలోపం లేకుండా చేయడానికి అవసరమైన నిధులు సమకూరుతాయి. కార్పొరేట్ దిగ్గజాల అడుగులకు మడుగులొత్తుతూ వారి సేవలో పునీతమౌతున్న మోడీ సర్కార్‌కు ఈ సోయి లేకపోయింది. కుబేరులు ఎన్నికల బాండ్ల ద్వారా కుమ్మరిస్తున్న సొమ్ముతో ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను కూల్చివేయడం, లేదా వేధింపులకు గురి చేయడం, ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడటం ద్వారా బిజెపి ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తోంది. ప్రజా వ్యతిరేక విధానాలను అమల్జేస్తున్న బిజెపిని, దానికి వంతపాడుతున్న పార్టీలను నిలదీసేందుకు ప్రజల దృష్టిని జాతి, మత విభేదాల వైపు కాకుండా దేశాభివృద్ధికి అవలంబించాల్సిన ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాల వైపు మళ్లించాల్సిన అవసరముంది.

మహనీయుల మాట



సామాజిక బాధ్యత బరువనుకుంటే
ఉద్యమాలు మనకెందుకులే అనుకుంటే
బానిసగా బతికేందుకు సిద్ధపడాలి.
- చేగువేరా

విశ్లేషణ

రైల్వేల ప్రైవేటీకరణ ఎవరి కోసం?




వి.ఉమామహేశ్వరరావు

సెప్టెంబర్ 24న దేశంలో 11 రాష్ట్రాలను కలుపుతూ తొమ్మిది "వందే భారత్" రైళ్లను ప్రధాని మోడీ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. అందులో మన రాష్ట్రంలో విజయవాడ-చెన్నై మధ్య ఒక రైలుండటం సంతోషం. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ రైల్వేల ఆధునీకరణకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రైల్వేల్ని ఆధునీకరించాల్సిందే. తక్కువ సమయంలో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రజలకు అందిస్తానంటే ఎవరు వద్దంటారు!? మరి వందేభారత్ రైలులో అన్ రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్లు ఎన్ని? మధ్యతరగతి ప్రయాణించే స్లీపర్ కోచ్‌లు ఎన్ని? ఒక్కటీ లేదు. ఎవరి కోసమీ "వందే భారత్"లు? డబ్బు పెట్టి ప్రయాణించగలిగే వారి కోసమా? పేద, మధ్యతరగతి వారి కోసమా? భారత రైల్వేల ప్రధానోద్దేశానికే తూట్లు పొడవడం తప్ప మరోటి కానే కాదు.

సామాన్య మధ్యతరగతి వారికి కూడా అందుబాటులో ఉండే ధరల్లో, సౌకర్యవంతంగా "గరీబ్ రథ్" లాంటి రైళ్లను నడిపితే కొంతలో కొంతైనా ప్రయోజనమేగదా! వందేభారత్‌లో విజయవాడ-చెన్నై టిక్కెట్టు చార్జి రూ.1,185. ఎగ్జిక్యూటివ్‌లో అయితే రూ. 2,140. మరి పినాకిని ఎక్స్‌ప్రెస్ ఏసీ చైర్ కారుకు రూ.625, ఆర్డినరీ సీట్‌లో రూ.180. సామాన్య, మధ్యతరగతి ప్రయాణించేలా పినాకినిలో ధరలుంటే వందే భారత్‌లో ప్రయాణం ఉన్నత శ్రేణిలో ఉన్న వారికే వీలవుతుందనేది వాస్తవం.

ఆధునీకరణ బాధ్యత లోపం ఎవరిది?

ఈ సంవత్సరం జూన్ 2న ఒడిశాలోని బాలాసోర్ రైలు దుర్ఘటన 3 దశాబ్దాల తర్వాత జరిగిన అత్యంత ఘోరమైన ప్రమాదం. 300 మంది అమాయక ప్రయాణికులు చనిపోయారు. 2 వేల మంది గాయపడ్డారు. ఎవరు దీనికి బాధ్యులు? రైల్వేల ఆధునీకరణకు నిధులివ్వని కేంద్ర ప్రభుత్వం కాదా?

ఈ తొమ్మిదేళ్లలో రైలు ప్రయాణించే దూరం 125 శాతం, ప్రయాణికుల సంఖ్య 146 శాతం పెరిగింది. రైల్వే వేగం పెరిగింది. కానీ కార్మిక-ఉద్యోగుల సంఖ్య తదనుగుణంగా పెరగకపోగా 20 లక్షల నుండి 12.50 లక్షలకు తగ్గింది. సిబ్బందిపై పని భారం పెరిగింది. రైళ్ల వేగానికి అనుగుణంగా ట్రాక్స్ ఆధునీకరణ జరగలేదు. రైల్వే ట్రాక్‌ల నిర్వహణ కోసం 1990లోనే 4 లక్షల మంది సిబ్బంది ఉంటే...రైళ్ల సంఖ్య, వేగం పెరిగిన నేటి పరిస్థితిలో సిబ్బందిని 2 లక్షలకే కుదించారు. సిబ్బందిని పెంచక పోగా కుదింపు ప్రజా భద్రతకా? ప్రమాదాలు పెరగడానికా? రైల్వేల భద్రత కోసం ఏర్పరచిన "రాష్ట్రీయ రైల్ సంరక్షణ కోష్" (ఆర్.ఆర్.ఎస్.కె)కు ప్రతి ఏటా రూ.20 వేల కోట్లు ఖర్చు చేయాల్సి వుండగా భద్రతకు మోడీ ఇచ్చింది ఈ ఆరు సంవత్సరాల్లో రూ.3,300 కోట్లే. రైలు ప్రమాదాలు జరగకుండా రైలింజన్‌కు అమర్చే భద్రతా యంత్రం 'కవచ్'ను 2022 మార్చి నాటికి 65 ఇంజన్లకు మాత్రమే అమర్చారు. అంటే మోడీ గారి ఆధునీకరణ ఉవాచ నిజమేనా? ప్రజల్ని మభ్య పెట్టడానికి తప్ప!

మోడీ హయాంలో రైల్ యాక్సిడెంట్లు పెరుగుతున్నాయి. 2021-2022 సంవత్సరంలో 22 జరిగితే, 2022-23లో 48 జరిగాయి. లెవెల్ క్రాసింగులు, సిగ్నల్ పాయింట్లు, ట్రాక్ నిర్వహణ, రైల్వే బ్రిడ్జీల ఆధునీకరణ, సిబ్బంది పెంపు మొదలైన భద్రతా చర్యలకు ప్రాధాన్యత ఏది? పైగా ఆధునీకరణ కోసం నిధులు కావాలంటే ప్రైవేటీకరణే శరణ్యమని మోడీ సెలవిస్తున్నారు. 2014 నుండి 2023 వరకూ ఎంత మంది ప్రైవేట్ వ్యక్తులు ఎన్ని వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు రైల్వేలో పెట్టారో కేంద్రం చెప్పగలదా?!

సామాజిక బాధ్యతలో భారత రైల్వే

రైల్వేల స్థాపనలో ప్రధానోద్దేశం చౌకగా రవాణా, ఎక్కువ సౌకర్యం, భద్రత, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, వ్యాపారాభివృద్ధి, ఆస్తుల పునర్నిర్మాణం, తక్కువ కాలుష్యం, సమర్థవంతమైన-భద్రతా సేవలందించడం. ఈ లక్ష్యాలను ప్రైవేటు వ్యక్తులు ఆరు నూరైనా ఇవ్వలేరు. ప్రైవేటు సంస్థల ప్రధాన ధ్యేయం లాభార్జనే తప్ప సమగ్ర ప్రజా సేవా దృక్పథం ఉండదుగాక ఉండదు. 2020-21లో రైల్వేల రవాణా 124 కోట్ల టన్నులు (జాతీయ సరుకు రవాణాలో ఇది 30 శాతం). ప్రయాణీకుల సంఖ్య 808.60 కోట్లు. అంటే రోజుకు 2.50 కోట్ల మంది. రైల్వేకున్న భూమి 11 లక్షల ఎకరాలు. అందులో 2 లక్షల ఎకరాలు ఖాళీ స్థలాలు. వీటి విలువ పాత పుస్తక విలువ ప్రకారమే రూ.7 లక్షల కోట్లు. అంటే ప్రస్తుత ధరతో పోలిస్తే 10 రెట్లు ఎక్కువ ఉంటుంది. ఇంత విస్తారమైన సంపదపై కార్పొరేట్ల డేగ కన్ను పడింది. ఆ తోడేళ్లకు రైల్వేను బలివ్వడానికి మోడీ ప్రభుత్వం సిద్ధపడిందని చాలా స్పష్టంగా తెలుస్తోంది. రైల్వే ప్రయాణీకులకు రూ.100 టికెట్టుపై రూ.47 సబ్సిడీ ఇస్తున్నది. సరుకు రవాణా-ప్రైవేటు రవాణా కన్నా 60 శాతం తక్కువ. అంటే రైల్వేలో ప్రయాణ-వస్తు రవాణా అత్యంత చౌక అన్నమాట. ఇదికాక వృద్ధులు, వికలాంగులు, రోగులు, విద్యార్థులు, క్రీడాకారులు, రైతులు, మహిళలు, కళాకారులకు సీజనల్ టిక్కెట్ల ద్వారా, రాయితీలివ్వడమేకాక ఆఖరికి ప్రజా ప్రతినిధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంది.

రైల్వేలో 2019-20 లెక్కల ప్రకారం 2.60 లక్షల మంది దళితులు, 98 వేల మంది ఎస్టీ పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. తద్వారా సామాజిక న్యాయానికి రైల్వే కట్టుబడి కృషి చేస్తున్నది. ఈ సామాజిక బాధ్యతని ప్రైవేట్ సంస్థలు వహించగలవా? వృద్ధులు తదితరులకిచ్చే రాయితీలను ప్రైవేటువారి కోసమే కరోనా వంకతో రద్దు చేశారు మోడీ. మన ఎక్స్‌ప్రెస్ రైలు చార్జీలకు, వందేభారత్ రైలు ఛార్జీలు ఇతర ఏసీ ప్రయాణాల ధరలతో పోలిస్తే 2-3 రెట్లు ఎక్కువగా ఉన్నాయి. ఈ భారం ప్రజలేగా మోయాల్సింది!

నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ (ఎన్ఎంపి)

సామాజిక సేవా దృక్పథంతో పని చేస్తున్న రైల్వేలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడానికి సుతరామూ సిద్ధపడటం లేదు. కానీ ప్రైవేటు వ్యక్తులు పెట్టుబడులు లేదా రైల్వే ఆస్తులు మార్కెట్ రేటుకు కొనుగోలు చేయలేరని సులువైన విధానాన్ని అమలు జరుపుతున్నది. 2031 నాటికి మౌలిక వసతుల కోసం ఆదాయం సమకూర్చుకోవడానికి మొత్తం 8 రైల్వే యంత్రాలు, పరికరాలు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలను, 50 శాతం స్టేషన్లని, 68 వేల కిలోమీటర్ల ట్రాక్‌ని, 500 ప్రయాణీకుల రైళ్లను 12 క్లస్టర్ల ద్వారానూ, 300 గూడ్స్ షెడ్లను మోనిటైజేషన్ పేరుతో 35 నుండి 99 సంవత్సరాలకు దేశ, విదేశీ సంస్థలకు కేవలం నామమాత్రపు లీజుకివ్వడానికి పూనుకుంది. ఈ కార్పొరేట్లు పెట్టుబడి ఖర్చులివ్వరు. వారికి వచ్చే ఆదాయంలో వాటా మాత్రం అసలే ఇవ్వరు. ప్రయాణీకుల టిక్కెట్టు చార్జీలు, సరుకు రవాణా చార్జీల్ని వారి ఇష్టం వచ్చినట్లు నిర్ణయించుకోవచ్చు. అంటే రైల్వే సొమ్మేమో భారతీయులది. సోకు కార్పొరేట్లదన్నమాట. వీరు చౌకగా టికెట్ ధరలు నిర్ణయిస్తారా? దేశ ప్రజలకు చౌకగా, లాభదాయకంగా రైల్వేలను నడుపుతారా? భారత్ ప్రజలు, రైల్వే ఉద్యోగులు తీవ్రంగా ఆలోచించాలి. ప్రయాణ భద్రత ఇక ఎండమావే. ఇప్పటికే వందేభారత్ రైలు వెళ్లిన గంట వరకూ భారత్ రైళ్లు నడపడానికి వీల్లేదనే ఆంక్ష. ఇది ప్రైవేటు కాంక్షే తప్ప ప్రజా సౌకర్యం కోసం కాదని ఇట్టే అర్థమవుతోంది.

ప్రైవేట్ కంపెనీలకు రైల్వేలను అప్పజెప్పిన ఇంగ్లాండ్, అర్జంటీనా తదితర దేశాల అనుభవం చూస్తే... చార్జీలు 2-3 రెట్లు పెంచారు. సకాలంలో రైళ్లు నడవలేదు. యాక్సిడెంట్లు పెరిగాయి. లాభసాటిగా లేని అనేక స్టేషన్లు మూతపడ్డాయి. వివేక్ దేబ్రాయ్ సిఫార్సు ప్రకారం 50 శాతం కూడా ఆదాయం రాని స్టేషన్లు మూసేస్తారు. రాబోయే కాలంలో గ్రామీణ ప్రాంత రైల్వే స్టేషన్లు ఖాయంగా మూతపడతాయి. ఆ ప్రజలకు రైలు రవాణా ఇక అందుబాటులో ఉండదు.

> ★ **2031 నాటికి మౌలిక వసతుల కోసం ఆదాయం సమకూర్చుకోవడానికి మొత్తం 8 రైల్వే యంత్రాలు, పరికరాలు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలను, 50 శాతం స్టేషన్లను, 68 వేల కిలోమీటర్ల ట్రాక్‌ని, 500 ప్రయాణీకుల రైళ్లను 12 క్లస్టర్ల ద్వారానూ, 300 గూడ్స్ షెడ్లను మోనిటైజేషన్ పేరుతో 35 నుండి 99 సంవత్సరాలకు దేశ, విదేశీ సంస్థలకు కేవలం నామమాత్రపు లీజుకివ్వడానికి పూనుకుంది. ఈ కార్పొరేట్లు పెట్టుబడి ఖర్చులివ్వరు. వారికి వచ్చే ఆదాయంలో వాటా అసలే ఇవ్వరు. ప్రయాణీకుల టిక్కెట్టు చార్జీలు, సరుకు రవాణా చార్జీల్ని వారి ఇష్టం వచ్చినట్లు నిర్ణయించుకోవచ్చు. అంటే రైల్వే సొమ్మేమో భారతీయులది. సోకు కార్పొరేట్లదన్నమాట.**

ఖర్చు, కార్పొరేట్ లాభాలు కలుపుకొని చార్జీలు నిర్ణయించాలని సిఫార్సు చేసింది. ఇది దేశ ప్రజల ప్రయోజనాల కన్నా కార్పొరేట్ల లాభాలు, ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వడమే.

ఒకటి, రెండు ఉదాహరణలను పరిశీలిస్తే.. వందే భారత్ రైలు చార్జీలను, ఇతర ఎక్స్‌ప్రెస్ ఏసీ కోచ్‌లో రైలు చార్జీలకు తేడా రెండు, మూడింతలుంది. వందేభారత్ రైలు ఇంజిన్లను బీహార్‌లోని మధేపురా రైల్వే కర్మాగారం రూ. 11.5 కోట్లకు నిర్మిస్తే అదే సాంకేతిక పరిజ్ఞానంతో జర్మనీ సీమెన్స్ కంపెనీ నుండి రూ. 20 కోట్ల ఖరీదుకు కేంద్ర ప్రభుత్వం కొనడానికి ఒప్పందం చేసుకుందంటే లాభం ఎవరికి? నష్టం మాత్రం ప్రజలకు. వందేభారత్ కోచ్‌లను 18 మాసాల్లో చెన్నై ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ 2018 లోనే 160 కి.మీ వేగంతో ప్రయాణించే దానిని "ట్రైన్ 18" పేరున రూ. 98 కోట్లకు తయారు చేసింది. మోడ్రన్ కోచ్ ఫ్యాక్టరీ యు.పి.లో రాయబరేలీలో 1000 ఎల్‌హెచ్‌బి కోచ్‌లు తయారుచేసే సామర్థ్యం ఉంటే దానిలో 150 కన్నా ఎక్కువ ఉత్పత్తి చెయ్యరాదని రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీజేసిందంటే మోడీ గారి 'మేకిన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్'లకు అర్థం ఏమిటి? రూ. 40 వేల కోట్ల కాంట్రాక్ట్ అమెరికా కంపెనీ జనరల్ మోటార్స్‌కి మోడీ డీజిల్ ఇంజిన్ల తయారీ ఆర్డర్‌కి ఒప్పందం చేసుకున్నారు. కానీ ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి లోని డీజిల్ లోకోమోటివ్ వర్క్‌షాపు రూ. 20 వేల కోట్లకే తయారు చేయగలదని రైల్వే బోర్డు సభ్యుడు ఆచార్య చెప్పారంటే...మోడీ గారికున్న 56 అంగుళాల ఛాతీ భారత ప్రజల ప్రయోజనాల కోసమా? విదేశీ కంపెనీలకు భారత ప్రజల సంపదని ధారాదత్తం చేయడానికా?

అందుకే రైల్వేల ప్రైవేటీకరణ, మోనిటైజేషన్ దేశ ప్రయోజనాల కోసం కాదు. దేశ ప్రజల సంపదని కార్పొరేట్లకు దోచిపెట్టడానికే! ఇది ఒక్క రైల్వేలోనే కాదు. మన రాష్ట్రంలోని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీగానీ, పబ్లిక్ సెక్టార్లుగానీ భూగర్భ ఖనిజ సంపద నుండి అంతరిక్ష స్పెక్ట్రం వరకూ కార్పొరేట్లకు కట్టబెట్టడమే మోడీ ప్రభుత్వ లక్ష్యం. దీనిని అడ్డుకోవాలంటే....కార్పొరేట్ల కొమ్ము కాస్తున్న ఈ ప్రభుత్వాన్ని వెనువెంటనే సాగనంపడమే భారత ప్రజల ముందున్న తక్షణ మార్గం. లేకుంటే దేశ ప్రజల బతుకులు బుగ్గిపాలవ్వడం ఖాయం. తస్మాత్ జాగ్రత్త.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

కత్తిరింపులు



మీడియా - ఎమర్జెన్సీ

ప్రజాస్వామ్యాన్ని దాని జీవనాధారమైన భావ ప్రకటనా స్వేచ్ఛ, పౌర హక్కులు, ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కడం మోడీ పాలనలో కొత్తేమీ కాదు. భారత దేశాన్ని హిందుత్వ-ఫాసిస్ట్ నియంతృత్వం లోకి వేగంగా లాగడం, దానిని వ్యతిరేకించే వారిని అణిచి వేయడం నిరంతర ఎత్తుగడగా వుంది. మంగళవారం ఢిల్లీలో వెలుగు చూసిన ఘటనలే ఇందుకు తాజా ఉదాహరణ. ఢిల్లీ పోలీసులు సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అధికారిక నివాసం, ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ 'న్యూస్ క్లిక్' కార్యాలయం, జర్నలిస్టుల ఇళ్లపై దాడులు చేసి జర్నలిస్టుల ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, కెమెరాలను స్వాధీనం చేసుకున్నారు. సీనియర్ జర్నలిస్టులను కూడా అరెస్టు చేశారు.

ప్రభుత్వ ఫాసిస్టు ఎత్తుగడలను ఎదిరించి మానవ హక్కుల కోసం పోరాడిన అనేక మందిని...మోడీ పాలనలో తప్పుడు కేసులు బనాయించి, దేశద్రోహ నేరారోపణలు చేసి జైలుకు పంపారు. ఆదివాసీల్లో మానవ హక్కుల కార్యకర్త స్టాన్‌స్వామి నుంచి, కర్ణాటకకు చెందిన పర్యావరణ కార్యకర్త దిశా రవి, మలయాళీ జర్నలిస్టు సిద్ధిక్ కప్పన్ తదితరులు ఈ జాబితాలో వున్నారు. బిజెపి ప్రభుత్వ విమర్శకులను దేశద్రోహులుగా చిత్రీకరించి జైలుకు పంపడం పరిపాటిగా వుంది. చారిత్రాత్మక రైతాంగ సమ్మెకు మద్దతు ఇచ్చినందుకు దిశా రవిని అరెస్టు చేశారు. 'రైతుల సమ్మె కవర్ చేయబడిందా?' అనేది 'న్యూస్ క్లిక్' జర్నలిస్టులకు వేసిన ఒక కీలకమైన ప్రశ్న.

ఢిల్లీలో జరిగిన తాజా అరెస్టులు పైన పేర్కొన్న సంఘటనలకు కొనసాగింపుగా చోటుచేసుకున్నవే. దేశంలో స్వేచ్ఛాయుత మీడియా కార్యకలాపాలను లేకుండా చేసేందుకు ఈ విధమైన ఉగ్రవాదానికి తెరలేపారు. ఇది భారతదేశంలోని మీడియా స్వేచ్ఛ యొక్క వాస్తవ స్థితిని వెల్లడిస్తుంది. ఎమర్జెన్సీ కంటే దారుణమైన పరిస్థితి. స్వతంత్ర మీడియాను భయపెట్టడమే దీని లక్ష్యం. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం, నేరుగా హోంమంత్రి అమిత్ షా నియంత్రణలో ఉంది. న్యూస్ క్లిక్‌కు సంబంధించిన దాదాపు 30 చోట్ల దాడులు నిర్వహించింది. చైనా నుంచి నిధులు అందుతున్నాయని ఆ సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గతంలో దాడులు చేసింది. దీంతో పాటు 'చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం' (యుఎపిఎ-ఉపా) లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దానికి కొనసాగింపుగానే ప్రస్తుత దాడి అంటున్నారు. కానీ, వారు చేసిన నేరం ఏమిటో? ఏ అంశాల మీద దర్యాప్తు చేస్తారో? స్పష్టంగా తెలియలేదు. సిపిఎం ప్రధాన కార్యదర్శి హోదాలో కేంద్రం కేటాయించిన కానింగ్ రోడ్డులోని సీతారాం ఏచూరి అధికారిక నివాసంపైనా దాడి జరిగింది. కిసాన్‌సభ, వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయాలు ఇక్కడ పనిచేస్తున్నాయి. జాతీయ పార్టీల ముఖ్య కార్యకర్తలకు ఇళ్లు కేటాయిస్తారు. ఏచూరి ఇంటిపై జరిగిన దాడి కూడా న్యూస్ క్లిక్‌కి సంబంధించినది. న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ, జర్నలిస్టులు అభిసార్ శర్మ, ఎ. చక్రవర్తి, భాషా సింగ్, సుమేధాపాల్, అరిత్రి దాస్‌ల ఇళ్లపై పోలీసులు దాడులు చేశారు. ఇంత మంది జర్నలిస్టుల నివాసాలు, కార్యాలయాల్లోకి చొరబడి కనపడినవన్నీ ఎత్తుకెళ్లడం ఇదే తొలిసారి.

కార్పొరేట్ మీడియా మోడీ విధానాలకు పెద్దపీట వేసింది. సూత్రప్రాయంగా, నిజాయితీగా వ్యవహరించే వారు స్వతంత్రంగా పని చేయలేని పరిస్థితి. బిజెపిపై విమర్శలు గుప్పించిన 'ది టెలిగ్రాఫ్' వార్తాపత్రిక ఎడిటర్-ఇన్-చీఫ్ ఆర్.రాజగోపాల్ మరుసటి రోజు ఆ పదవి నుండి తొలగించబడ్డారు. నిజాయితీపరులైన జర్నలిస్టులు తప్పుడు కేసులు, అరెస్టులు, బెదిరింపులను ఎదుర్కొంటున్నారు. మోడీ పాలనలో గౌరీ లంకేష్ లాంటి వారు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రాథమిక హక్కులలో అంతర్భాగంగా, రాజ్యాంగం హామీ ఇచ్చిన పత్రికా స్వేచ్ఛ పూర్తిగా ప్రమాదంలో పడింది. పత్రికా స్వేచ్ఛ విషయంలో 180 దేశాలలో భారతదేశం 161వ స్థానంలో ఉందన్న విషయాన్ని మనం గుర్తుంచు కోవాలి. తీవ్ర సవాళ్ల మధ్య కూడా వాస్తవాలను వెల్లడి చేస్తూ ముందుకు సాగుతున్న నిజమైన జర్నలిస్టులు, మీడియా వ్యక్తులు మన మధ్య ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి పోరాడే వారు కార్పొరేట్ మీడియా తప్పుడు పోకడల కారణంగా ప్రమాదంలో పడుతున్నారు. మోడీ ప్రభుత్వం ఇటువంటి స్వతంత్ర పత్రికా కార్యకలాపాలను సహించదని ఢిల్లీలో 'న్యూస్ క్లిక్‌'పై జరిగిన సామూహిక దాడి స్పష్టం చేస్తోంది. మోడీ, మిత్ర బృందం ప్రజాస్వామ్యాన్ని ఎంతగానో ద్వేషిస్తున్నారనడానికి నిదర్శనమే ఈ అరెస్టులు.

('దేశాభిమాని' సంపాదకీయం)

సందర్భం

సైన్స్‌కు, సమాజానికి స్వామినాథన్ జీవితం అంకితం

ప్రొ॥ వెంకటేష్ ఆత్రేయ



> **వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరకు (ఎం.ఎస్.పి) సంబంధించి, స్వామినాథన్ అధ్యక్షతన ఏర్పాటైన 'నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్' చేసిన ముఖ్యమైన సిఫార్సుల చుట్టూనే 2005 నుండి ఒక బహిరంగ చర్చ నడుస్తోంది. కనీస మద్దతు ధరపై స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయాలని...ఐదు వందలకు పైగా రైతు సంఘాల భాగస్వామ్యంతో ఏర్పడిన 'సంయుక్త కిసాన్ మోర్చా' నాయకత్వాన నడిచిన చారిత్రాత్మక రైతు ఉద్యమం డిమాండ్ చేసింది. వారి ప్రధానమైన డిమాండ్లలో ఎం.ఎస్.పి కూడా ఒకటి. నేడు, స్వామినాథన్ రూపొందించిన కనీస మద్దతు ధర ఫార్ములా, దేశ వ్యాప్తంగా లక్షలాది మంది రైతుల వద్దకు చేరి, వారి కుటుంబాల్లో ప్రతిధ్వనిస్తున్నది.**

తొంభై ఎనిమిదేళ్ళ ఎం.ఎస్.స్వామినాథన్ మరణం వేలాదిమంది సాధారణ ప్రజల దు:ఖానికి దారితీసింది. వారిలో ఎక్కువమంది గ్రామీణ భారతదేశంలో వ్యవసాయ పంటలు, పశుపోషణ, అటవీ సంపద, మత్స్య సంపద సృష్టిలో నిమగ్నమై ఉన్న పేదలే. శోక సంద్రంలో మునిగిన పేదలలో మహిళలే అధిక శాతంగా ఉన్నారు. శాస్త్ర, విజ్ఞాన, మేధో రంగాలకు చెందిన అనేక మంది ఆయన లేని లోటును పూడ్చలేని నష్టంగా భావిస్తున్నారు. ప్రింట్, టెలివిజన్, డిజిటల్ మీడి యాలో ఆయన గురించి చేస్తున్న వ్యాఖ్యానాలు, ఇస్తున్న సమాచారం తక్కువైనప్పటికీ, వ్యవసాయ రంగానికి, ఆహార భద్రతకు ప్రొ.స్వామినాథన్ చేసిన విశిష్ట సేవలను దాదాపు అందరూ ఏకరీతిన ప్రశంసించారు.

అనేక క్షేత్రాలలో ఎం.ఎస్.స్వామినాథన్ విశేషమైన సామర్థ్యాలకు వాస్తవంగా ఇదొక సాక్ష్యం. ఆయన తన జ్ఞానానికి మించిన శాస్త్రీయమైన రచనలు ఎన్నో చేశారు. అంతే కాకుండా, తను చేపట్టిన పనికి విధానాలతో పాటు సాంకేతికతను కూడా అనుసంధానం చేశారు. శాస్త్ర ఆధారిత వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధిలో అద్భుతమైన కృషి చేసిన ఆయన...సంస్థలను నిర్మించడం లోను, నిర్మించడానికి సహాయం చేయడంలోనూ అద్భుతమైన పాత్ర పోషించారు. అంతేకాక శాస్త్రవేత్తలు, రైతులు ఒక్కచోటకు చేరి పరస్పరం నేర్చుకోవడానికి స్థలాన్ని కూడా సమకూర్చారు. విధాన నిర్ణేతలు, సామాజిక కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వేతర అట్టడుగు అభివృద్ధి కార్యకర్తలతో నిత్యం సంబంధాలు కలిగి ఉన్నారు.

ఎం.ఎస్.స్వామినాథన్ వ్యవసాయ శాస్త్రాలకు అందించిన సేవలు అనేకం మీడియాలో ప్రసారమైన నివాళుల ద్వారా బయటకు వచ్చాయి. ఆయనను ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసించారు. భారత దేశంలో, ప్రపంచంలో ఆకలిని నిర్మూలించాలన్న లక్ష్యానికి ఆయన కట్టుబడి ఉన్నారు. ఎం.ఎస్.స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎం.ఎస్.ఎస్.ఆర్.ఎఫ్)లో 2005లో చేసిన చక్కటి ప్రసంగంలో పరిశోధనా పరిణామంతోపాటు అందరికీ ఆహారం, అందరికీ పోషకాహార భద్రతా విధానంపై ఒక స్పష్టమైన దృష్టికోణాన్ని వెల్లడించారు. జనాభా పెరుగుదల రేట్లు, ఆహారోత్పత్తి మధ్య సమతుల్యత నిర్వహణలో 1960ల హరిత విప్లవం ఆశాజనకమైన సందేశాన్ని అందించిందని ఆయన అన్నారు. 1960వ దశాబ్దం మధ్య కాలం నుండి చివరి వరకు శాస్త్ర విజ్ఞానానికి, వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతికి మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తిస్తూ...భారత దేశంలో శాస్త్ర విజ్ఞానం, సాంకేతికత, ప్రభుత్వ విధానాలకు మధ్య ఉండే సమన్వయానికి హరిత విప్లవం ఒక ఉదాహరణ అని స్వామినాథన్ పేర్కొన్నారు. వరిలో హరిత విప్లవానికి చైనా పుట్టినిల్లు అని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుత అంతర్జాతీయ క్రమంలో తీవ్రమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను గుర్తించినప్పటికీ, ఆయన దృష్టిలో శాస్త్ర విజ్ఞానం, దాని సామాజిక అన్వయింపులే ప్రాథమికమైనవి.

1968 తొలి నాళ్ళలో తక్కువ భూమిలో లేదా తక్కువ ఖర్చుతో, సాధ్యమైనంత ఎక్కువ దిగుబడిని సాధించాలనే లక్ష్యంతో చేసిన వ్యవసాయానికి సంబంధించిన పర్యావరణ సమస్యల తీవ్రత గురించి 'ఇండియన్ సైన్స్ కాంగ్రెస్'లో చేసిన ప్రసంగంలో స్వామినాథన్ హెచ్చరించారు. మూడు దశాబ్దాల క్రితం అంటే 1990లో "సతత హరిత విప్లవం" అనే భావనపై ఆయన ఇలా చెప్పారు: 'కొద్దిపాటి సాగుభూమి, వనరులు సరిగా లేని రైతులున్న దేశాలకు, పర్యావరణ లేదా సామాజిక ప్రమాదం లేకుండా శాశ్వతమైన ఉత్పాదక పెరుగుదల అవసరం. హరిత విప్లవం అనేది పర్యావరణ, ఆర్థిక సూత్రాలు, సామాజిక, లింగ సమానత్వ సూత్రాలలో పాతుకుపోయిన సతత హరిత విప్లవంగా మారాలి." సుస్థిర వ్యవసాయంలో తలెత్తుతున్న సవాళ్ల గురించి 2005లో చేసిన ప్రసంగంలో స్వామినాథన్ ఇలా అన్నారు: "హరిత విప్లవం నుండి సతత హరిత విప్లవ మార్పుకు అవసరమైన నమూనా సూత్రాన్ని సాధించడంలోని మన సామర్థ్యం, భూతాపం (గ్లోబల్ వార్మింగ్), సముద్ర మట్టం పెరుగుదల సవాళ్ళను ఎదుర్కోవడంలోని మన సామర్థ్యాలు... సేంద్రియ వ్యవసాయం, నూతన జన్యు శాస్త్రాల మధ్య సామరస్యాన్ని ఏర్పరచే మన సామర్థ్యంపై ఆధారపడి ఉంటాయి. సరిహద్దు సాంకేతికతలలో నాణ్యమైన వాటిని ఉపయోగించడం ద్వారా, వాటిని పర్యావరణ విజ్ఞానం గల మన ఉన్నతమైన వారసత్వంతో కలపడం ద్వారానే ఆ విధమైన సవాల్‌ను ఎదుర్కొనవచ్చు. సతత హరిత విప్లవం కోసం అవసరమైన పర్యావరణ సాంకేతికతలు, మన భవిష్యత్ వ్యవసాయాన్ని రూపొందించడానికి అవసరమైన మన వ్యూహానికి దిగువ రేఖగా ఉండాలి."

వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరకు (ఎం.ఎస్.పి) సంబంధించి, స్వామినాథన్ అధ్యక్షతన ఏర్పాటైన 'నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్' చేసిన ముఖ్యమైన సిఫార్సుల చుట్టూనే 2005 నుండి ఒక బహిరంగ చర్చ నడుస్తోంది. కనీస మద్దతు ధరపై స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయాలని...ఐదు వందలకు పైగా రైతు సంఘాల భాగస్వామ్యంతో ఏర్పడిన సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన నడిచిన చారిత్రాత్మక రైతు ఉద్యమం డిమాండ్ చేసింది. వారి ప్రధానమైన డిమాండ్లలో ఎం.ఎస్.పి కూడా ఒకటి. నేడు, స్వామినాథన్ రూపొందించిన కనీస మద్దతు ధర ఫార్ములా, దేశ వ్యాప్తంగా లక్షలాది మంది రైతుల వద్దకు చేరి, వారి కుటుంబాల్లో ప్రతిధ్వనిస్తున్నది. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వివాదాస్పద రైతు చట్టాలను...చారిత్రాత్మక రైతాంగ పోరాటం కారణంగా రద్దు చేయాల్సి వచ్చింది. రైతులు సాధించిన గొప్ప విజయమిది.

వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పురోగతికి, అంతే సమానంగా విధాన నిర్ణయాలకు స్వామినాథన్ అపారమైన సహాయ సహకారాల్ని అందించారు. ఆయన ముందుండి నడిపించిన హరిత విప్లవం శాస్త్ర విజ్ఞానంలో లోతుగా పాతుకుపోయింది. అదలా కొనసాగుతూనే ఉండాలి. హరిత విప్లవం, సతత హరిత విప్లవాలకు అవతల, కేవలం ఆహార ధాన్యాల ఉత్పత్తికి మాత్రమే కాక ఆహార భద్రత, పోషకాహార భద్రతకు కూడా స్వామినాథన్ సహకారం అందించారు. ఓ దశాబ్దం క్రితం జాతీయ ఆహార భద్రతా చట్టం ఆమోదం పొందడంలో ఆయన చేసిన కృషి కీలకమైనది.

స్వామినాథన్ మొదటి నుంచి లింగ సమానత్వంపై కేంద్రీకరించి కృషి చేశారు. ఆయన వ్యక్తిగత లక్షణాలు ...విభిన్న సంస్థలు, నిర్మాణాలు, వ్యక్తులతో (కేవలం వ్యవసాయం కోసమే కాక, వ్యవసాయ రంగానికి చెందిన ప్రజల కోసం కూడా) పని చేసే వీలు కల్పించాయి. చివరగా, రెండు దశాబ్దాల పాటు నేను స్వయంగా పరిశీలించిన స్వామినాథన్ వ్యక్తిగత లక్షణాలు అత్యంత అసాధారణ మైనవి. ఆఖరి వరకూ ఆయన వాటినే శ్వాసించారు.

(వ్యాసకర్త అభివృద్ధి ఆర్థికశాస్త్రవేత్త)
('ఫ్రంట్‌లైన్' సౌజన్యంతో)

★

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి.
పంపాల్సిన మెయిల్: editpageps@ gmail.com

రెండేళ్లలో నక్సలిజం నిర్మూలన : అమిత్ షా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రెండేళ్లలో దేశం నుంచి లెఫ్ట్ వింగ్ తీవ్రవాదం (ఎల్‌డబ్ల్యుఇ) పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. నక్సలిజం మానవాళికి శాపమని, దానిని అన్ని రకాలుగా నిర్మూలించాలని నిర్ణయించామని చెప్పారు. ఎల్‌డబ్ల్యుఇ ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు శుక్రవారం విజ్ఞాన్ భవన్‌లో జరిగిన సమీక్షా సమావేశానికి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్ ముఖ్యమంత్రులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, హేమంత్ సోరెన్ హాజరయ్యారు. ఒడిశా, బీహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మంత్రులు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా హాజరయ్యారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దావెల్, కేంద్ర హోం కార్యదర్శి, సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు, రాష్ట్రాల డిజిపిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాల్లో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 2022లోనే అతి తక్కువ హింస, మరణాలు సంభవించాయని అన్నారు. నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలు 2010తో పోలిస్తే 2022లో 77 శాతం తగ్గాయని తెలిపారు. గత ఐదేళ్లలో దేశంలో ఎల్‌డబ్ల్యుఇ భద్రతా పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల ఉందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం 2015లో 'నేషనల్ పాలసీ అండ్ యాక్షన్ ప్లాన్'ను ఆమోదించిందని అన్నారు. భద్రతా సంబంధిత చర్యలు, అభివృద్ధి చర్యలు, స్థానిక వర్గాల హక్కులు మొదలైన వాటితో కూడిన బహుముఖ వ్యూహాన్ని పాలసీ అందజేస్తుందని పేర్కొన్నారు. ఈ విధానాన్ని దృఢంగా అమలు చేయడం వల్ల దేశవ్యాప్తంగా ఎల్‌డబ్ల్యుఇ హింస తగ్గుముఖం పట్టిందని అన్నారు.

న్యూస్‌క్లిక్ పిటిషన్‌పై విచారణ ఎల్లుండికి వాయిదా

న్యూఢిల్లీ : న్యూస్ క్లిక్ వ్యవస్థాపక సంపాదకుడు ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్‌ఆర్ విభాగం అధిపతి అమిత్ చక్రవర్తిలను ఉగ్రవాద నిరోధక చట్టం ఉపా కింద అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణను ఢిల్లీ హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సతీశ్ చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై స్పందించాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. పిటిషనర్ల తరపున కపిల్ సిబల్ వాదిస్తూ ఈ అరెస్టులు సుప్రీం కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమేనని అన్నారు. ప్రబీర్ పుర్కాయస్థ, అమిత్ చక్రవర్తిలను ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ ఈ నెల3న అరెస్టు చేసింది. అదే రోజు న్యూస్‌క్లిక్ కార్యాలయాలపైన ఆ సంస్థలో పనిచేసే జర్నలిస్టులు, రచయితలు, వ్యాఖ్యాతల అనేకమంది నివాసాలపైన మొత్తం 30 చోట్ల దాడులు జరిగాయి. ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, ఇతర డిజిటల్ పరికరాలను ఎత్తుకెళ్లారు. సిబ్బంది కుటుంబ సభ్యులను తీవ్ర భయభ్రాంతులకు గురిచేశారు.

కార్మిక నేత ఆనందన్‌కు కన్నీటి వీడ్కోలు



తిరువనంతపురం : సిఐటియు కేరళ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ ఉపాధ్యక్షులు, సిపిఎం సీనియర్ నాయకులు అనంతలవట్టమ్ ఆనందన్‌కు కుటుంబ సభ్యులు, కార్యకర్తల అశ్రు నివాళి మధ్య శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. 86 ఏళ్ల ఆనందన్ క్యాన్సర్‌తో బాధపడుతూ తిరువనంతపురంలోని ఒక ఆసుపత్రిలో గురువారం కన్నుమూశారు. ఆయన భౌతిక కాయాన్ని సిఐటియు రాష్ట్ర కార్యాలయం నుంచి శాంతికవాడ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. శుక్రవారం సాయంత్రం అధికార లాంఛనాలతో శాంతికవాడలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్, మంత్రులు, నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎకెజి సెంటర్‌కు చేరుకుని ఆనందన్ భౌతికకాయం వద్ద నివాళి అర్పించారు. ప్రియతమ నేతకు అంతిమ నివాళులు అర్పించేందుకు రాజకీయ నేతలతోపాటు పలువురు నేతలు తరలివచ్చారు.

స్థిరమైన వృద్ధి సాధిస్తున్నాం

- కేంద్ర సదస్సులో సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో స్థిరమైన అభివృద్ధి, సామాజిక, ఆర్థిక పురోగతిని సాధిస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సదస్సు శుక్రవారం జరిగింది .ఈ సందర్భంగా సిఎంమాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన బహుముఖ కార్యక్రమాలు సానుకూల ఫలితాలు ఇచ్చినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక ప్రజల హక్కుల పరిరక్షణ వంటి అంశాలతో ఈ కార్యక్రమాలు ఉన్నట్లు తెలిపారు. ఫలితంగా రాష్ట్రంలో 5 జిల్లాల్లో విస్తరించిన మావోయిస్టు కార్యకలాపాలు నేడు అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకే పరిమితమయ్యాయన్నారు. ప్రభుత్వ చర్యల కారణంగా మావోయిస్టుల బలం 2019నుంచి 2023 నాటికి 150 నుంచి 50కి తగ్గిందన్నారు. రాష్ట్ర సరిహద్దులను ఒడిశా, తెలంగాణ, చత్తీస్‌గఢ్‌లతో పంచుకుంటున్నామని, నాలుగు రాష్ట్రాల అధికారులతో జాయింట్ టాస్క్‌ఫోర్స్‌లు ఏర్పాటు చేశామన్నారు. సమాచారాన్ని ఉమ్మడి టాస్క్‌ఫోర్స్ ఎప్పటికప్పుడు పంచుకుంటూ సమిష్టిగా కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆఫరేషన్ పరివర్తనలో భాగంగా 2020 -21 నుంచి రాష్ట్ర పోలీసులు 9,371 ఎకరాల్లో గంజాయి సాగును ధ్వంసం చేశారని, 224 కేసులు నమోదు చేసి 141మందిని అరెస్టు చేశారన్నారు. గంజాయి సాగు చేసే గిరిజనులను కాఫీ, నిమ్మ,జీడి, మామిడి, నారింజ, కొబ్బరి, చింతపండు, సిల్వర్‌ఓక్‌తోపాటు రాజ్మా, కందిపప్పు, వేరుశెనగ వంటి పంటల సాగుకు ప్రోత్సహిస్తూ జీవనోపాది కల్పిస్తున్నట్లు తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 1,087 కిలో మీటర్ల రహదారి నిర్మాణం పూర్తి చేశామన్నారు.

అమిత్‌షాతో సిఎం భేటీ

ఈ సమావేశం ముగిసిన వెంటనే కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ గంట పాటు భేటీ అయ్యారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, విభజన చట్టంలోని అంశాలు, తదితర అంశాలపై అమిత్‌షాకు సిఎం వివరించినట్లు సమాచారం.

పోలవరం ప్రాజెక్టుకు నిధుల విడుదల చేయండి

పోలవరం ప్రాజెక్టు పూర్తి నిర్మాణం వ్యయంపై తాజా అంచనాలకు ఆమోదం తెలపాలని అమిత్‌షాకు సిఎం జగన్ విజ్ఞప్తి చేశారు. 2017-18 ధరల సూచీ ప్రకారం పోలవరం ప్రాజెక్టు వ్యయం రూ.55,548.87 కోట్లుగా ఇప్పటికే టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టు పనుల వేగవంతానికి నిధులు విడుదలచేయాలంటూ గతంలో పలుమార్లు చేసిన విజ్ఞప్తి మేరకు రూ.12,911.15 కోట్ల విడుదలకు ఆమోదం లభించిందని, దీన్ని పునఃపరిశీలించి తాజాగా అంచనాలను రూపొందించామని తెలిపారు. లైడార్ సర్వే ప్రకారం అదనంగా 36 ఆవాసాల్లో ముంపు కుటుంబాలను రక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉందని చెప్పారు. పోలవరం తొలిదశను పూర్తిచేయడానికి ఇంకా రూ.17,144.06 కోట్లు అవసరమవుతాయని, ఆమేరకు నిధులు విడుదల చేయాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసిన రూ.1,355 కోట్లను రీయంబర్స్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర కేబినెట్ నిర్ణయం అమలు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వుల ద్వారా 2011 సెప్టెంబర్ 16వ తేదీన రెండో ట్రిబ్యునల్‌పై స్టే ఇచ్చిందని పేర్కొన్నారు. అన్ని ఎస్‌ఎల్‌పిలు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యను కేంద్ర జలశక్తి మంత్రి దృష్టికి 2021 ఆగస్టు 17వ తేదీన, 2022 జూన్ 25వ తేదీన రెండుసార్లు తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ద్వారా జరిగిన కేటాయింపులకు ఎలాంటి భంగం రాకుండా చట్టపరంగా న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర క్యాబినెట్ చేసిన తాజా నిర్ణయం ఆశ్చర్యానికి గురిచేసిందని వెంటనే దాని అమలు నిలిపేయాలని కోరారు.

గౌతమ్ భాటియా ఎవరు ?

- న్యూస్‌క్లిక్‌పై ఎఫ్‌ఐఆర్‌లో ఏముంది?

న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ కార్యాలయాలు, జర్నలిస్టులపై దాడి కేసులో అరెస్టు చేసిన ప్రబీర్ పుర్కాయస్థ, అమిత్ చక్రవర్తిలపై ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన ఎఫ్‌ఐఆర్‌లోని ముఖ్యాంశాలు వెలుగులోకి వచ్చాయి. కోవిడ్‌పై భారత ప్రభుత్వ పోరాటానికి అపఖ్యాతి తెచ్చేలా వ్యవహరించారని, కాశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్‌లు భారత్‌లో అంతర్భాగం కాదని నిరూపించేందుకు ప్రయత్నాలు జరిగాయని, అలాగే రైతుల ఆందోళనకు నిధులు అందించారని, చైనా కంపెనీలైన షియోమీ, వివోలు అక్రమంగా పెద్ద మొత్తంలో భారత్‌లోకి నిధులు చొప్పించాయని, వాటి వెనుక విస్తృతమైన క్రిమినల్ కుట్ర దాగి వుందని ఎఫ్‌ఐఆర్ ఆరోపించింది. పైగా ఈ టెలికం కంపెనీలకు వ్యతిరేకంగా నమోదైన అక్రమ కేసులను గౌతమ్ భాటియా అనే వ్యక్తి వాదిస్తున్నాడని ఆ ఎఫ్‌ఐఆర్ పేర్కొంది. భాటియాను కీలకమైన వ్యక్తిగా అది పేర్కొంది. రెండు చైనా టెలికం కంపెనీలు పిఎంఎల్‌ఎ, ఫెమా నిబంధనలను ఉల్లంఘించి వేలాది బూటకపు కంపెనీలను భారత్‌లోకి చొప్పించాయని, వాటి ద్వారా అక్రమంగా విదేశీ నిధులు వచ్చాయని ఎఫ్‌ఐఆర్ ఆరోపించింది. ఆ గౌతమ్ భాటియా ఎవరు అనేది చెప్పలేదు. అలాగే ఆ రెండు చైనా కంపెనీల తరపు న్యాయవాది గౌతమ్ భాటియా అని చూపించేలా కోర్టు రికార్డులు కూడా లేవు.

ఆ పేరుతో వున్న న్యాయవాది రాజ్యాంగంపై, భావ ప్రకటనా స్వేచ్ఛపై అందరి ప్రశంసలు పొందిన రచయితగా వున్నారు. మానవ హక్కులకు సంబంధించిన కేసులపైనే ఆయన ప్రధానంగా దృష్టి పెడతారు. ఆయనకు ఈ చైనా టెలికం కంపెనీలకు ఎలాంటి సంబంధాలు లేవు.

ప్రబీర్ పుర్కాయస్థ, నెవిల్లె రాయ్ సింగమ్, గీతా హరిహరన్, గౌతమ్ భాటియా లు భారత్‌లో లీగల్ కమ్యూనిటీ నెట్‌వర్క్‌ను సృష్టించేందుకు కుట్ర పన్నారని, చైనా టెలికం కంపెనీలు అందించే ప్రయోజనాలకు ప్రతిగా వాటిపై నమోదైన కేసులను వాదించేందుకు వీరు కృషి చేశారని ఎఫ్‌ఐఆర్ మరో అభాండాన్ని మోపింది.

మొబైల్ ఫోన్లు సరఫరాదారులుగా, పెట్టుబడిదారులుగా షియోమీ, వివోలకు భారత్‌లో విస్తృతమైన ఉనికి వుందని, షేర్‌చాట్, క్రెడిట్‌బీ, జెస్ట్‌మనీ వంటి భారతదేశంలోని అనేక స్టార్టప్‌ల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయని, మనీ లాండరింగ్ కార్యకలాపాలకు గానూ ఈ రెండు కంపెనీలు ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును ఎదుర్కొంటున్నాయని ఎఫ్‌ఐఆర్ పేర్కొంది.

2020లో షియోమీ పిఎం కేర్స్ ఫండ్‌కు రూ.10కోట్లు విరాళంగా అందచేసిందని, ప్రస్తుతం భారత్‌లో పెద్ద ఎత్తున ఉత్పాదక యూనిట్లు పెట్టాలని యోచిస్తోందని అది ఆరోపించింది.

భారత ప్రభుత్వ విధానాలను విమర్శించేలా పెయిడ్ న్యూస్ ప్రచురించేందుకు చైనా నిధులను పెద్ద మొత్తంలో ఉపయోగిస్తూ, ఆ విధానాలను ప్రచారం చేస్తున్నారని పోలీసులు ఆ ఎఫ్‌ఐఆర్‌లో ఆరోపించారు.

భారత్ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేందుకు, భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం జరిగేందుకు చైనా నుండి పెద్ద మొత్తంలో మభ్యపెట్టే రీతిలో నిధులు వస్తున్నాయని ఎఫ్‌ఐఆర్ పేర్కొంది. దేశీయ విధానాలను, భారత్ అభివృద్ధి ప్రాజెక్టులను ఉద్దేశపూర్వకంగా విమర్శించేలా పెయిడ్ న్యూస్ వున్నాయని పేర్కొంది. చైనా ప్రభుత్వ విధానాలను, కార్యక్రమాలను సమర్ధిస్తూ వాటిని పెంపొందించేలా ప్రచారం జరుగుతోందని ఎఫ్‌ఐఆర్ పేర్కొంది.

2019 లోక్‌సభ ఎన్నికలను విధ్వంసం చేసేందుకు పుర్కాయస్థతో కలిసి కుట్రలో భాగంగా ఏన్నో ఏళ్ళ క్రితం ఏర్పడి, ఇప్పుడు పనిచేయని వాట్సాప్ గ్రూప్ గురించి పోలీసులు తమ ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల క్రమాన్ని ధ్వంసం చేసే లక్ష్యంతో పీపుల్స్ అలయన్స్ ఫర్ డెమోక్రసీ అండ్ సెక్యులరిజం (పిఎడిఎస్)గా పిలిచే గ్రూపుతో కలిసి ప్రబీర్ పుర్కాయస్థ కుట్ర పన్నినట్లు తెలుస్తోందని పోలీసులు ఆరోపించారు. ఈ గ్రూపులో కీలకమైన వ్యక్తులు, ఈ కుట్రతో ప్రమేయం వున్నవారిలో బత్తిని రావు (పిఎడిఎస్ కన్వీనర్), దిలీప్ సైమన్, దీపక్ దౌలాకియా, హర్ష్ కపూర్, జమాల్ కిద్వాయ్, కిరణ్ షహీన్, సంజయ్ కుమార్, అసిత్ దాస్ ఉన్నారని ఆరోపించారు. వీరిలో సైమన్ ప్రముఖ చరిత్రకారుడు, కొన్నేళ్ళ క్రితమే ఢిల్లీ వర్శిటీ నుండి రిటైర్ అయ్యారు. దౌలాకియా ఒక సామాజిక కార్యకర్త, మేధావి. వీరిద్దరి నివాసాలపై ఈ నెల 3న దాడులు జరిగాయి, వారి ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరిపై ఇంతటి తీవ్రమైన ఆరోపణలు చేయడం వెనుక గల సమాచారం లేదా వివరాలను ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొనలేదు.

దేశీయ ఔషధ పరిశ్రమపై తప్పుడు కథనాలంటూ మరో అభియోగం

కోవిడ్ మహమ్మారిని అదుపు చేసేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న కృషికి, ప్రయత్నాలకు అపఖ్యాతి తెచ్చేలా తప్పుడు కథనాలను ప్రచారం చేశారంటూ పుర్కాయస్థ, సింగమ్, రచయియత విజయ్ పరిషద్‌లపై మరో అభియోగం మోపింది. రిమాండ్ అభ్యర్ధనలో ఈ ఆరోపణను పోలీసులు పేర్కొన్నారు. పైగా వారు దేశీయ ఔషధ పరిశ్రమ గురించి తప్పుదారి పట్టించే కథనాలు ప్రచారం చేశారని తద్వారా జాతి ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించాలని ఎఫ్‌ఐఆర్ పేర్కొంది.

సమాజంలో వివిధ వర్గాల మధ్య శత్రు భావనను పెంపొందించేందుకు నెవిల్లె రాయ్ సింగమ్‌తో కలిసి నిందితులు కుట్ర పన్నారంటూ తీవ్రమైన అభియోగాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు కానీ ఎఫ్‌ఐఆర్‌లో ఆ విషయం ఎక్కడా ప్రస్తావించలేదు. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమాధికారానికి ముప్పు కలిగేలా నిషేధిత తీవ్రవాద సంస్థల పట్ల సానుభూతిగా వ్యవహరిస్తున్నారని పోలీసులు ఆ రిపోర్టులో పేర్కొన్నారు.

అయితే ఇప్పటివరకు ఏ నిషేధిత తీవ్రవాద సంస్థ గురించి వారు ప్రస్తావించారో పోలీసులు వివరించలేదు.

కాశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్‌లు భారత్‌లో అంతర్భాగాలు కాదన్న తమ ఉద్దేశాలను పరస్పరం వెల్లడించుకునేలా పుర్కాయస్థ, సింగమ్‌లు ఇ మెయిల్స్ పంపుకున్నారని ఎఫ్‌ఐఆర్ ఆరోపించింది. సింగమ్, న్యూస్‌క్లిక్‌ల ప్రస్తావనతో ఆగస్టు 5న మీడియాలోని ఒక సెక్షన్‌లో కొన్ని ఇ మెయిల్స్ భాగాలు లీకయ్యాయని ప్రస్తావించింది. పుర్కాయస్థ, జాసన్ డి ఫెచర్‌లతో సహా తన సహచారులకు నెవిల్లె రాయ్ పంపిన ఇ మెయిల్‌లో ఇటీవల చైనా తీసుకువచ్చిన హెచ్‌డి మ్యాప్ గురించిన ప్రస్తావన వుందని ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు.

హక్కుల కార్యకర్త నర్గీస్‌కి నోబెల్ శాంతి పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

దిగ్భ్రాంతి గొలిపే పరిస్థితులు, దూషణలు వంటి వాటి గురించి ఆ వ్యాసంలో ఆమె వివరించారు.

ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరు

అనేక ఉరిశిక్షలు అమలు చేసిన ఇరాన్‌లో మరణ దండనకు వ్యతిరేకంగా నర్గీస్ గళమెత్తారు. కాలేజీ విద్యార్థిగా వున్నప్పటి నుంచి ఆమె మహిళల హక్కుల కోసం బలంగా పోరాటం చేస్తున్నారు. ఖైదీలైన కార్యకర్తలకు, వారి కుటుంబాలకు తోడ్పాటునందించినందుకుగాను 2011లో తొలిసారి ఆమె అరెస్టయ్యారు. రెండేళ్ల తర్వాత విడుదలైన ఆమె మరణశిక్షకు వ్యతిరేకంగా పెద్దయెత్తున ఉద్యమం చేపట్టారు. 2015లో ఇరాన్‌లోని మితవాద, మతతత్వ ప్రభుత్వం ఆమెను మళ్లీ అరెస్టు చేసింది. బయటకు వచ్చిన తర్వాత రాజకీయ ఖైదీలు ముఖ్యంగా మహిళలపై లైంగిక హింస, వేధింపులను ఆపాలని, జైళ్ల స్థితిగతులను మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ ఉద్యమించారు. జైలులో ఉండగా ఆమె తన సహచర ఖైదీల్లో సంఘీభావానికి కృషి చేశారు. దీంతో జైలు అధికారులు ఆమెపై మరిన్ని కఠిన ఆంక్షలు విధించారు.

'ఉపాధి'కి నిధుల కొరత

(మొదటి పేజీ తరువాయి)

మారింది. గ్రామీణాభివృద్ధిశాఖ అదనపు నిధుల కోసం విజ్ఞప్తి చేసినా అంత పెద్ద మొత్తంలో నిధులను మోడీ ప్రభుత్వం కేటాయించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు గరిష్టంగా రూ.10 వేల కోట్లను మాత్రమే అదనపు కేటాయింపులు చేసి ఉండటం గమనార్హం.

డిమాండ్ ఇలా!

మొదటి ఆరు నెలల కాలంలో ఈ ఏడాది ఉపాధి హామీ చట్టం కింద పనులు కోరుతూ దేశ వ్యాప్తంగా 5.40 కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 4.80 కోట్ల మందికి మాత్రమే పనులు దొరికాయి. పనులు చేసిన వారిలో కూడా పలువురికి బకాయిలు పేరుకుపోయాయి. ద్రవ్యోల్బణం పెరుగుతుండటం, ఉపాధి రంగం పుంజుకోకపోవడంతో రానున్న ఆరు నెలల కాలంలో ఉపాధి పనులు కోరే వారి సంఖ్య మరింత భారీగా పెరిగే అవకాశం ఉంది.

ఆంక్షలతో కుదింపు!

ఉపాధి హామీ చట్టం కింద ఎంపిక కోసం కేంద్ర ప్రభుత్వం పెడుతున్న అనేక ఆంక్షల కారణంగా లబ్ధిదారుల సంఖ్య భారీగా తగ్గుతోంది. ఈ చట్టం కింద దేశవ్యాప్తంగా 15 కోట్ల మంది లబ్ధిదారులు ఉండగా, 2022-23లో దేశ వ్యాప్తంగా 5.20 కోట్ల మంది జాబ్‌కార్డులు కోల్పోయారు. అర్హత లేని వారిని తొలగించడం, కొత్తవారిని చేర్చడం అనేది నిరంతర ప్రక్రియ అయినప్పటికీ అంతకముందు సంవత్సరంతో పోలిస్తే తొలగింపులు 247 శాతం పెరగడం గమనార్హం. ఆధార్ ఆధారిత చెల్లింపు విధానాన్ని తప్పనిసరి చేయడంతో మిగిలిన వారిలో 40 శాతం మంది మాత్రమే అర్హులుగా తేలారు. దీంతో ఇతరులు ఉపాధి పనులు చేసినా వేతనాలను పొందలేకపోతున్నారు. ఈ చట్టం ప్రకారం వంద రోజులు కనీస పని కల్పించాల్సి ఉండగా, అనేక రాష్ట్రాల్లో ఆ నిబంధనను అమలు చేయడం లేదు. కేంద్రం నుండి అందిన నిధులు నామమాత్రమే కావడంతో అనేక రాష్ట్రాల్లో 20 నుండి 25 రోజుల మాత్రమే పనులు కల్పిస్తున్నారు. మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ డేటా ప్రకారం మొదటి ఆరు నెలల కాలంలో దేశ వ్యాప్తంగా 6.68 లక్షల మందికి మాత్రమే వంద రోజుల పని దొరికింది.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

తేది : 04.10.2023 టెండర్ నోటీసు నం.సి/ఎస్‌జి/సి/36/5/390 PUB/1110

భారత రాష్ట్రపతి మరియు డిప్యూటీ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) ఎస్.సి. రైల్వే సికింద్రాబాద్ తరపున 17.11.2023న 15.00 గం. వరకు క్రింది విధమైన పనుల కొరకు ఇ-టెండర్ల (ఓపెన్) ను ఆహ్వానించడమైనది.

క్ర.సం.:1, పని వివరణ : సౌత్ సెంట్రల్ రైల్వే లో గుంతకల్లు డివిజన్ యొక్క వేములపాడు-ముద్దనూరు లో ఆటోమెటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్ ఏర్పాటు కొకు సమగ్ర సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్ పనులు. **టెండర్ నం.:** సి/ఎస్‌జి/సి/36/5/390, **సుమారు విలువ** రూ.: రూ.102,44,22,198.62/-, **ధరావత్తు డిపాజిట్** మొత్తం : 51,22,200.00/-, పూర్తి గడువు : 600 రోజులు.

పై పనుల టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేయడంతో సహా పని పూర్తి వివరణ, టెండర్ షరతులు, అర్హత ప్రమాణాలు మరియు అన్ని వివరాల కొరకు దయచేసి భారత ప్రభుత్వ టెండర్ పోర్టల్ వెబ్‌సైట్ www.ireps.gov.in ని సందర్శించండి.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ (ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్

తేది :03.10.2023, ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నం.ఇ.సి/ఇ.29/ఎలెక్/ఎమ్/ఎస్‌సి/31/డిఎల్/ఓటి/2023-24 PUB/1111

భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారు తరపున 25.10.2023న 15.00 గం. వరకు క్రింది పనుల కొరకు ఇ- టెండర్లను ఆహ్వానించడమైనది.

క్ర.సం. : 1, **ఇ-టెండర్ నం.:** ఇ టెండర్ నం.సి/ఇ.29/ఎలెక్/ఎమ్/ఎస్‌సి/31/డిఎల్/ఓటి/2023-24, ఇ టెండర్ నం.ఇ-ఎమ్-ఎస్‌సి-31-ఓటి-2023-24, **పని పేరు :** సికింద్రాబాద్ డివిజన్-డిపార్ట్‌మెంట్ : కెజెడ్‌జె-కెఐ సెక్షన్ లో 3వ లైన్ పనులతో కనెక్షన్‌లో స్టాఫ్ క్వార్టర్ల ప్రతిపాదిత నిర్మాణం- విద్యుత్ ఏర్పాట్లు. **టెండర్ విలువ (రూ.)** : 15974512.46/-, **ఇఎమ్‌డి (రూ.)** : 229900.00/-, **సిటిఎఫ్ (రూ.) :** 0.00, **పూర్తి వ్యవధి** : 6 నెలలు.

ఎస్‌ఆర్. డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ఎమ్)/ సికింద్రాబాద్

తేది : 04.10.2023, టెండర్ నోటీసు నం. 12-సిడబ్ల్యుఎమ్ఎల్‌జిడిఎస్-ఇటి-2023-24 PUB/1112

భారత రాష్ట్రపతి మరియు సిడబ్ల్యుఎమ్/ఎల్‌జిడిఎస్ తరపున టెండర్ నెం.12-సిడబ్ల్యుఎమ్ఎల్‌జిడిఎస్-ఇటి-2023-24 ముగింపు తేదీ 04.11.2023 11:00 గం.కు వ్యతిరేకంగా ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది. బిడ్డర్లు తమ ఒరిజినల్/రివైజ్డ్ బిడ్‌లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు స్వీకరించబడిన ఏదైనా మాన్యువల్ ఆఫర్ విస్మరించబడుతుంది.

డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్ చెక్, డిపాజిట్ రసీదులు, ఎఫ్‌డిఆర్ మొదలైన వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడలేదు. నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ మొదలైన ఐరెప్స్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్న **ఆన్‌లైన్ పేమెంట్ మోడ్‌ల** ద్వారా మాత్రమే టెండర్ డాక్యుమెంట్ ధర మరియు ఆర్జన డబ్బు కొరకు కాంట్రాక్టర్లు ఈ టెండర్‌కు వ్యతిరేకంగా చెల్లింపులు చేయుడానికి అనుమతించబడతారు.

క్ర.నం.:1, టెండర్ నం.: 12-సిడ్బ్యుఎమ్ఎల్‌జిడిఎస్-ఇటి-2023-24, తేది : 04.10.2023, పని పేరు: సికింద్రాబాద్‌లోని లల్లాగూడలో క్యారేజ్ వర్క్‌షాప్ వద్ద ఐసిఎఫ్ కోచులను ఎన్ఎమ్‌జిహెచ్ఎస్ కోచ్‌లుగా మార్చడం. సుమారు ఖర్చు (రూ.పై.): 32,95,97,705.10/- (ముప్పై రెండు కోట్ల తొంభై ఐదు వేల తొంభై ఏడు వేల ఏడు వందల ఐదు రూపాయల పది పైసలు మాత్రమే), ఇఎమ్‌డి (రూ.): 17,98,000/- (పదిహేడు లక్షల తొంభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే), పూర్తి వ్యవధి: 24 నెలలు. ముగింపు తేది : 04.11.2023, 11.00 గం.

1.వెబ్‌సైట్ వివరాలు :www.ireps.gov.in

2. **టెండర్ పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు స్థానం :** చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లల్లాగూడ, సికింద్రాబాద్-500017.

తదుపరి టెండర్ షరతులు / వివరాల కోసం (టెండర్ డాక్యుమెంట్లలో అందుబాటులో ఉన్నాయి) మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం, కొరిజెండమ్, దయచేసి మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in/ ని సందర్శించండి.

చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, సిడబ్ల్యుఎస్, సికింద్రాబాద్

తేది : 04.10.2023, ఇ-టెండర్ నోటీసు నం.14-2023 PUB/1115

భారత రాష్ట్రపతి మరియు డివై. చీఫ్ ఇంజనీర్/గాటి శక్తి యూనిట్/గుంతకల్లు తరపున క్రింది విధమైన పనుల కొరకు తాత్కాలిక బాధ్యతలు నిర్వహించేందుకు ఇ టెండర్లను ఆహ్వానించడమైనది.

క్ర.నం.:1, **టెండర్ నం.:** జిఎన్‌యు-జిటిఎల్‌ఆర్ఓబి207-34, **పని వివరణ :** గూటి-వాడి సెక్షన్ : ఇరనాగల్లు మరియు మత్మారి స్టేషన్ల మధ్య గూటివాడి సెక్షన్ పై 08×18.000మీ. ఆర్‌సిసి "టి" బీములు మరియు 09×18.00 మీ. ఆర్‌సిసి "టి" బీములతో ఓపెన్ ఫౌండేషన్ (ఆర్ఎఫ్‌టి) తో అప్రోచ్ స్పాన్లు మరియు 2×18.00 మీ. కంపోసైట్ గిర్డర్ (బ్రిడ్జి ప్రాపర్ పోర్షన్) మరియు 529/3-4 కి.మీ. 1×30.00 మీ. వద్ద ఎల్‌సి నం.207కి బదులుగా రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం. **ప్రకటన విలువ :** రూ.36,59,10,838.67/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం : రూ.19,79,600/-, ముగింపు తేది మరియు సమయం : 26.10.2023, 11/00 గం. వద్ద.

క్ర.నం.:2, **టెండర్ నం.:** జిఎన్‌యు-జిటిఎల్‌ఆర్ఓబి201-35, **పని వివరణ :** గూటి-వాడి సెక్షన్ : ఐఎస్‌ఐబిఐ మరియు కుప్పగల్ స్టేషన్ల మధ్య గూటివాడి సెక్షన్ పై పైల్ ఫౌండేషన్‌తో 09×18.00 మీ. ఆర్‌సిసి "టి" బీములు మరియు 05×18.000మీ. ఆర్‌సిసి "టి" బీములతో అప్రోచ్ స్పాన్లు మరియు 2×18.00మీ. మరియు 2×18.00 మీ. కంపోసైట్ గిర్డర్ (బ్రిడ్జ్ ప్రాపర్ పోర్షన్) మరియు 508/7-8 కి.మీ. 1×30.00మీ. వద్ద ఎల్‌సి నం.201 కి బదులుగా రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం. **ప్రకటన విలువ :** రూ.38,01,43,266.11/-, **ధరావత్తు డిపాజిట్** మొత్తం : రూ.20,50,700/-, **ముగింపు తేది మరియు సమయం** : 26.10.2023, 11/00 గం. వద్ద.

క్ర.నం. : 3, **టెండర్ నం.:** జిఎన్‌యు-జిటిఎల్‌ఆర్ఓబి209-36, **పని వివరణ :** గూటి-వాడి సెక్షన్ : మంత్రాలయం రోడ్డు మరియు మత్మారి స్టేషన్ల మధ్య గూటివాడి సెక్షన్ పై ఆర్‌సిసి రఫ్ట్ ఫౌండేషన్ తో 07×18.00మీ. ఆర్‌సిసి "టి" భీములు మరియు 04×18.000 మీ. ఆర్‌సిసి "టి" భీములతో అప్రోచ్ స్పాన్లు మరియు 2×18.00 మీ. కంపోసైట్ గిర్డర్ (బ్రిడ్జ్ ప్రాపర్ పోర్షన్) మరియు 538/5-6 కి.మీ. 1×30.00 మీ. వద్ద ఎల్‌సి నం.209 కి బదులుగా రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం. **ప్రకటన విలువ :** రూ.35,99,90,131.60/-, **ధరావత్తు డిపాజిట్** మొత్తం : రూ.1950000/-, **ముగింపు తేది మరియు సమయం** : 30.10.2023, 11/00 గం. వద్ద.

క్ర.నం.:4, **టెండర్ నం.:** జిఎన్‌యు-జిటిఎల్‌ఆర్‌యుబి159-37, **పని వివరణ :** రేణిగుంట-గూటి సెక్షన్ : చల్లావారిపల్లి మరియు తాడిపత్రి స్టేషన్ల మధ్య రేణిగుంట-గూటి సెక్షన్ పై ఎల్‌హెచ్ఎస్ 11×18.00 మీ. ఆర్‌సిసి "టి" భీమ్ మరియు స్లాబ్ మరియు ఆర్‌హెచ్ఎన్ 12×18.00మీ. పై అప్రోచ్ స్పాన్లు మరియు 362/2-4 కి.మీ.గా 1×30.00 మీ. మరియు 2×18.00 మీ. కంపోసైట్ గిర్డర్ మ్యాన్డ్ ఎల్‌సి 159 కి బదులుగా రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం. **ప్రకటన విలువ :** రూ.47,96,41,953.10/-, **ధరావత్తు డిపాజిట్ మొత్తం :** రూ.25,48,200/-, **ముగింపు తేది మరియు సమయం :** 30.10.2023, 11/00 గం. వద్ద.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు https://www.ireps.gov.in లాగిన్ అవ్వండి, సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్ లో మాత్రమే జారీ చేయబడుతుంది.

డివై. చీఫ్ ఇంజనీర్/ గాటి శక్తి యూనిట్/ గుంతకల్లు

A1531

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L85110KA1987PLC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన

అనుబంధం IV-A రూల్ 9(1) కి సంబంధించిన నిబంధనలను చూడండి (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9 (1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా / ఛార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్,** విజయవాడ బ్రాంచి వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి **తేది. 27-10-2023న** "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" అనే ప్రాతిపదికపై అమ్మకం జరుపబడును. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే **శ్రీ మిన్నకంటి సంపూర్ణ (అప్లికెంట్)** డి.నెం. 17-1-26, సాలిపేట, తెనాలి, గుంటూరు, ఎపి-522201. **శ్రీ మీన్నకంటి సాయిచందు (కో-అప్లికెంట్),** డి.నెం. 17-1-26, సాలిపేట, తెనాలి, గుంటూరు, ఎపి-522201. **శ్రీ మిన్నకంటి శ్రీనివాస రావు (హామీదారు),** డి.నెం. 17-1-26, సాలిపేట, తెనాలి, గుంటూరు, ఎపి-522201. తేది 20-05-2022 నాటికి చెల్లించవలసిన **బకాయి మొత్తము రూ. 47,10,334/- (అక్షరాలా నలభై ఏడు లక్షల పది వేల మూడు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతోసహా, **రిజర్వు ధర రూ. 84,00,000/- (అక్షరాలా ఎనభై నాలుగు లక్షలు మాత్రమే) ధరావత్తు రూ. 8,40,000/- (అక్షరాలా ఎనిమిది లక్షల నలభై వేలు మాత్రమే)**

స్థిరాస్తి వివరములు :

గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి మున్సిపాలిటీ టౌన్ సర్వే - 1వ వార్డు, 1వ బ్లాక్, టి.ఎస్.నెం. 13/3, దగ్గరి డి.నెం. 10-1-30 వద్ద ఎకరా 1.06 సెంట్లలోని 161 చ॥గ॥ల విస్తీర్ణంగల ఇంటి స్థలము దానికి చెందిన అన్ని హక్కులు. 33 చ॥గ॥ల స్థలాన్ని తెనాలి మున్సిపాలిటీకి గిఫ్ట్ ద్వారా రోడ్డు వెడల్పుకి బదిలీ చేసినట్లు ప్రస్తావించడం జరిగినది. **హద్దులు : తూర్పు :** కంచల అంకాల మరియు ఇతరులు - 37.0 అ॥, **దక్షిణం :** 15.0 అ॥ వెడల్పు గల జాయింట్ బజారు - 38.0 అ॥, **పడమర :** వేజండ్ల శివ ప్రసాద్ - 37.6 అ॥, **ఉత్తరం :** కోగంటి నరసింహారావు - 40.0 అ॥

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : (www.canfinhomes.com) నందు ఇవ్వబడినవి. దయచేసి ఈ క్రింది లింక్‌ను దర్శించండి http://www.canfinhomes.com/searchauction.aspx.

Encumbrance Nil

తేది : 06-10-2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ इलाहाबाद ALLAHABAD
ప్రకాశం రోడ్ బ్రాంచి : # 27-6-170, అన్నపూర్ణ థియేటర్ ప్రక్కన, ప్రకాశం రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002

స్వాధీనత ప్రకటన APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు / హామీదారులు : 1) ముంతా వెంకటేశ్వరరావు, (ఋణగ్రహీత),** తండ్రి : మల్లయ్య, కేరాఫ్: శ్రీ వెంకటేశ్వర బనియన్ స్టోర్, # 11-1-11, వస్త్రలత ఎదురుగా, బిఆర్‌పి రోడ్డు, ఎస్‌బిఐ ప్రక్కన, విజయవాడ - 520001. **2) ముంతా వెంకట పుష్పకుమారి, (హామీదారు)** భర్త : వెంకటేశ్వరరావు కేరాఫ్ : శ్రీ వెంకటేశ్వర బనియన్ స్టోర్, # 11-1-11, వస్త్రలత ఎదురుగా, బిఆర్‌పి రోడ్డు, ఎస్‌బిఐ ప్రక్కన, విజయవాడ - 520001. వారు **ఇండియన్ బ్యాంక్, ప్రకాశం రోడ్డు** బ్రాంచి వారికి తేది 07-07-2023 నాటి నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులు లోగా చెల్లించవలెను. ప్రస్తుత బకాయి ది. 30-09-2023 నాటికి **రూ. 24,16,309/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల పదహారు వేల మూడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)** + 01-10-2023 నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు మరియు వడ్డీతో పాటుగా తదుపరి వడ్డీని నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది. 07-07-2023న** నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది. 05-10-2023న స్వాధీనత** తీసుకోవడమైనది ఋణగ్రహీతకు / చట్టపరమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలైనా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ. 24,16,309/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల పదహారు వేల మూడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)** + 01-10-2023 నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్, ప్రకాశం రోడ్డు** బ్రాంచి వారి ఛార్జీలకు లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(8) లోని నిబంధనలను మరియు దానిపై రూపొందించిన నిబంధనలను దృష్టిలో ఉంచుతాము. ఇది రుణగ్రహీత సెక్యూరిటీలపై విముక్తిపొందే హక్కులతో వ్యవహరిస్తుంది.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూలు -ఎ : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ లిమిట్స్, మంగళగిరి గ్రామం, డి.నెం. 195/బి3, మున్సిపల్ వార్డు నెం. 5, దగ్గరి డోర్ నెం. 5-502 వద్ద 2976.6 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్ గారి భూమి, **దక్షిణం :** భారత్ పెట్రోల్ బంక్, **పడమర :** బైపాస్ రోడ్డు, **ఉత్తరం :** కాట్రగడ్డ శివన్నారాయణ గారి భూమి.

షెడ్యూలు -బి : పైన పేర్కొన్న షెడ్యూలు ఎకి చెందిన ఆస్తినందు అవిభక్త వాటా 59.50 చ॥గ॥లలో నిర్మించిన అపార్ట్‌మెంట్ పేరు 'దీపిక రెసిడెన్సీ' నందు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 1150 చ॥అ॥లు కామన్ ఏరియా 221 చ॥అ॥లు మరియు పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లతో ఫ్లాట్ నెం. జి-8కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** కామన్ కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 05-10-2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రైబ్యునల్
సత్యమేవ జయతే
రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/456/2018 in OA/531/2017

(1) కెనరా బ్యాంక్, చంద్రమౌళీ నగర్ బ్రాంచ్, గుంటూరు (ఎఆర్ఎమ్‌బి, విజయవాడ ద్వారా) వర్సెస్ M/s. **టచ్ టెక్స్‌టైల్స్ మరియు ఇతరుల** మధ్యనున్న ఒ.ఎ. నెం.531/2017 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22) పరిధిలోని **గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రైబ్యునల్, విశాఖపట్నం** వారిచే రికవరీ సర్టిఫికెట్ **23.05.2018 తేదీన** జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ.1,03,41,901/- (అక్షరాల ఒక కోటి మూడు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల ఒక్క రూపాయలు)** తో తేది. 27.07.2017 నుండి 13.15% చొప్పున నెలవారి తదుపరి వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.456/2018** నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s **టచ్ టెక్స్‌టైల్స్,** ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్, ఆఫీస్ చిరునామా: డి.నెం.3-18-41/9, కుందుల రోడ్డు, కృష్ణా నగర్, గుంటూరు.

(CD-2) **శ్రీ జి.వి. కృష్ణ వర్మ, తండ్రి: జి. మురళీ వర్మ,** ఫ్లాట్ నెం. 413, మై హోమ్ అపార్ట్‌మెంట్స్, నవోదయ కాలనీ, గణపతి కాంప్లెక్స్ ప్రక్కన, గుంటూరు.

(CD-3) **శ్రీ కె.జె.ఎ.ఎ.ఆర్. ప్రసాద్, తండ్రి: కన్యానర కస్పరాజు,** డి.నెం. 3-33-54, ఎన్‌జిఒ కాలనీ ఏరియా, నరసరావుపేట, గుంటూరు జిల్లా.

(CD-4) **శ్రీ చింతమళ్ల పలంకయ్య, తండ్రి: గోవయ్య,** డి.నెం. 5093-30, 6/13, బ్రాడీపేట, గుంటూరు జిల్లా.

(3) **తేది 06.05.2023 నాటికి బకాయి రూ. 2,97,75,079.00** (తేది 06.05.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 15.11.2023, సా॥ 4 గం.ల వరకు — **వేలం తేది: 17.11.2023**

షెడ్యూలు & ఐటమ్ నెం.	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-బి ఐటమ్ నెం.1	ఎ. 0.55 సెంట్లు ఖాళీ స్థలం	రూ. 74,25,000/-	రూ. 7,42,500/-	రూ.50,000/-	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.లవరకు
షెడ్యూల్-బి ఐటమ్ నెం.2	303.33 చ॥గ॥ లోని రెసిడెన్షియల్ ఇల్లు	రూ. 34,20,000/-	రూ. 3,42,000/-	రూ.25,000/-	

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. **సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222,** ఇ-మెయిల్: **andhra@c1india.com**

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారంలు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారంలు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్సును, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ఫ్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా **16.11.2023 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695),** ఇ-మెయిల్ ఐడి:**armvij@canarabank.com** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూల్ "బి": ఐటమ్ నెం-1: పిడుగురాళ్ల ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం. 2901/2011 తేది. 20.05.2011 ప్రకారం **సి.హెచ్. పలంకయ్య పేరునగల ఆస్తి:** గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల ఎస్ఆర్ఒ పరిధి, నరసరావుపేట, పిడుగురాళ్ల పంచాయితీ మరియు గ్రామం, డి.నెం. 898/1C1, ఎ. 0.75 సెంట్లులో **ఎ. 0.55 సెంట్లు విస్తీర్ణం గల భూమి. హద్దులు:** తూర్పు: జి. మార్కు భూమి, దక్షిణం: ఎమ్. చంద్రయ్య భూమి, పడమర: డొంక, ఉత్తరం: జి. వెంకటేశ్వర్లు భూమి.

ఐటమ్ నెం-2: నరసరావుపేట ఎస్ఆర్ఒ, రిజిష్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 10728/2010 తేది. 12.7.2010 ప్రకారం **కె.జె.ఎ రాజేంద్ర ప్రసాద్ పేరునగల ఆస్తి:** గుంటూరు జిల్లా, నరసరావుపేట ఎస్ఆర్ఒ పరిధి, నరసరావుపేట మండలం, రావిపాడు మరియు గ్రామం మరియు పంచాయితీ, డి.నెం. 284/సి గల **303.33 చ॥గ॥ స్థలం విస్తీర్ణం మరియు అందులో నిర్మించిన 10 సంవత్సారాలు కలిగిన గ్రౌండ్, 1వ, 2వ, 3వ అంతస్తులు గల రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు:** తూర్పు: రోడ్డు, దక్షిణం: అమ్మకందారుని మిగతా భూమి, పడమర: పి. ఐన్నయ్య మరియు ఇతరుల స్థలం, ఉత్తరం: పి. అన్నమ్మ భూమి.

(నేను స్వయంగా మరియు ఈ ట్రైబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.20-09-2023 న జారీచేయడమైనది)

సం/- బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె. బంగ్రారాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రైబ్యునల్, విశాఖపట్నం



మీకోసం

గారెలు వండేటప్పుడు నూనె పేలకుండా ఉండాలంటే కాగిన నూనెలో ఒక చెంచా నెయ్యి వేయాలి.

జీవన సౌరభం

ఓటమి నేర్పిన పాఠాలు గుర్తుపెట్టుకుని గెలవడం నేర్చుకోవాలి.

భలే భలే పదాలు



తినడానికి ముద్ద
నాలికకొక బద్ద
ముగ్గు కొరకు సుద్ద
పక్షులలో గ్రద్ద

వినుటకింపు పాట
నడచుటకై బాట
రోజులోది పూట
నదిలోన ఇసుక మేట

ఎలుక చేయు కన్నం
గోడలకై సున్నం
యజ్ఞమన్న జన్నం
తినడానికి అన్నం

వేయరాదు పందెం
ఆడరాదు జూదం
పద్యంలో కందం
స్థిరము కాదు అందం

మాధవుడి పక్క రాధ

నొప్పులలో బాధ
గురువు చేయు బోధ
చెపుతారట గాధ

ముక్కు మీద కోపం
తప్పుపనులు పాపం
మునిపెట్టును శాపం
ఎండ వలన తాపం

రేగుతుంది తిక్క
మొరుగుతుంది కుక్క
కరుగుతుంది లక్క
ఎదుగుతుంది మొక్క


గానుకకొక ఎద్దు
గుమస్తాది పద్దు
చదువురాని మొద్దు
ఆదేశం వద్దు


ఏనుగుదట దంతం
నీ వస్తువు సొంతం
వదలాలిట పంతం
పిల్ల పేరు కాంతం

రాసులలో మేషం
భాగిస్తే శేషం
దొంగతనం దోషం
దండిస్తే రోషం
నాటకంలో వేషం

-ఎన్‌విఆర్ సత్యనారాయణ మూర్తి

సరిచేసి రాయండి





పిల్లలూ, ఇక్కడ గజిబిజిగా ఇచ్చిన ఆంగ్ల అక్షరాలను సరైన క్రమంలో రాస్తే అర్థవంతమైన పదం వస్తుంది. పక్కనే క్లూ ఇచ్చాం. ట్రై చేయండి మరి!

నేను గీసిన బొమ్మ



ఐ. సాయి శ్రీ నాగ తేజస్విని,
8వ తరగతి,
యలమంచిలి మండలం,
విశాఖపట్నం.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ధిక్కార స్వరానికి 'శాంతి' కిరీటం!



మతరాజ్యంలో మహిళలను సాటి మానవులుగా కూడా గుర్తించరు. నిత్యం వారిపై అణచివేత రాజ్యమేలుతోంది. వారి హక్కులు హరించబడతాయి. స్వేచ్ఛ కోల్పోతారు. విద్య, ఉపాధి కరువై ఉనికే ప్రశ్నార్థకమౌతుంది. అటువంటి చోట ఈ దుశ్చర్యలకు ఎదురొడ్డి ఎందరో మహిళలు ఆయా దేశాల్లో తమ వాణిని బలంగా వినిపిస్తుంటారు. జీవితాలను పణంగా పెట్టి కుటుంబాలకు దూరంగా జనంలో మమేకం అవుతారు. పోరాటాల్లో ప్రాణాలు కోల్పోయేవారు కొందరైతే.. జైళ్లల్లో మగ్గిపోయేవారు మరికొంతమంది. అలాంటి వారిలో ఒకరైన ఇరాన్‌కు చెందిన మహిళా హక్కుల కార్యకర్త నర్గీస్ మహ్మదీకీ ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి ప్రకటించారు. 122 ఏళ్ల నోబెల్ చరిత్రలో శాంతి బహుమతి పొందిన 19వ మహిళైన నర్గెస్ ఈ అవార్డు ప్రకటించే సమయానికి శిక్ష అనుభవిస్తూ ఇరాన్ టెహ్రాన్‌లోని ఎవిన్ జైల్లో ఉన్నారు.

'నువ్వెప్పుడూ వ్యవస్థతో పోరాడవద్దు. అది నిన్ను కబళించివేస్తుంది. ఇరాన్ వంటి దేశంలో అది నిన్ను మరింత భారీ మూల్యాన్ని చెల్లించేలా చేస్తుంది' అని యుక్త వయసులో ఉన్న నర్గీస్‌తో ఆమె తల్లి అనేకసార్లు చెప్పేవారు. నర్గీస్ 30 ఏళ్ల పోరాట జీవితం చూస్తే ఆ మాటలు అక్షర సత్యాలుగా నిలుస్తాయి. రచయితగా, మానవ హక్కుల కార్యకర్తగా, డిఫెండర్స్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ సెంటర్ (డిహెచ్‌ఆర్‌సి) డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న నర్గీస్ తన పోరాట జీవితంలో 13 ఏళ్లు జైలు శిక్ష అనుభవించారు. ఆమెను 5 సార్లు దోషిగా నిర్ధారించి, 31 ఏళ్ల జైలు శిక్ష వేశారు. 154 కొరడా దెబ్బలు ఆమె శరీరాన్ని ఛేదిస్తూ.. రక్తాన్ని చిందించాయి.

పోరాటం ఇలా మొదలైంది..

ఇరాన్, ఝంజన్‌లో పుట్టిన నర్గీస్ భౌతికశాస్త్రంలో డిగ్రీ తీసుకున్నారు. చదువుకునే రోజుల నుండే ప్రజా పోరాటాల్లో చురుకుగా ఉండేవారు. మహిళల హక్కులపై, సమానత్వంపై తన వాదనను బలంగా వినిపించేవారు. ఇంజినీర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే వివిధ పత్రికలకు సంచలనాత్మక కథనాలు రాసేవారు. స్వేచ్ఛ కోసం చేసిన పోరాట ఫలితంగా 2011లో తొలిసారి అరెస్టయి జైలు కెళ్లారు. జైల్లో అయితే పెట్టారు కానీ ఆమె పోరాట పటిమను నిలువరించలేకపోయారు. ఈసారి ఆమె పోరాటం ఖైదీల కోసం, వారి కుటుంబాలకు కోసం మొదలైంది. ఫలితంగా జైలు శిక్ష పొడిగించారు. 2013లో బెయిల్‌పై బయటికి వచ్చిన ఆమె ఇరాన్‌లో అమలు చేస్తున్న 'మరణశిక్షకు' వ్యతిరేకంగా మరోసారి పోరాడి 2015లో అరెస్టయ్యారు. ఈసారైతే జైల్లోనే



మగ్గిపోతున్న రాజకీయ ఖైదీలు, ముఖ్యంగా మహిళా ఖైదీలపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా పోరాడారు. ఇరాన్‌లో మహిళలు, మహిళా ఖైదీలపై జరుగుతున్న అరాచకాలను తన కలంతో దుయ్యబట్టారు. జైల్లో కూడా తన పోరాటం సాగిస్తున్న నర్గీస్‌పై పాలకులు కక్ష సాధింపు చర్యలు కొనసాగిస్తూనే ఉన్నారు. గత 18 నెలలుగా ఆమె తన భర్త, పిల్లలతో నేరుగా మాట్లాడకుండా ఆంక్షలు విధించారు.

గతేడాది శిక్ష మళ్లీ పెంచారు..

బాధిత గొంతుకగా మారిన ఆమె గతేడాది



ఇరాన్‌లో పెద్ద ఎత్తున జరిగిన హిజాబ్ పోరాటానికి సంఘీభావంగా నిలిచారు. మద్దతుగా లేఖలు రాశారు. దీనిపై పాలకులు కేవలం ఐదు నిమిషాల విచారణ చేసి 8 ఏళ్ల జైలు, 70 కొరడా దెబ్బల శిక్ష విధించారు.

గతేడాది ఇరాన్‌లో హిజాబ్ ధరించకుండా బయటికి వచ్చిన మాసా అమిని అనే యువతిని అక్కడి పోలీసులు అడ్డుకున్నారు. 'దుస్తులు ధరించడం నా ఇష్టం. మీ అనుమతి అవసరం లేద'ని ఆమె కరాఖండిగా చెప్పింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. కస్టడీ సమయంలోనే ఆమె మరణించింది. అప్పుడు ఇరాన్ వ్యాప్తంగా పెద్దఎత్తున పోరాటాలు చేశారు. ఆ పోరాటాలకు జైలు నుండే నర్గీస్ మద్దతును తెలియజేశారు. దీంతో, జైలు అధికారులు ఆమెపై మరిన్ని ఆంక్షలు పెట్టారు. ఆమెను చూసేందుకు ఎవరినీ అనుమతించడం లేదు. ఫోను కాల్స్‌కు కూడా ఆస్కారం లేకుండా చేశారు. ఆమె రచనలను ప్రచురణ కాకుండా అడ్డుకున్నారు.

మత రాజ్యంలో ...

1990 నుంచి పోరాట జీవితంలో మమేకమైన నర్గీస్, గతంలో నోబెల్ శాంతి బహుమతి తీసుకున్న షిరిన్ ఇబాది స్థాపించిన డిఫెండర్స్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ (డిహెచ్‌ఆర్‌సి)సెంటర్‌లో 2003లో చేరారు. ఇప్పుడు అదే సంస్థకు ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. ఆ సంస్థలో చేరినందుకు కూడా ప్రభుత్వం ఆమెను అరెస్టు చేసింది.

విద్య, న్యాయ వ్యవస్థ, పౌర సమాజాన్ని బలోపేతం చేయడం, మహిళల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాటం చేయడంలో ఆమె జీవితాన్నే పణంగా పెట్టారు. భర్త, పిల్లలు, తల్లిదండ్రులకు దూరంగా ఏళ్లకు ఏళ్లు జైల్లోనే మగ్గిపోతున్నారు. సాహోసపేతమైన పోరాటం చేసేటందుకు తమ వ్యక్తిగత జీవితాల్ని వెచ్చిస్తున్న ఎందరో మహిళలకు నర్గీస్ జీవితం ఉదాహరణగా నిలుస్తుంది.

అమ్మ అరెస్టయిన రోజు ...



తన తల్లి గురించి నర్గీస్ కొడుకు అలీ వివిడ్లి ఇలా తలచుకున్నాడు : "అమ్మ ఆ రోజు నాకు, నా కవల సోదరికి బ్రేక్‌ఫాస్ట్ సర్ది స్కూలుకు పంపుతూ 'బాగా చదువుకోండి' అని గుడ్‌బై చెప్పడం ఇప్పటికీ నాకు గుర్తే.. స్కూలు నుంచి మేం ఇంటికి వచ్చేసరికి అమ్మ లేదు. పోలీసులు అరెస్టు చేశారని చుట్టుపక్కల వాళ్లు చెప్పారు. అప్పుడు మా వయస్సు 8 ఏళ్లు. ఉదయం కనిపించిన అమ్మ సాయంత్రం నుండి ఇక కనబడదని తెలిసి నేను, చెల్లి బాగా ఏడ్చాం. ఆ రోజు నుండి అమ్మ మా నుండి దూరం అవుతూనే ఉంది."

న్యూస్‌క్లిక్‌కు సంఘీభావం

న్యూయార్క్ టైమ్స్ ఎదుట నిరసన



గురువారం న్యూయార్క్‌టైమ్స్ పత్రికా కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

న్యూయార్క్: భారతదేశంలోని మీడియా సంస్థ న్యూస్‌క్లిక్‌పై దాడిని నిరసిస్తూ న్యూయార్క్‌లో జర్నలిస్టులు, కార్యకర్తలు. న్యూయార్క్ టైమ్స్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. న్యూస్‌క్లిక్‌పై దాడుల వెనుక న్యూయార్క్ టైమ్స్ అబద్ధాలు ఉన్నాయని రాసి ఉన్న ప్లకార్డులతో నిరసన తెలిపారు. నిరసనకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

ఆగస్టులో న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన పరిశోధనాత్మక నివేదికలో న్యూస్‌క్లిక్ చైనా పార్టీల నుండి నిధులు పొందిందని ఆరోపించింది. దీంతో ఢిల్లీ పోలీసులు గత కొద్ది రోజులుగా న్యూస్‌క్లిక్ కార్యాలయాలు, జర్నలిస్టుల ఇళ్లపై దాడులు చేశారు. న్యూస్‌క్లిక్‌తో సంబంధాలున్నాయనే కారణంతో ఇతర సామాజిక కార్యకర్తల ఇళ్లపై కూడా దాడులు చేశారు. న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన అబద్ధాలలో భాగమే న్యూస్‌క్లిక్‌కు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన ఇటువంటి చర్యలు అని నిరసనకారులు అన్నారు. మోడీ, అమిత్ షాలు ఈ అబద్ధాలను ప్రామాణికంగా చూపిస్తున్నారని ఆందోళనకారులు ఎత్తిచూపారు. నిజాలు చెప్పినందుకు మీడియాను వేటాడే మోడీ ప్రభుత్వ ఫాసిస్ట్ వైఖరికి వ్యతిరేకంగా నిరసనకారులు మండిపడ్డారు. భారతదేశంలోని రైతు పోరాటాన్ని వెలుగులోకి తెచ్చినందుకు, నిజాలను నిర్భయంగా బయటపెట్టినందుకు న్యూస్‌క్లిక్‌పైన, అందులో పనిచేస్తున్న, గతంలో పని చేసిన జర్నలిస్టులను మోడీ ప్రభుత్వం నిరంకుశంగా దాడులు చేస్తోందని నిరసనకారులు పేర్కొన్నారు.

అంతర్జాతీయంగానూ...

కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఫాసిస్టు దాడులకు గురవుతున్న ఆన్‌లైన్ పోర్టల్ 'న్యూస్‌క్లిక్'కు దేశీయంగానే గాకుండా అంతర్జాతీయంగా కూడా పెద్దయెత్తున సంఘీభావం వ్యక్తమవుతోంది.

అంతర్జాతీయ న్యూస్ రిపోర్టర్ 'పీపుల్స్ డిస్పాచ్', అంతర్జాతీయ పరిశోధనా సంస్థ ట్రై కాంటినెంటల్ రీసెర్చ్ సర్వీసెస్, అంతర్జాతీయ రాజకీయ ప్రముఖులు, మూడు ఖండాల పాత్రికేయులు, విద్యావేత్తలు, కళాకారులు, మేధావులు, ప్రగతిశీల సామాజిక కార్యకర్తలు న్యూస్‌క్లిక్‌కు తమ సంఘీభావాన్ని ప్రకటిస్తూ ఓ బహిరంగ లేఖ రాశారు. 230 మంది సంతకాలతో కూడిన ఈ లేఖను శుక్రవారం విడుదలజేశారు.

న్యూస్‌క్లిక్ జర్నలిస్టులు, సంపాదకవర్గ సభ్యులు, కార్టూనిస్టులు, సంస్థతో సంబంధం ఉన్న హాస్య నటుల పట్ల ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరు పత్రికా స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛను కాలరాయడమేనని పేర్కొంది. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపక ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ, ఆ సంస్థ అత్యున్నత అధికారి అమిత్ చక్రవర్తి అరెస్టును వారు తీవ్రంగా ఖండించారు. ఈ బహిరంగ లేఖపై రష్యా, బ్రెజిల్, బ్రిటన్, అమెరికా, క్యూబా, జర్మనీ, వెనిజులా, ఇటలీ సహా 30 దేశాల ప్రముఖులు సంతకాలు చేశారు . సంతకాలలో దక్షిణాఫ్రికా కమ్యూనిస్ట్ పార్టీ జనరల్ సెక్రటరీ సోలీ మాపిలా, సిన్ ఫెయిన్ ఎంపీ క్రిస్ హజార్డ్, జర్మన్ ఎంపీ సవిమ్ డాగ్డెలెన్, యుద్ధ వ్యతిరేక గ్రూపు కోడ్‌పింక్‌కు చెందిన జోడీ ఎవాన్స్ తదితరులు ఉన్నారు. అంతేకాకుండా, యునైటెడ్ స్టేట్స్‌లో నిరసన వార్తాపత్రిక 'జాకోబిన్' వ్యవస్థాపకుడు భాస్కర్ సుంకర, ఇద్దరు మార్నింగ్ స్టార్ సంపాదకులు, బెన్ చాకో మరియు రోజర్ మెకెంజీ, హాస్యనటుడు మరియు డేంజరస్ మైండ్ పాత్రికేయుడు లీ క్యాంప్, వికీలీక్స్ వ్యవస్థాపకులు జూలియన్ అసాంజే సోదరుడు గాబ్రియెల్ షిప్టన్ , తదితరులు ఈ బహిరంగ లేఖపై సంతకం చేసినవారిలో ఉన్నారు.

'న్యూస్‌క్లిక్' వంటి సంస్థలు ప్రజాస్వామ్య స్వరాన్ని బలపరుస్తాయని వారు పేర్కొన్నారు. న్యూస్‌క్లిక్ సమాజంలోని నిర్లక్ష్యానికి గురైన, వెనుకబడిన వర్గాల వాణిగా మారడం ద్వారా నిజమైన సామాజిక మార్పుకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. దేశద్రోహం ఆరోపణలతో దాని గొంతును నొక్కలేరని ఆ లేఖలో పేర్కొన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుండి, న్యూస్‌క్లిక్‌కు మద్దతుగా బలమైన స్వరాలు వినిపిస్తున్నాయి. న్యూస్‌క్లిక్ ఘటనపై సిపిఐ(ఎం) నాయకురాలు, కేరళ ప్రభుత్వ మాజీ ఆరోగ్య మంత్రి కె.కె శైలజ స్పందిస్తూ.. మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే వారిపై, నిజాన్ని సామాన్యుల ముందుంచేందుకు ప్రయత్నించే వారిపై కేంద్రం ఫాసిస్ట్ పద్ధతిలో దాడి చేస్తుందన్నారు.

గత 10 సంవత్సరాలలో చాలా కంపెనీలు చైనా పెట్టుబడితో పోషించబడ్డాయి. ఆ కేసులన్నింటిపై ఎలాంటి దర్యాప్తునకు ఆదేశించారు?అని హిందూపత్రిక మాజీ ఎడిటర్ సిద్ధార్థ వరదరాజన్ కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించారు. షియోమి, ఒప్పో, వన్ ప్లస్ వంటి చైనా కంపెనీలు పిఎం కేర్స్ ఫండ్‌కు బిలియన్ల రూపాయలను విరాళంగా ఇచ్చాయని యూట్యూబర్ ధ్రువ్ రాఠీ తన నివేదికలో పేర్కొన్నారు. గౌతమ్ అదానీ షేర్ రిగ్గింగ్‌పై అంతర్జాతీయ నివేదిక విదేశాలకు రెమిటెన్స్‌ల వలయంలో చైనీస్ లింక్‌ల గురించి ఆరోపించింది. మరి ఆ అంశంపై విచారణ ఎందుకు చేపట్టరని ఆయన ప్రశ్నించారు.

న్యూస్‌క్లిక్‌పై దాడికి నిరసనగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో జర్నలిస్టులు శుక్రవారం నాడు కూడా వీధుల్లోకి వచ్చారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ 16 ప్రెస్ క్లబ్‌లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశాయి.

హాకీలో స్వర్ణం



- ఖాయమైన ఒలింపిక్ బెర్త్
- 'సెంచరీ'కి చేరువలో భారత్
- ఆర్చరీ, స్క్వాష్‌లలో పతకాలు

హాంగ్జౌ: 19వ ఆసియా క్రీడల్లో 'సెంచరీ' పతకాలే లక్ష్యంగా వెళ్లిన భారతజట్టు ఆ ఫీట్‌కు చేరువైంది. శుక్రవారం 13వ రోజు పోటీలు ముగిసే సరికి భారత్ 95 పతకాలతో నాల్గోస్థానంలో నిలిచింది. మరో రెండురోజుల్లో భారత్‌కు మరిన్ని పతకాలు దక్కడం ఖాయం. తాజాగా పురుషుల హాకీజట్టు స్వర్ణ పతకాన్ని సాధించగా.. క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్‌లో భారతజట్టు ఫైనల్‌కు చేరుకోవడంతో పతకాలు ఖాయమయ్యాయి. దీంతో ఈసారి అత్యధిక పతకాల 'సెంచరీ' మార్క్‌ను భారత్ అందుకోవడం పక్కా. ఇక పురుషుల హాకీ ఫైనల్లో భారతజట్టు 5-1గోల్స్ తేడాతో జపాన్‌ను చిత్తుచేసింది. ఈ మ్యాచ్ ఆసాంతం భారత్ ఆధిపత్యమే కొనసాగింది. భారత ఫార్వర్డ్‌లు పదే పదే జపాన్ గోల్ పోస్ట్ పై దాడులు చేస్తూ ఒత్తిడి పెంచారు. ఈ మ్యాచ్ లో భారత్ తరఫున తొలి గోల్‌ను మన్ ప్రీత్ సింగ్(25వ ని.)లో సాధించాడు. అమిత్ రోహిదాస్(36వ ని.), హర్మన్ ప్రీత్ సింగ్(32, 59వ ని.) రెండు గోల్స్ కొట్టాడు. అభిషేక్ 48వ నిమిషంలో ఒక గోల్స్ సాధించారు. జపాన్ తరఫున 51వ నిమిషంలో సెరెన్ తనాకా ఏకైక గోల్ నమోదు చేశాడు. ఆసియా క్రీడల్లో పురుషుల జట్టు స్వర్ణం గెలవడం ఇది నాలుగోసారి. 1966, 1998, 2014 ఆసియా క్రీడల్లోనూ భారత్ విజేతగా నిలిచింది.


రికర్వ్‌లో పతకాలు నెగ్గిన పురుషుల, మహిళల జట్లు

ఆర్చరీ రికర్వ్ పురుషుల టీమ్ విభాగంలో భారత బృందం ఫైనల్లో నిరాశపరిచింది. ఉత్కంఠభరిగా సాగిన ఫైనల్లో అతాను దాస్, ధీరజ్, తుషార్‌లతో కూడిన భారత్ 1-5 తేడాతో దక్షిణ కొరియా చేతిలో ఓటమిపాలైంది. దీంతో రజత పతకం దక్కించుకోగలిగింది. కాంస్య పతక పోటీలో ఇండోనేషియా 6-0తో బంగ్లాదేశ్‌ను చిత్తుచేసింది.


స్క్వాష్ మిక్స్‌డ్‌లో కాంస్యం నెగ్గిన అభయ్, అనహత్

అంకిత, భజన్, సిమ్రన్‌జీత్‌లతో కూడిన మహిళల రికర్వు జట్టు 6-2తో వియత్నాంను ఓడించి కాంస్య పతకాన్ని చేజిక్కించుకుంది. ఈ విభాగంలో కొరియాకు స్వర్ణం, చైనాకు రజత పతకం దక్కాయి. కాంపౌండ్ మిక్స్‌డ్, టీమ్ విభాగాల్లో వెన్నం జ్యోతి సురేఖ స్వర్ణ పతకాల్ని సాధించిన సంగతి తెలిసిందే.

రెజ్లింగ్‌లో సోనమ్‌కు కాంస్యం

చైనా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్ పతకాల సంఖ్య 91 కి చేరింది. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన మహిళల 65 కేజీల ఫ్రీ స్టైల్ విభాగం కాంస్య పతక పోరులో భారత రెజ్లర్ సోనమ్ మాలిక్ చైనా రెజ్లర్ లాంగ్ జియాను ఓడించి పతకం దక్కించుకుంది. ఈ పోరులో సోనమ్ 7-5 తేడాతో చైనా రెజ్లర్‌ను మట్టికరిపించింది. సెపక్‌తక్రా ఈవెంట్‌లో భారత మహిళా జట్టు కాంస్యం గెలుచుకుంది. ఇక భారత్ 95పతకాలతో నాల్గో స్థానంలో కొనసాగుతోంది. ఇందులో 22స్వర్ణ, 34రజత, 39కాంస్య పతకాలున్నాయి. శనివారం భారత్‌కు మరో 9 పతకాలు దక్కనున్నాయి. దాంతో ఈసారి భారత్ సెంచరీ మార్క్‌ను దాటడం ఖాయం.

బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో ప్రణయ్ సెమీస్‌లో ఓటమిపాలయ్యాడు. దీంతో ప్రణయ్ కాంస్య పతకానికే పరిమితమయ్యాడు. క్రికెట్, కబడ్డీ విభాగాల్లో భారత్‌కు స్వర్ణ పతకాలు దక్కడం ఖాయం. అలాగే బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ సెమీస్‌లో చైనా జోడీని చిత్తుచేసింది. అలాగే పురుషుల కబడ్డీ జట్టు ఫైనల్లోకి దూసుకెళ్లింది. సెమీస్‌లో భారత్ 61-14పాయింట్ల తేడాతో పాకిస్తాన్‌పై ఘన విజయం సాధించింది.

క్రికెట్‌లో ఫైనల్లో భారత్..

క్రికెట్‌లో భారత పురుషుల జట్టు ఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో భారతజట్టు 9వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. బంగ్లాదేశ్ 20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 96 పరుగులు చేయగా.. భారత్ 9.2 ఓవర్లలో జైస్వాల్(0) వికెట్ కోల్పోయి ఛేదించింది. రుతురాజ్(40; 26బంతుల్లో 4ఫోర్లు, 3సిక్సర్లు), తిలక్ వర్మ(55; 26బంతుల్లో 2ఫోర్లు, 6సిక్సర్లు) మ్యాచ్‌ను ముగించారు. మరో సెమీస్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు 4వికెట్ల తేడాతో పాకిస్తాన్‌పై గెలిచింది. పాక్ జట్టు 115పరుగులకు ఆలౌట్ కాగా.. ఆఫ్ఘనిస్తాన్ 6వికెట్లు కోల్పోయి 116పరుగులు చేసి విజయం సాధించింది. శనివారం జరిగే ఫైనల్లో భారతజట్టు ఆఫ్ఘనిస్తాన్‌తో స్వర్ణపతకానికి తలపడనుంది.

పతకాల పట్టిక

వ.స.	దేశం	స్వ	ర	కా	మొ
1.	చైనా	185	104	59	348
2.	జపాన్	44	55	60	159
3.	ద.కొరియా	36	47	3	166
4.	ఇండియా	22	34	39	95
6.	ఉజ్బెకిస్తాన్	19	18	26	63
5.	చైనీస్ తైపీ	17	16	25	58
9.	ఉ.కొరియా	10	16	9	35
7.	థాయ్‌లాండ్	10	14	30	54
10.	బహ్రెయిన్	10	3	5	18
10	ఇరాన్	9	17	18	44

స్వ:స్వర్ణాలు; ర:రజితం; కా:కాంస్యం మొ:మొత్తం

వేతనాలివ్వలేని దుస్థితిలో ప్రభుత్వం

జనసేన అధినేత పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఐఎఎస్, ఐపిఎస్‌లకు కేంద్ర ప్రభుత్వం కన్సాలిడేటెడ్ ఫండ్ ద్వారా వేతనాలు చెల్లించాల్సి ఉండగా, ఆ నిధులతో వేతనాలు చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ విమర్శించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. జనవాణి కార్యక్రమంలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని, కాంట్రాక్టు ఉద్యోగులకు సరైన సమయంలో సరిపడా వేతనాలు రావడం లేదన్నారు. కొల్లేరు నీటి సమస్య చాలా బాధ కలిగించిందన్నారు. రాష్ట్రంలో ఎవరితో పొత్తు పెట్టుకుంటాం? ఎక్కడ పోటీ చేస్తాం? అనేది వైసిపికి అనవసరమని, తాము ప్రజలకు మాత్రమే సమాధానం చెబుతామని అన్నారు. సిఎం ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా రాష్ట్రానికి కావాల్సిన కొబ్బరి, కాజు బోర్డుల గురించి ఏనాడూ విజ్ఞప్తి చేయలేదన్నారు. విశాఖ స్టీల్ కోసం క్యాప్టివ్ మైన్స్ సాధించడంలో వైసిపి విఫలమైందని ఆయన విమర్శించారు. టిడిపి, జనసేన ఉమ్మడి కార్యాచరణలో బిజెపి కూడా కలిసి వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

జనసేన సమన్వయ కమిటీ సభ్యులు వీరే..

జనసేన పార్టీ నుంచి సమన్వయ కమిటీ ఛైర్మన్‌గా నాదెండ్ల మనోహర్ ఉండగా, సభ్యులుగా పార్టీ ఉపాధ్యక్షులు బి మహేందర్‌రెడ్డి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, మత్స్యకార వికాస విభాగం ఛైర్మన్ బొమ్మిడి నాయకర్‌ను పవన్‌కల్యాణ్ ప్రకటించారు.

పాకిస్తాన్ గెలుపు

ఐసిసి వన్డే ప్రపంచకప్



హైదరాబాద్: ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో పాకిస్తాన్ జట్టు బోణీ కొట్టింది. శుక్రవారం జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో పాకిస్తాన్ 81 పరుగుల తేడాతో పసికూన నెదర్లాండ్స్‌పై విజయం సాధించింది. పాకిస్తాన్ 49 ఓవర్లలో 286పరుగులకు ఆలౌట్ కాగా.. నెదర్లాండ్స్ జట్టు 41ఓవర్లలో 205 పరుగులకే కుప్పకూలింది. రవూఫ్‌కు మూడు, హసన్ అలీకి రెండు, షాహీన్ షా, మహ్మద్, ఇఫ్తికార్, షాదాబ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అంతకుముందు టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు ఫకర్ జమాన్(12), ఇమామ్(15)కి తోడు కెప్టెన్ బాబర్(5) నిరాశపరిచారు. దీంతో పాక్ జట్టు 38పరుగులకే 3వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ దశలో వికెట్ కీపర్ రిజ్వాన్(68), షౌద్ షకీల్(68) కలిసి 4 వికెట్‌కు 120పరుగులు జతచేశారు. ఆ తర్వాత నవాజ్(38), షాదాబ్(32) ఫర్వాలేదనిపించడంతో పాకిస్తాన్ గౌరవప్రద స్కోర్ చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షౌద్ షకీల్‌కు లభించింది.

వన్డే ప్రపంచకప్‌లో నేడు..
బంగ్లాదేశ్ × ఆఫ్ఘనిస్తాన్
(వేదిక: ధర్మశాల; ఉ.10.గంIIలకు)
దక్షిణాఫ్రికా × శ్రీలంక
(వేదిక: ఢిల్లీ; మ.2.00గంIIలకు)

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68